అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 06-07-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 187 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా సుదర్శన్‌రెడ్డి : సీఈసీ ఆదేశాలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్
తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సీఈవో)గా రాష్ట్ర సాధారణ పరిపాలనా విభాగం ముఖ్యకార్యదర్శి సి సుదర్శన్‌రెడ్డిని నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు...13లో



వెల్‌కమ్ మియా భాయ్

టీ20 ప్రపంచకప్ ఛాంపియన్ మహ్మద్ సిరాజ్‌కు అభిమానుల అపూర్వ స్వాగతం 14లో



బొగ్గు వేలం రద్దు చేయాలి..

హైదరాబాద్‌లో సింగరేణి భవన్ ఎదుట ధర్నా
రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద నిరసనలు
అవసరమైతే రాష్ట్రబంద్

ప్రయివేటీకరించే అధికారం మోడీకి ఎక్కడిది?

బొగ్గు బ్లాకులను నేరుగా సింగరేణికే కేటాయించాలి : వామపక్ష నేతలు

సింగరేణి పరిరక్షణకు సమరశీల ఉద్యమం

సింగరేణి గనుల విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారు. ప్రయివేటీకరణ చేయబోమంటూనే కొత్త బ్లాకులను వేలం వేస్తున్నారు. ఇక్కడి గనులను ప్రయివేటీకరిస్తూ విద్యుత్ ఉత్పత్తి కోసం బొగ్గును విదేశాల నుంచి ఎక్కువ ధరకు దిగుమతి చేసుకోవాలని కేంద్రం చెప్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం వేలంపాటకు వ్యతిరేకంగా ఉండాల్సిందిపోయి అందులో పాల్గొనడం సరైంది కాదు. ప్రజలను సమీకరించి కేంద్రంపై పోరాడాలి. సింగరేణిని కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలను నిర్మిస్తాం. ఉద్యమాలే ఏకైక పరిష్కార మార్గం. కార్మికులు, రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలి.

- డీజీ నరసింహారావు
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని వామపక్ష పార్టీలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నేరుగా సింగరేణికే కేటాయించాలని కోరాయి. కార్పొరేట్ దొంగలతో ప్రధాని కుమ్మక్కయ్యారని విమర్శించాయి. దేశ సంపద, సహజ వనరులను ప్రయివేటు శక్తులకు కట్టబెడుతు న్నారని చెప్పాయి. ప్రభుత్వరంగంలోని సింగరేణి బొగ్గును ప్రయివేటీకరించే అధికారం మోడీకి ఎక్కడిదని ప్రశ్నించాయి. సింగరేణి బొగ్గు సింగరేణికే దక్కాలని డిమాండ్ చేశాయి. బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ధర్నా నిర్వహించాయి.

కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి : కూనంనేని

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షన్నర మందికి ఉపాధి కల్పించే సింగరేణిని మోడీ ప్రభుత్వం ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. ప్రయివేటుపరమైతే...3లో

తక్షణం గనుల వేలం ఆపాలి

సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి
రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ధర్నాలు 3లో..

బ్రిటన్‌లో 'లేబర్' ఘన విజయం

కొత్త ప్రధానిగా కీర్ స్టార్మర్
14 ఏండ్ల టోరీల పాలనకు తెర



లండన్: బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల్లో కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ అఖండ విజయం సాధించింది. బకింగ్ హామ్ ప్యాలెస్‌లో రాజు చార్లెస్-3తో శుక్రవారం భేటీ అనంతరం నూతన ప్రధానిగా స్టార్మర్‌ను అధికారికంగా ప్రకటించారు. ఆ వెంటనే ఆయన ప్రధాని అధికారిక నివాసమైన టెన్ డౌన్ స్ట్రీట్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన తొలి ప్రసంగం చేస్తూ, 'మన దేశం నిర్ణయాత్మక మార్పుకు ఓటేసింది. రాజకీయాల నుంచి ప్రజా సేవకు తిరిగొద్దాం' అని పిలుపునిచ్చారు. మార్పు అంటే ఒకరి చేతిలోంచి అధికారం మరొకరి చేతికి మారడం కాదని స్టార్మర్ అన్నారు. ప్రపంచం అంతకంతకూ అస్థిరంగా మారుతోంది. మార్పు కోసం ఇప్పటి నుంచే కృషి ప్రారంభిద్దామని తెలిపారు. తనలాంటి కార్మికవర్గ కుటుంబాలు తమ జీవితాలను తీర్చిదిద్దుకోగలిగే పరిస్థితిని తీసుకు రావడంపై దృష్టి కేంద్రీకరిస్తానన్నారు. అస్తవ్యస్తమైన జాతీయ ఆరోగ్య వ్యవస్థను తిరిగి పట్టాలపైకి ఎక్కిస్తానని, దేశ సరిహద్దులను పదిలంగా కాపాడతానని, పాఠశాలల అవసరాలు తీర్చుతానని, అందరికీ అందుబాటులో ఇండ్ల ధరలు ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు.

'మీ పిల్లలకు బ్రిటన్ మెరుగైన భవిష్యత్ ఇస్తుందని నమ్ముతున్నారా అని మిమ్మల్ని నేనడిగితే మీలో చాలా మంది లేదు అని చెబుతారు. ఆ విషయం నాకు తెలుసు. మీరు తిరిగి నమ్మేంతవరకు మా ప్రభుత్వం పోరాడుతుంది' అని ఆయన చెప్పారు. ఈ ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీ ఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రిషి సునాక్ తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అలాగే కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వ స్థానం నుంచి కూడా తప్పుకున్నారు. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంటు దిగువ సభ (హౌస్ ఆఫ్ కామన్స్) ఎన్నికల తుది ఫలితాలు వెల్లడి...13లో



బాబు-రేవంత్‌ల భేటీ

నేటి సాయంత్రం ఆరు గంటలకు ప్రజా భవన్‌లో సమావేశం

- విభజన సమస్యలపై చర్చ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు శనివారం హైదరాబాద్‌లో భేటీ కానున్నారు. సాయంత్రం ఆరు గంటలకు బేగంపేటలోని ప్రజా భవన్ వీరి సమావేశానికి వేదిక కానుంది. సీఎంల సమావేశానికి కావాల్సిన ఏర్పాట్లన్నింటినీ అధికారులు పూర్తి చేశారు. చంద్రబాబుతో కీలకమైన సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రులు, ఉన్నతాధికారులందరూ విధిగా అందుబాటులో ఉండాలంటూ సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర విభజన సమస్యలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కావటం ఇదే తొలిసారి కావటంతో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది.

సీఎంల సమావేశంలో ప్రధానంగా తొమ్మిది, పదో షెడ్యూళ్లలోని సంస్థల విభజనపై చర్చించనున్నారు. విద్యుత్ సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్యనున్న బకాయిలపై వారు చర్చించే అవకాశముంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లను తమకు చెల్లించాల్సి ఉందంటూ తెలంగాణ సర్కారు చెబుతుండగా, ఆ లెక్క సరికాదంటూ ఆంధ్రా వాదిస్తోంది. తాము తెలంగాణకు కేవలం రూ.7 వేల కోట్లనే చెల్లించాల్సి ఉందంటూ ఏపీ ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ దృష్టి సారించారు. ఆ క్రమంలో ఢిల్లీలో ఉన్న ఏపీ భవన్ విభజన పంచాయితీ ముగిసింది. మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీ తేలింది. ఇప్పటి...13లో

13లో **హైదరాబాద్‌కు ఏపీ సీఎం చంద్రబాబు**
టీడీపీ శ్రేణుల ఘన స్వాగతం

కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో
కరెంటు బిల్లుల చెల్లింపును మరింత సులభతరం చేయాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) నిర్ణయించినట్టు సమాచారం. అందుకోసం ఇకపై ప్రతినెలా వినియోగదారులకు ఇచ్చే కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని అధికారులు భావిస్తున్నారు. ఇటీవల క్రెడిట్ కార్డులు, బ్యాంకుల మొబైల్ యాప్‌ల ద్వారా బిల్లు చెల్లింపులను నిలిపివేసిన విషయం తెలిసిందే. రిజర్వుబ్యాంకు కొత్త నియమ నిబంధనల ప్రకారం డిస్కంలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. కరెంటు బిల్లుల్ని ఈనెల నుంచి సంస్థ వెబ్‌సైట్ లేదా టీ-వాలెట్ ద్వారా మాత్రమే స్వీకరిస్తామని డిస్కంలు తెలిపాయి. మొబైల్ యాప్‌లు, క్రెడిట్ కార్డులు వంటి థర్డ్‌పార్టీ పేమెంట్స్ ...13లో

ఐదెకరాలకే కటాఫ్!

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ
ఈనెల 11 నుంచి 16వరకు
మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు నిధులు చాలా మంది అనర్హులకు లబ్దిచేకూర్చిందనీ, అందువల్ల దాన్ని కట్టడి చేయాలని సర్కారు నిర్ణయించింది. ఈమేరకు శుక్రవారం సచివాలయంలో రైతు బంధు అమలు తీరుతెన్నులపై ...13లో

కవితకు మళ్లీ నిరాశే

జులై 18 వరకు కస్టడీ పొడిగింపు



న్యూ ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్, సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మళ్లీ నిరాశే ఎదురైంది. రౌస్ అవెన్యూ కోర్టు ఆమె జ్యుడీషియల్ కస్టడీని జులై 18 వరకు పొడిగించింది. శుక్రవారం నాటితో కవిత కస్టడీ ముగియగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. కాగా ఏప్రిల్ 11న కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. అలాగే ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గురవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు.

బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు కవిత 13లో..

న్యాయ నిపుణులతో చర్చిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు

హథ్రాస్‌కు రాహుల్

మృతుల కుటుంబాలకు పరామర్శ



లక్నో : యూపీలోని హథ్రాస్‌లో తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పరామర్శించారు. వారిని ఓదార్చి.. మరిన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం జరిగిన ఈ ఘటనలో 121 మందికిపైగా మరణించిన విషయం విదితమే. ఇందులో ఎక్కువగా మహిళలు మరణించారు. ఈ నేపథ్యంలో హథ్రాస్‌లో బాధిత కుటుంబ సభ్యులను కలవడానికి ముందు.. రాహుల్ గాంధీ అలీఘర్‌లో ఆగి, ఆ జిల్లా నుంచి ఉన్న బాధితుల బంధువులను కలుసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి రోడ్డు మార్గంలో రాహుల్ హథ్రాస్‌కు బయలుదేరారు. యూపీ రాష్ట్ర కాంగ్రెస్ ...13లో

బీఆర్ఎస్ లెక్కే చేస్తే..
నోటిఫికేషన్లు రద్దయ్యే ప్రమాదం

పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావొద్దు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- 1:50 ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపిక
- నిబంధనలు మార్చితే న్యాయపరమైన సమస్యలు
- విద్యాశాఖ, టీజీపీఎస్సీతో మాట్లాడి డీఎస్సీ, గ్రూప్-2 వాయిదాపై నిర్ణయం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ విడుదల
- గ్రూప్-2,3 పోస్టులు పెంచే వెసులుబాటు లేదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ, తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కాకొద్దని నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్టు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ తరహాలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా, ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమావేశాన్ని నిర్వహించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి,...13లో



గ్రేటర్ గులాబీకి గండం..

బీఆర్ఎస్‌కు బైబై చెప్పనున్న పలువురు ఎమ్మెల్యేలు

కీలక సమావేశానికి నేతలు డుమ్మా
నేడు హస్తం గూటికి మరికొంత మంది?
కారు పార్టీలో మిగిలేది కేసీఆర్ పరివారమేనా...?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్న ఎమ్మెల్యేల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. గురువారం అర్ధరాత్రి దాటాక ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు సీఎం రేవంత్ సమక్షంలో అధికార పార్టీలో చేరగా... అదే కోవలో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, కేపీ వివేకానంద అధికార పార్టీలో చేరనున్నారని సమాచారం. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి వీరు డుమ్మా కొట్టటం గమనార్హం. వీరితోపాటు పది మంది కార్పొరేటర్లు కూడా గైర్హాజరయ్యారు. దీన్నిబట్టి వీరందరూ పార్టీ మారటం ఖాయంగా కనబడుతోంది.

హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కొద్ది నెలల కిందే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందుకనుగుణంగా గ్రేటర్ పరిధిలోని పార్టీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందస్తు సమాచారం కూడా ఇచ్చారు. అయినా ఐదుగురు ఎమ్మెల్యేలతోపాటు పది మంది కార్పొరేటర్లు డుమ్మా కొట్టటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వాస్తవానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన ఈ భేటీ జరగాల్సి ఉండగా... కవితతో ములాఖత్ కోసం ఆయన ఢిల్లీకి వెళ్లాల్సి రావటంతో తలసాని నేతృత్వంలో దాన్ని కొనసాగించారు. అత్యంత కీలకమైన ఈ మీటింగుకు రావాలంటూ వారికి ఫోన్లు చేసినా స్పందించలేదంటూ కొందరు నేతలు వాపోయారు.

మరోవైపు మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా పార్టీ మారనున్నారని సమాచారం. ఆయా జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం నలుగురు...13లో

భోలే బాబాకు రూ.100 కోట్ల ఆస్తులు

24 ఆశ్రమాలు, లగ్జరీ కార్లు
పేపర్ లీక్ కేసులో నిందితుడి ఇంట్లో బాబా ఆశ్రయం
ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్ సరెండర్





హథ్రాస్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని హథ్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో అనేక మంది మృతికి కారణమైన భోలే బాబా ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. అయితే ఆయన జెన్ పేపర్ లీక్ కేసులో ఓ నిందితుడి ఇంట్లో ఆశ్రయం పొందుతున్నట్టు కథనాలు వస్తున్నాయి. భోలే బాబాకు దాదాపు రూ.100 కోట్ల వరకు ఆస్తులు ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా 24 ఆశ్రమాలు ఉన్నట్టు ...13లో

ఉల్లి, టమాటా ఘాటు

క్రిసిల్ రిపోర్ట్



న్యూఢిల్లీ: శాఖహారం భోజనం మరింత ఖరీదు అయ్యింది. ఉల్లి, టమోటా, బంగాళ దుంపల రేట్లు పెరిగిపోవడం వల్ల ఈ ఏడాది జూన్‌లో శాఖహార భోజనం ప్లేట్ 'వెజ్ థాలీ' వ్యయం 10 శాతం పెరిగిందని క్రిసిల్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. మరోవైపు చికెన్ రేట్లు తగ్గడం వల్ల మాంసహార ప్లేట్ ధర 4 శాతం దిగివచ్చిందని పేర్కొంది. క్రిసిల్ రిపోర్ట్ ప్రకారం.. గతేడాది జూన్‌లో మాంసహార థాలీ ధర రూ.60.5గా ఉండగా.. గడిచిన నెలలో రూ.58కి తగ్గింది. బ్రాయిలర్ చికెన్ ధరలు 14 శాతం క్షీణించడంతో నాన్ వెజ్ థాలీ ధర తగ్గినట్టు నివేదిక తెలిపింది. రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్‌లతో కూడిన వెజ్ థాలీ ధర గడిచిన జూన్ నెలలో రూ.29.4కి పెరిగింది. 2023 ఇదే నెలలో పెరిగిన రూ.26.7తో పోలిస్తే ఎక్కువ. గడిచిన జూన్‌లో టమాటా ధరలు 30 శాతం, బంగాళదుంపలు 59 శాతం, ఉల్లి ధరలు 46 శాతం పెరగడమే వెజ్‌థాలీ ధర పెరగుదలకు కారణం.

ఎన్నికల్లో బదిలీ అయిన అధికారులను వెనక్కి తేవాలి

- ఐదు డీఏలను విడుదల చేయాలి : టీజీవో



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా బదిలీ అయిన అధికారులను వెనక్కి తేవాలని టీజీవో కేంద్ర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాధారణ బదిలీలకు అనుమతి ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తిలో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)ను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ట్రస్టులో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ గడువు కాలాన్ని పొడిగించాలని కోరారు. ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల అద్దె వాహనాలపై చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఉద్యోగ సంఘాలకు గుర్తింపును పునరుద్ధరించి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలనీ, అధికారుల కమిటీని నియమించాలనీ, గుర్తింపు సంఘాలకు ఆన్‌డ్యూటీ సౌకర్యాన్ని రెగ్యులర్ ప్రాతిపదికన పునరుద్ధరించాలని కోరారు. డీపీసీని అన్ని శాఖల్లో నిర్వహించి వెంటనే పదోన్నతులు కల్పించాలని సూచించారు. ఈ సమస్యలపై తీర్మానాలను ఆమోదించి మంత్రివర్గ ఉపసంఘానికి, త్రిసభ్య కమిటీకి అందజేస్తామని తెలిపారు.

గురుకులాల సమయపాలన మార్చకుంటే

కార్యాచరణ ప్రకటిస్తాం

- పీఆర్టీయూటీఎస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురుకుల విద్యాసంస్థలకు ప్రకటించిన కామన్ టైంటేబుల్‌లో శాస్త్రీయత లోపించిందని పీఆర్టీయూటీఎస్ విమర్శించింది. ఈ మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పీఆర్టీటీఏ అధ్యక్షులు వేంరెడ్డి దిలీప్‌రెడ్డి నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆ సమయపాలన వల్ల విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులకు మౌలిక వసతులను మెరుగుపర్చడంపై దృష్టిసారించాలని సూచించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాత టైంటేబుల్‌ను మార్చి కొత్త టైంటేబుల్ ఇవ్వడం ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని పేర్కొన్నారు. పీఆర్టీటీఏ ప్రతిపాదించిన టైంటేబుల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం జారీ చేసిన టైంటేబుల్‌ను మార్చకుంటే తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీటీఏ ఉపాధ్యక్షులు ఎం వేణు ప్రసాద్, నాయకులు ఉప్పు అశోక్, ఇడికోజు శ్రీనివాసాచారి, ఐ నిర్మలానందం, మైనార్టీ విభాగం అధ్యక్షుడు పానుగంటి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు చెల్కాని సంజీవరెడ్డి, బీసీ గురుకుల విభాగం అధ్యక్షులు గుర్రం రమేశ్, రంగారెడ్డి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏసురత్నం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడూ, రేపూ పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

- ఎల్లో హెచ్చరిక జారీ చేసిన వాతావరణ శాఖ
- 555 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో శని, ఆదివారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, కొమ్రం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే రెండు రోజులు సాయంత్రం, రాత్రి సమయాల్లో ఎక్కువ చోట్ల చిరుజల్లులు, అక్కడక్కడా మోస్తరు వర్షం పడే అవకాశముందని పేర్కొన్నారు. టీజీడీపీఎస్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో శుక్రవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 555 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. వనపర్తి జిల్లా పెబ్బేరులో అత్యధికంగా 7.25 సెంటీమీటర్ల వర్షం కురిసింది. 184 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. హైదరాబాద్‌లోనూ చాలా చోట్ల వర్షం కురిసింది. చాంద్రాయణగుట్ట సర్కిల్‌లోని ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్‌లో మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

పీడియాట్రిక్ న్యూరో సర్జరీపై నిమ్స్‌లో సదస్సు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీడియాట్రిక్ న్యూరో సర్జరీపై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ నెల 4న ప్రారంభమైన సదస్సు మూడు రోజుల పాటు అంటే ఆరు వరకు కొనసాగనున్నది. పిల్లల మెదడు, వెన్నుముకలో వచ్చే అనేక వ్యాధులకు చికిత్సనందించే విభాగమే పీడియాట్రిక్ న్యూరో సర్జరీ. ఇలాంటి వ్యాధుల బారిన పడిన వారికి అత్యవసరంగా శస్త్రచికిత్సలు చేయాల్సిన అవసరముంటుంది. ఈ నేపథ్యంలో ఈ విభాగంలో పని చేసే డాక్టర్లు, నర్సులకు చికిత్సలో మరింత మెళకువలను నేర్పించేందుకు బ్రెయిన్ అండ్ స్పైన్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఫర్ పీడియాట్రిక్ న్యూరో సర్జరీ సహకారంతో నిర్వహిస్తున్న సదస్సులో నర్సులకు కూడా ప్రత్యేక శిక్షణ కోసం ఏర్పాట్లు చేశారు. సదస్సులో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ పీడియాట్రిక్ న్యూరోసర్జరీ ఎడ్యుకేషన్ కో చైర్మెన్ అర్తుర్ దా కున్హా, ఇండియన్ సొసైటీ ఫర్ పీడియాట్రిక్ న్యూరో సర్జరీ అధ్యక్షులు డాక్టర్ వీపీ సింగ్, నిమ్స్ న్యూరో సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ సుచంద భట్టాచార్జీ తదితరులు పాల్గొన్నారు.

గవర్నమెంట్ డెంటల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను తొలగించాలి

- డీఎంఈకి టీయుఎంహెచ్ఇయూ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్ కార్మికులను పనిలో నుంచి తొలగించి వేధిస్తున్న గవర్నమెంట్ డెంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణను తొలగించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ ఫసియొద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదా నాయక్ రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణికి వినతిపత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు. ఆమె చర్యల కారణంగా కాంట్రాక్టు కార్మికులు రోడ్డున పడ్డారని ఫిర్యాదు చేశారు. వేతనాలు అడిగినందుకు ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులపై కక్ష కట్టి కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి విధుల్లో నుంచి వారిని తప్పించిందని తెలిపారు. వారిని విధుల్లో తీసుకునేందుకు కాంట్రాక్టర్ కు ఇబ్బంది లేకున్నా ప్రిన్సిపాల్ అడ్డుకుంటున్నదని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడం, జీతభత్యాలు ఇవ్వడం, పని చేయించుకోవడం కాంట్రాక్టు సంస్థకు సంబంధించిన విషయమని గుర్తుచేశారు. వారు చేసే పనిలో ఏమైనా ఇబ్బందులు అనిపిస్తే ప్రిన్సిపాల్ కాంట్రాక్టర్‌తో మాట్లాడుకోవాలే తప్ప నేరుగా కార్మికులపై కక్షగట్టి వేధించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కారణంగా కార్మికులు మూడు నెలలుగా పని లేక, జీతాలు లేక కుటుంబాలతో రోడ్డున పడ్డారనీ, వారికేమైనా అయితే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. ముగ్గురితో ఆగకుండా సెలవు అడిగినందుకు జులై ఒకటిన మరో ఆరుగురు కార్మికులను తొలగించి నియంతలాగా వ్యవహరించిందన్నారు. ఇటీవల కాలేజీ, ఆస్పత్రిలోని డాక్టర్లు, సిబ్బంది, విద్యార్థులు ఆమె వేధింపులు భరించలేక ఫిర్యాదు ఇచ్చారని వారు గుర్తుచేశారు. ఆమెను తొలగించి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

నిరుద్యోగులను విడుదల చేయాలి : సేవెళ్ల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీజీఎస్‌పీఎస్సీ ముట్టడికి బయలుదేరిన నిరుద్యోగులను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ అన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న వైఖరి సరిగాలేదన్నారు. గ్రూప్-1 మెయిన్స్ ఎలిజిబిలిటీ 1:100కు పెంచాలనీ, గ్రూప్-2లో 2000, గ్రూప్-3లో 3000 పోస్టులు ఇవ్వాలనీ, 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని అడగటం తప్పా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. క్రిమినల్ కేసులు పెడతామని నిరుద్యోగులను పోలీసులు బెదిరించడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాష్ట్రంలోని30 లక్షల మంది నిరుద్యోగులందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగులపై ఇలా వ్యవహరిస్తే గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

సీజనల్ వ్యాధుల చికిత్సకు ఏర్పాట్లు : వైద్యారోగ్యశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి అన్ని రకాలుగా చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. శుక్రవారం హైదరాబాద్‌లో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా చొంగ్తూ ఆయా విభాగాల ఉన్నతాధికారులతో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఆయుష్ విభాగం డైరెక్టర్ ఎం.ప్రశాంతి, ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణి, ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ శివలీల పాల్గొన్నారు. 2023తో పోలిస్తే 2024లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, అకస్మాత్తుగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే రిస్క్ ఉన్న హైరిస్క్ జిల్లాలను గుర్తించి ఎక్కడికక్కడ ప్రత్యేకంగా సమీక్షించాలని ఆయా విభాగాధిపతులను ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా ఆరోగ్య అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని కోరారు.

తెలంగాణ శాసన మండలి మనుగడకు ప్రమాదం

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడిందని మాజీ ఎంపీ బోయినలపల్లి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా అసెంబ్లీ సీట్లు పెరిగేలా సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు ద్వారా ప్రయత్నం చేయాలని సూచించారు. కేంద్రంలో చక్రం తిప్పుతున్న చంద్రబాబు తెలుగు రాష్ట్రాల్లో సీట్లు పెంచే విధంగా ప్రయత్నించాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం శాసన మండలిలో కనీసం 40 సీట్లు ఉండాలనీ, అంత కంటే తక్కువ ఉండకూడదనీ, శాసనసభ సీట్లలో మూడో వంతు కౌన్సిల్ సభ్యులు ఉండాలని వివరించారు. కేంద్రం సవరణతో ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేను తొలగించిందనీ, దీంతో తెలంగాణ అసెంబ్లీలో శాసనసభ్యుల సంఖ్య 119కి తగ్గిందని గుర్తు చేశారు. గత అసెంబ్లీ సమయం ముగిసే వరకు ఎలాంటి ముప్పు రాలేదని గుర్తుచేశారు.

సీఎంల మీటింగ్‌లో ఆర్టీసీ సమస్యలు చర్చించండి

- సీఎమ్‌ఓలో టీఎమ్‌యూ నేతల వినతిపత్రం సమర్పణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు, ఆస్తులు, అప్పుల పంపకాలపై చర్చించి, తుది నిర్ణయానికి రావాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎమ్‌యూ) ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం వారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించింది. దశాబ్దకాలంగా ఆర్టీసీ విభజన సమస్యలు పరిష్కారం కాలేదని ఆ లేఖలో పేర్కొన్నారు. నిజాం స్టేట్ రోడ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ (ఎన్ఎస్ఆర్‌టీడీ) ద్వారా పొందిన తెలంగాణ ప్రాంత ఆస్తులను కూడా వాటాగా పొందాలని ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం భావిస్తున్నదనీ, దీన్ని తమ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. బస్‌భవన్, ముషీరాబాద్ డిపో, గౌలిగుడ బస్టాండు, తార్నాక ఆస్పత్రి స్థలాలన్నీ తెలంగాణ ఆస్తులేననీ, విభజన చట్టంలోని ఆర్టికల్ 9 ప్రకారం ఎక్కడి ఆస్తులు అక్కడే ప్రాతిపదికన ఏపీఎస్ఆర్టీసీకి వాటా ఇవ్వరాదని పేర్కొన్నారు. ఇక్కడి ఆస్తుల్ని తనఖా పెట్టి ఏపీలో ఆర్టీసీని అభివృద్ధి చేశారని గుర్తుచేశారు.


కొత్తగూడెంలో...


కరీంనగర్‌లో...


నిజామాబాద్‌లో..


సంగారెడ్డిలో...

తక్షణం గనుల వేలం ఆపాలి

సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ధర్నాలు


సిద్దిపేటలో...



బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలి.. రాష్ట్రంలోని గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి.. అని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేశారు. బొగ్గు బ్లాక్‌ల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించారు. కొత్తగూడెంలో కార్యాలయానికి వెళ్లనీయకపోవడంతో గేట్ ఎదుట బైటాయించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వేలం వేస్తున్న 60 బొగ్గు బ్లాక్‌లలో రాష్ట్రంలోని శ్రావణపల్లి మెగా ప్రాజెక్ట్ కూడా ఉందని తెలిపారు. ఈ వేలానికి వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల్లో, డిపార్ట్‌మెంట్లలో కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అన్ని కార్మిక సంఘాలు కూడా వ్యతిరేకించాలని, ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రసంగిస్తూ.. గని కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలన్నారు.

ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీల జిల్లా నేతలు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించేందుకు ఉవ్విళ్లు ఊరుతోందన్నారు. ఇప్పటికే ఖ్యాతిగడించిన సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిందని, ఇప్పుడు ఖనిజ సంపదను అప్పగించేందుకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పరిధిలోని బొగ్గు నిక్షేపాల వెలికితీతను సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు.

కరీంనగర్ జిల్లాకలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడారు. సింగరేణికి చెందాల్సిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం అంటే తెలంగాణ తలను నరికేసి మొండాన్ని మిగిల్చడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వినతిపత్రాలకు పరిమితం కాకుండా బొగ్గుగనుల వేలాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, అఖిలపక్ష పార్టీలను ఆహ్వానించి పోరాటానికి సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీలు, సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. గోదావరిఖని నుంచి పెద్దపల్లి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ తీశారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు.

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ, సీపీఐ(ఎం), ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడ్డారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, హనుమకొండలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు.

సంగారెడ్డి, సిద్దిపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. మెదక్ పట్టణంలో ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట కేంద్ర బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి ఏఓకు వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో ధర్నా చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

బొగ్గువేలం రద్దు చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని చెప్పారు. అవసరమైతే రాష్ట్రబంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఎంఎంఆర్‌డీఏ చట్టాన్ని 2015లో కేంద్రం తెచ్చినపుడు కేసీఆర్ సమర్థించారని గుర్తు చేశారు. ఇప్పుడు సింగరేణికి నష్టం కలుగుతుందంటూ గుండెలు బాదుకుంటు న్నారని అన్నారు. బొగ్గుబ్లాకులను సింగరేణికే ఇవ్వాలంటూ మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతిపత్రం అందజేశారని, దరఖాస్తులతో మోడీ లొంగబోడనీ, కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమించాలని సూచించారు. వేలం పాటలో పాల్గొనొద్దనీ, గనుల వద్దకు ప్రయివేటు వ్యక్తులు ఎవరొస్తారో చూద్దామనీ, అడ్డుకుందామని అన్నారు. సింగరేణిని కాపాడే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.

వేలంలో సింగరేణి పాల్గొనొద్దు : గుమ్మడి నర్సయ్య

బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనొద్దని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కోరారు. సింగరేణి గనులను ప్రయివేటీకరించి ఆ సంస్థ మనుగడ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని విమర్శించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు జెవి చలపతిరావు, సాదినేని వెంకటేశ్వరరావు, ఎస్‌యూసీఐ(సీ) నాయకులు ధర్మతేజ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే సింగరేణి బొగ్గుగనులను ప్రయివేటీకరిస్తున్నదని చెప్పారు. సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలనీ, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి సాగర్, పి ఆశయ్య, భూపాల్, ఎం శ్రీనివాస్ (సీపీఐఎం), పశ్యపద్మ, ఈటి నరసింహ, ఎండీ యూసుఫ్, చాయా దేవి (సీపీఐ), కెఎస్ ప్రదీప్, ఎస్ నాగేశ్వరరావు (మాస్‌లైన్), అరుణ, పి మహేష్, సంధ్య, అనురాధ (న్యూడెమొక్రసీ) తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం యువకుల కుటుంబాలకు... రైతు, వ్యకాస చేయూత

- ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ గూండాల బరితెగింపునకు పరాకాష్ట
- వారి కుటుంబాలకు నేతల పరామర్శ
- రూ.లక్ష చొప్పున సహాయం



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ గూండాల చేతిలో మృతి చెందిన ముస్లిం యువకుల కుటుంబాలకు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు చేయూత అందించాయి. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ షామ్లీ జిల్లాలకు చెందిన లఖ్‌నౌటి, బనాత్ గ్రామాలను ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయూ ప్రతినిధి బందం సందర్శించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ రూరల్ జిల్లాలో జూన్ 7న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ గో రక్షకుల చేతుల్లో హత్యకు గురైన ముగ్గురు ముస్లిం యువకుల కుటుంబాలను ప్రతినిధి బందం పరామర్శించింది. బాధిత కుటుంబాలను ఓదార్చింది. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి రూ. లక్ష సహాయం అందించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన హత్యకు గురైన ముగ్గురు యువకులు చాంద్ మియాన్ ఖాన్ (డ్రైవర్), కూలీలు సద్దాం ఖురేషీ, తెహ్సీమ్ ఖురేషీల తల్లిదండ్రులు, తోబుట్టువులు పిల్లలను ప్రతినిధి బందం కలుసుకుని ఓదార్చింది. ఈ సందర్భంగా ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయూ నేతలు మాట్లాడుతూ జూన్ 4న వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన మూడ్రోజుల తరువాత ఈ ఘటన జరిగిందని అన్నారు. దీని తరువాత పలు రాష్ట్రాల్లో ముస్లింలపై అనేక దాడులు జరిగాయని తెలిపారు. ఈ ఘటనలో చాలా రోజుల తరువాత పోలీసులు నలుగురిని అరెస్టు చేశారని, వారిలో ఒకరు రాజా అగర్వాల్ (బీజేపీ అనుబంధ యువజన సంఘం బీజేవైఎం) జిల్లా ప్రచార చీఫ్‌గా ఉన్నారని తెలిపారు. దాదాపు నెల రోజులు గడిచినా, బీజేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఏ అధికారి కూడా మృతుల కుటుంబాలను పరామర్శించలేదని, ఎటువంటి సహాయమూ, పరిహారమూ అందించలేదని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని, బాధితురాలి బంధువులకు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్, ఆర్థిక కార్యదర్శి పి. కృష్ణ ప్రసాద్, ఏఐఏడబ్ల్యుయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సంయుక్త కార్యదర్శులు వి. శివదాసన్ (రాజ్యసభ ఎంపీ), విక్రమ్ సింగ్, ఏఐకేఎస్ సీకేసీ సభ్యులు పుష్పేంద్ర త్యాగి, మనోజ్ కుమార్ ఉన్నారు. యూపీ కిసాన్ సభ నాయకులు దౌద్ ఖాన్, సుశీల్ కుమార్ రాణా, ధర్మేందర్ సింగ్, వీరేందర్ సింగ్ కూడా పాల్గొన్నారు.

అభ్యర్థులకు శాపంగా పేపర్ లీక్‌లు

- నీట్ నుంచి పలు పోటీ పరీక్షల దాకా ఇదే సమస్య
- ఉద్యోగ నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో బహిర్గతం
- విఫలమవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- లోపభూయిష్టంగా ప్రభుత్వాల వ్యవస్థలు
- పలు పరీక్షల్లో పోస్టులు, సీట్ల కంటే ఆశావహులే ఎక్కువ



న్యూఢిల్లీ : మోడీ పదేండ్ల పాలనలో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో కూరుకుపోయింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగానే మిగిలిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక వేళ ప్రయివేటు రంగంలోనూ తీవ్రంగా కష్టపడి ఉద్యోగం సాధించినా.. తగిన జీతం, ఉద్యోగ భద్రత ఉండటం లేదు. ఇలాంటి తరుణంలో.. దేశంలో ప్రభుత్వ ఉద్యోగం పట్ల యువతకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. సర్కారు కొలువును సంపాదించటం కోసం రేయింబవళ్లు పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ, తిండి, నిద్రను సైతం పక్కనబెట్టి మరీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు.

అయితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరు మాత్రం అభ్యర్థులకు శాపంగా మారుతున్నది. సర్కారు కొలువుల నియామకాల కోసం పరీక్షలు నిర్వహించటమే గగనంగా తయారైంది. ఒకవేళ నియామకాల కోసం నోటిఫికేషన్ జారీ చేసినా.. అది కూడా ఖాళీ పోస్టుల సంఖ్య వందల సంఖ్యలో ఉంటాయి. అయితే, అభ్యర్థుల సంఖ్య మాత్రం లక్షలకు పైగానే ఉంటుంది. అన్నిటికి మించి ప్రధాన సమస్య.. పేపర్ లీక్. అభ్యర్థులు తీవ్రంగా కష్టపడి.. పరీక్షలు రాయటానికి ముందు కానీ, రాసిన తర్వాత కానీ పేపర్ లీక్ అనే వార్తలు బయటపడుతుండటం గత కొంత కాలంగా వినిపిస్తున్నదే. ఈ పేపర్ లీక్ సమస్య ఉద్యోగార్థులు, ప్రవేశ పరీక్షలకు హాజరయ్యేవారిని తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నదని విద్యావేత్తలు, నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా, బీజేపీ పాలిత ప్రభుత్వాలలో ఇది తీవ్రమైందని చెప్తున్నారు. బీహార్, యూపీ, ఎంపీ, రాజస్థాన్ వంటి ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీక్ సమస్య వినిపిస్తున్నదని విశ్లేషకులు అంటున్నారు.

'ప్రభుత్వ ఖాళీలున్నా.. సరిగ్గా జరగని నియామకాలు'

ప్రభుత్వ శాఖల్లో అనేక ఖాళీలు ఉన్నప్పటికీ నియామక ప్రక్రియలు సరిగ్గా జరగటం లేవని ఆర్థికవేత్తలు, ప్రతిపక్ష నాయకులు ఆందోళనలు లేవనెత్తుతున్నారు. "దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంత రాష్ట్రాలతో పోల్చితే ఈ రాష్ట్రాల్లో(పైన పేర్కొన్నవి) పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందటం లేదు. ఇక్కడ ఉపాధి కల్పించడంలో ప్రయివేట్ రంగం ముందుకు వస్తుంది. ఈ రాష్ట్రాల్లో ఈ పేపర్ లీకేజీల మూలంగా స్తబ్దుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, తగినంత నాణ్యమైన ఉపాధి అవకాశాలను సృష్టించడంలో విఫలమవటంతో ప్రభుత్వ ఉద్యోగాల కోసం డిమాండ్‌లు పెరుగుతున్నాయి" అని నిపుణులు అంటున్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీక్‌లు

గత ఐదేండ్లలో పలు రాష్ట్రాలలో పోటీ పరీక్షల పేపర్ లీక్‌లు సంభవించాయి. ముఖ్యంగా, బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ జాబితాలో ప్రధానంగా కనిపించాయి. కానిస్టేబుల్, టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్షలతో సహా యూపీ నుంచి ఎనిమిది పేపర్ లీక్‌లు జరిగాయి. రాజస్థాన్, మహారాష్ట్రల నుంచి ఏడు చొప్పున, బీహార్ నుంచి ఆరు పేపర్లు లీక్ అయినట్టు మీడియా నివేదికలు వచ్చాయి. గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో నాలుగు చొప్పున కేసులు నమోదయ్యాయి. ఈ రాష్ట్రాలు కలిపి దేశ యువత జనాభాలో 52 శాతం ఉన్నారు. కాగా, ప్రభుత్వ వెబ్‌సైట్‌లు, వార్తా నివేదికల నుంచి సేకరించిన డేటాను చూపుతూ.. లక్షలాది మంది ఆశావహులు సంవత్సరాలుగా ఇటువంటి పేపర్ లీక్‌ల వల్ల ప్రభావితమయ్యారని మేధావులు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బీహార్, యూపీలలో ఇలా..

బీహార్‌లో.. ఈ సంవత్సరం పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఉపాధ్యాయుల నియామక పరీక్ష లీక్ 3.75 లక్షల మంది అభ్యర్థులను ప్రభావితం చేసింది. గతేడాది కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష లీక్ 18 లక్షల మందిని షాక్‌లోకి నెట్టేసింది. యూపీలో గతేడాది కానిస్టేబుల్ పేపర్ లీక్ 46 లక్షల మంది అభ్యర్థులను ప్రభావితం చేసింది. అలాగే, రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీక్ష లీక్ 10 లక్షల మంది అభ్యర్థులను ఆందోళనలోకి నెట్టేసింది. 2021లో గుజరాత్ హెడ్ క్లర్క్ పరీక్ష లీక్ 88,000 మంది అభ్యర్థులపై ప్రభావం చూపింది.

నీట్ అభ్యర్థులకు పరిమిత సీట్లు

ప్రభుత్వ కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లకు గతంలో ఎన్నడూ లేని విధంగా డిమాండ్ ఏర్పడింది. దీంతో, పేపర్ లీక్ సమస్య వెలువడినప్పుడు.. భారత్‌లో వైద్య విద్య ఎదుర్కొంటున్న సవాళ్లు, ఎన్‌టీఏలోని సమస్యలపై చర్చ జరిగింది. ప్రభుత్వ డేటా గత దశాబ్దంలో వైద్య కళాశాలల సంఖ్య, ఎంబీబీఎస్ సీట్లు రెండింటిలో గణనీయమైన వృద్ధిని చూపుతున్నది. మెడికల్ కాలేజీలు 2014కి ముందు 387 నుండి 706కి పెరిగాయి. ఎంబీబీఎస్ సీట్లు 51,348 నుంచి 1,08,940కి పెరిగాయి. అయితే, దరఖాస్తుదారుల సంఖ్య మాత్రం అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్యను మించిపోయింది. దరఖాస్తుదారులు 2021లో 16.14 లక్షల నుంచి ఈ సంవత్సరం 23.33 లక్షలకు పెరిగారు. ఇది డిమాండ్ మరియు సరఫరా మధ్య నిరంతర అంతరాన్ని సూచిస్తున్నదని విద్యావేత్తలు, నిపుణులు అంటున్నారు. పేపర్ లీక్‌లతో పాటు అన్ని సమస్యలకు ప్రభుత్వ లోపభూయిష్టమైన వ్యవస్థలే కారణమని వారు చెప్తున్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించి విద్యార్థులు, నిరుద్యోగులు, యువతకు ప్రభుత్వాలు న్యాయం చేయాలని వారు సూచిస్తున్నారు.

లక్షలాది మంది 'నీట్' అభ్యర్థులపై తీవ్ర ప్రభావం

గత కొన్ని సంవత్సరాలుగా, 1,08,915 ఎంబీబీఎస్ సీట్ల కోసం పోటీపడుతున్న దాదాపు 23.33 లక్షల మంది అభ్యర్థులు.. నీట్-2024లో పేపర్ లీక్‌లు జరిగినట్టు ఆరోపణలు రావటంతో తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. నీట్-2021లో ఇది 16.14 లక్షల మంది అభ్యర్థులను ప్రభావితం చేసింది. రాజస్థాన్‌లో జూనియర్ ఇంజనీర్ పరీక్ష లీక్ 31,752 మంది అభ్యర్థులను షాక్‌కు గురి చేసింది. అలాగే, సబ్-ఇన్‌స్పెక్టర్, ప్లాటూన్ కమాండర్ల పరీక్ష లీక్ 8 లక్షల మంది అభ్యర్థులను, రాజస్థాన్ రెండో తరగతి ఉపాధ్యాయ పరీక్ష లీక్ 12.50 లక్షల మంది అభ్యర్థులపై ప్రభావం చూపింది.



నూతన చట్టాలపై సంసిద్ధతేది?

పూర్తి అవగాహన, శిక్షణ కల్పించలేదు

- ఆదరాబాదరాగా క్రిమినల్ చట్టాల అమలు
- అవరోధాలు, సమస్యలెదురయ్యే అవకాశం

న్యూఢిల్లీ : ఈ నెల 1న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వీధి వ్యాపారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 285 కింద కేసు నమోదైంది. ప్రజలకు ఇబ్బంది కలుగుతోందన్న ఆరోపణపై ఈ కేసును నమోదు చేశారు. అదే రోజు దేశవ్యాప్తంగా మూడు క్రిమినల్ చట్టాలు... బీఎస్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ రోజే దేశంలోని పలు ప్రాంతాలలో కూడా ఈ చట్టాల కింద ఎఫ్ఐఆర్ లు దాఖలు చేశారు. వలసవాదుల కాలం నాటి న్యాయ వ్యవస్థకు స్వస్తి చెప్పి, ప్రజలకు వేగవంతంగా న్యాయమందించే లక్ష్యంతో నూతన క్రిమినల్ చట్టాలను తీసుకొస్తున్నామని గత సంవత్సరం ఆగస్ట్ 11న కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభకు తెలియజేశారు.

అయితే నూతన చట్టాలను పరిశీలిస్తే పాత చట్టాలలోని పలు నిబంధనలనే కొత్త క్రిమినల్ చట్టాలలో కూడా కొనసాగించారు. చట్టపరమైన మార్పుల ద్వారా వలస పాలకుల కాలం నాటి నిబంధనలను మార్చడం సాధ్యమయ్యే పనికాదు. ముందుగా మన క్రిమినల్ న్యాయ వ్యవస్థలో విస్తృతమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

బీఎన్ఎస్‌లో 358 నిబంధనలు

ఐపీసీలో 511 నిబంధనలు ఉండగా దాని స్థానంలో తీసుకొచ్చిన బీఎన్ఎస్‌లో 358 ఉన్నాయి. అందులో అదనంగా 20 కొత్త నేరాలను చేర్చారు. 33 నేరాలకు సంబంధించిన శిక్షల తీవ్రతను పెంచారు. బీఎన్ఎస్‌లో పొందుపరచిన కొత్త ఛాప్టర్‌లో మహిళలు, పిల్లలపై నేరాలను చేర్చారు. ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, మూకుమ్మడి దాడులు, కిడ్నాప్‌లతో పాటు జాతి, మతం, కులం ప్రాతిపదికన హత్యలను కూడా అందులో చేర్చారు.

అవి తిరోగమన చర్యలే

నూతన చట్టాలలో చేర్చిన అనేక సెక్షన్లు తిరోగమనాన్ని సూచిస్తున్నాయి. కోర్టుకు హాజరు కాకపోయినా నిందితుడి పరోక్షంలో విచారణ జరపడం, పోలీస్ కస్టడీ కాలాన్ని పొడిగించడం, పోలీసులకు విశేషాధికారాలు కట్టబెట్టడం వంటివి తిరోగమన చర్యలే. ఈ చట్టాలు సంస్కరణలకు ఊతమివ్వాల్సింది పోయి పోలీసులకు మరిన్ని అధికారాలు ఇవ్వడానికే రూపొందించినట్లు కన్పిస్తోంది. సీఆర్‌పీసీలోని పదిహేను రోజుల గరిష్ట పోలీస్ కస్టడీ కాలాన్ని 90 రోజులకు పెంచడం బీఎన్ఎస్ఎస్‌లోని కీలక నిబంధన. నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి లేదా జైలుకు పంపడానికి ముందు పదిహేను రోజుల పాటు పోలీస్ కస్టడీలో ఉంచుకోవచ్చునని సీఆర్‌పీసీలోని సెక్షన్ 167 (2) చెబుతోంది. అయితే బీఎన్ఎస్‌లో చెప్పిన ఏ నేరానికైనా పోలీసులు నిందితుడిని తమ వద్ద గరిష్టంగా 90 రోజుల పాటు కస్టడీలో ఉంచుకోవచ్చు.

బెయిల్ నిబంధనలు ఇవే

బెయిల్‌పై విడుదలకు సంబంధించి బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 480 (1) నిందితులకు మూడు వెసులుబాట్లు మాత్రమే కల్పించింది. ఆ పరిస్థితులలో తప్ప నిందితుడు బెయిల్ కోరేందుకు మార్గదర్శకాలేవీ రూపొందించలేదు. అంతేకాక ముందస్తు బెయిల్‌కు సంబంధించి బీఎన్ఎస్ఎస్‌లో ఎలాంటి నిబంధనలు లేవు. ముందస్తు బెయిల్ మంజూరుకు సంబంధించిన ప్రమాణాల విషయంలో ఈ క్లాజు ఎలాంటి మార్గదర్శకాన్నీ ఇవ్వలేదు.

దీంతో పిటిషన్‌ను విచారించే బెంచ్ తన విచక్షణను ఉపయోగించి నిర్ణయం తీసుకుంటుంది. కాగా ఐపీసీలోని 124-ఏ సెక్షన్‌ను సుప్రీంకోర్టు పక్కన పెట్టినప్పటికీ అది సెక్షన్ 153గా బీఎన్ఎస్‌లో కన్పిస్తోంది.

ఏం చేయాలి?

చట్టాలు చేయడంతోనే సరిపోదు. వాటి అమలులో ఎదురయ్యే అవరోధాలు, సమస్యలను ఎలా నివారించాలన్న విషయంపై ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇప్పటికే క్రిమినల్ న్యాయ వ్యవస్థపై పెను భారం పడుతోంది. ఇప్పుడు తాజాగా చేసిన సర్దుబాట్ల నేపథ్యంలో నూతన చట్టాలను అభివృద్ధి చేసుకోవడానికి కొన్ని సంవత్సరాల కాలం పట్టవచ్చు. చట్టాన్ని అమలు చేసే అధికారులు, కోర్టు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి నూతన నిబంధనలపై అవగాహన కల్పించాలి.

నూతన చట్టాల కింద ఎఫ్ఐఆర్‌ల నమోదుపై కూడా పోలీసులకు అవగాహన ఉండాలి. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రిమినల్ న్యాయ వ్యవస్థ సంస్థలు సైతం నూతన చట్టాలను అవగాహన చేసుకొని వాటి అమలుకు సంసిద్ధంగా ఉండాలి. దేశవ్యాప్తంగా ఉన్న క్రిమినల్ న్యాయ సంస్థలు నూతన నిబంధనలను సమగ్రంగా అధ్యయనం చేసి, నిస్పాక్షికంగా మదింపు చేసి, పూర్తి సంసిద్ధత వ్యక్తం చేసిన తర్వాతే వాటిని అమలులోకి తెచ్చి ఉంటే సబబుగా ఉండేది.

సంపాదకీయం

ఫ్రెంచి ఫాసిస్టులకు ఐక్య ప్రతిఘటన

చరిత్ర పునరావృతం అవుతోంది. అది ఒకే మూసలో ఉండనవసరం లేదు. ఫ్రాన్సులో సరికొత్త రాజకీయాలకు తాజా పార్లమెంటు ఎన్నికలు తెరలేపాయి. గతంలో అనేక దేశాలకు సామ్రాజ్యవాదుల ఆక్రమణ, నియంతల ముప్పు వచ్చినపుడు సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా వాటికి వ్యతిరేకంగా ఉన్న శక్తులన్నీ ఏకం కావటం తెలిసిందే. రామాయణంలో రావణుడనే రాక్షసుడిని అంతం చేసేందుకు విభీషణుడనే మరొక రాక్షసుడి సహకారాన్ని రాముడు తీసుకున్నాడు. జపాన్ ఆక్రమణకు వ్యతిరేకంగా చైనా కమ్యూనిస్టులు తమను అణచివేసిన నాటి చాంగ్‌కై షేక్‌తో కలసి పోరాడిన చరిత్ర మన కళ్ల ముందే ఉంది. ఫ్రాన్సులో పచ్చి మితవాద శక్తులకు వ్యతిరేకంగా వామపక్షాలు మితవాద అధికారపక్షంతో ఒక ఒడంబడికకు రావటం శుభపరిణామం. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఫ్రాన్సులో ఏర్పడిన నిరంకుశ ప్రభుత్వం అన్ని పౌరహక్కులను హరించింది, కార్మికవర్గం మీద దాడి చేసింది. ఇప్పుడు మరోసారి అదే ముప్పు కనిపిస్తోంది.



ఇప్పటికే అనేక దేశాల్లో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తొలిసారిగా ఫాసిస్టు, నయా నాజీ, పచ్చిమితవాదులు మోరలెత్తి ముందుకు వస్తున్నారు.అలాంటి ముప్పును తప్పించేందుకు విధానపరంగా ఎన్ని విబేధాలు ఉన్నప్పటికీ వామపక్ష కూటమి, అధికార పార్టీ ఒక అవగాహనకు వచ్చాయి. అదేమంటే ఆర్‌ఎన్ పార్టీ ఆధిక్యత ఉన్న చోట రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థికి అనుకూలంగా మూడవ అభ్యర్థి ఉపసంహరించుకొని మద్దతు ఇవ్వాలి. ఆ మేరకు ఉపసంహరణలు కూడా జరిగాయి. దీంతో అంతిమ ఫలితాలు ఆసక్తికరంగా మారాయి.

గత ఆదివారం నాడు జరిగిన ఫ్రెంచి పార్లమెంటు ఎన్నికల్లో పచ్చి మితవాద నేషనల్ రాలీ-ఆర్‌ఎన్ (గతంలో నేషనల్ ఫ్రంట్) పెద్ద పార్టీగా అవతరించింది. ఇటీవల జరిగిన ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో 31శాతం ఓట్లతో ఆ పార్టీ విసిరిన సవాలుతో అధ్యక్షుడు మక్రాన్ పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు తెరతీశాడు. ఈ ఎన్నికల తొలిరౌండులో కూడా నేషనల్ పార్టీ అదే బలాన్ని నిలుపుకుంది. వామపక్షాలతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్(ఎన్ఎఫ్‌ఇ) 28శాతం, అధికారపక్షమైన టుగెదర్ పార్టీ 21శాతం తెచ్చుకుంది. అక్కడి ఎన్నికల విధానం ప్రకారం తొలి రౌండ్‌లో నియోజకవర్గంలో 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్న పార్టీ అభ్యర్థి విజేత. అలా స్పష్టమైన మెజారిటీ లేని చోట్ల వారం తరువాత రెండవ దఫా ఎన్నిక జరిపి అంతిమంగా విజేతను ప్రకటిస్తారు. తొలి రౌండులో 12.5 శాతం పైగా ఓట్లు తెచ్చు కున్న అభ్యర్థు లందరూ మలి దఫా పోటీకి అర్హులే. ఇద్దరు ఉంటే సరే అంతకంటే ఎక్కువ మంది పోటీలో ఉన్నపుడు 50శాతం నిబంధనను పక్కన పెట్టి అధిక ఓట్లు తెచ్చుకున్న వారిని విజేతగా ప్రకటిస్తారు.

పార్లమెంటులోని 577 స్థానాలకు గాను జూన్ 30న జరిగిన ఎన్నికల్లో 76 నియోజక వర్గాలలో ఫలితాలు తేలాయి. ఎక్కువ మంది ఆర్‌ఎన్ పార్టీ సభ్యులున్నారు. మిగిలిన స్థానాలకు ఏడవ తేదీన పోలింగ్ జరగనుంది. ప్రభుత్వ ఏర్పాటుకు 289 సీట్లు కావాలి. తొలి దశలో గెలిచిన వాటితో సహా 297 చోట్ల నేషనల్ రాలీ అభ్యర్థులు మొదటి స్థానంలో ఉన్నారు. మలి దశలో త్రిముఖ పోటీ జరిగితే దేశ చరిత్రలో తొలిసారిగా పచ్చిమితవాదులు అధికారాన్ని కైవసం చేసుకుంటారన్నది స్పష్టం. పోలింగ్ పెరిగినపుడల్లా వపచ్చి మితవాద శక్తుల బలం కూడా పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో కూడా అదే జరిగే తీరు కనిపించింది. ఇది మొత్తం ఐరోపా మీదనే ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఇప్పటికే అనేక దేశాల్లో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తొలిసారిగా ఫాసిస్టు, నయా నాజీ, పచ్చిమితవాదులు మోరలెత్తి ముందుకు వస్తున్నారు.అలాంటి ముప్పును తప్పించేందుకు విధానపరంగా ఎన్ని విబేధాలు ఉన్నప్పటికీ వామపక్ష కూటమి, అధికార పార్టీ ఒక అవగాహనకు వచ్చాయి. అదేమంటే ఆర్‌ఎన్ పార్టీ ఆధిక్యత ఉన్న చోట రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థికి అనుకూలంగా మూడవ అభ్యర్థి ఉపసంహరించుకొని మద్దతు ఇవ్వాలి. ఆ మేరకు ఉపసం హరణలు కూడా జరిగాయి. దీంతో అంతిమ ఫలితాలు ఆసక్తికరంగా మారాయి.

దాదాపు అన్ని ఐరోపా దేశాల్లో ఆర్థిక పరిస్థితి దిగజారటం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి పరిణామాలతో జన జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. వీటన్నింటికీ కారణం విదేశాల నుంచి వచ్చే వలసజీవులు, ప్రత్యేకించి అరబ్బు, ముస్లింలే కారణమంటూ పచ్చిమితవాద శక్తులు జనాన్ని రెచ్చగొడుతున్నాయి, ఆదరణ పొందుతున్నాయి. పర్యావరణ రక్షణ పేరుతో తీసుకుంటున్న చర్యలు వ్యవసాయ రంగం మీద కూడా ప్రతికూల ప్రభావం చూపటంతో పెద్ద ఎత్తున రైతాంగం ఆందోళనలు జరుపుతున్నది. కార్పొరేట్ శక్తులు భారాన్ని కార్మికవర్గం మీద మోపేందుకు ఒత్తిడి తెస్తున్నాయి.ప్రస్తుత అధ్యక్షుడు మక్రాన్ అనుసరిస్తున్న విధానాలతో వామపక్షాలకు ఏకీభావం లేదన్నది వాస్తవం. అయినప్పటికీ పరిస్థితి మరింత దిగజారకుండా, ఫాసిస్టు, నిరంకుశత్వ ముప్పు నివారణకు అవి మక్రాన్‌తో తాత్కాలిక రాజీకి వచ్చాయి.ఇది అనివార్యం. దీని అర్థం కార్మికవర్గ పోరాటాలను పక్కన పెట్టినట్టు కాదు.

బఖ్తియార్ ఖిల్జీ నలందాను నాశనం చేశాడా?


రామ్ పునియానీ

జూన్ 19వ తేదీన ప్రధాని నరేంద్రమోడీ నలందా విశ్వ విద్యాలయ నూతన ప్రాంగణానికి ప్రారంభోత్సవం చేశాడు. మయన్మార్, శ్రీలంక, వియత్నాం, జపాన్, కొరియా లాంటి అనేక దేశాల రాయబారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ దేశాలలో చాలావరకు చక్రవర్తి అశోకుడు పంపిన బోధకులు బౌద్ధమతాన్ని వ్యాప్తి చేశారు.


మన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 2006లో నలందాను ఒక ప్రముఖమైన ప్రపంచ విశ్వవిద్యాలయంగా పునరుద్ధరించాలనే ఆలోచనకు పథకాన్ని ప్రారంభించారు. దానిని తరువాత బీహార్ రాష్ట్ర శాసనసభ, యూపీఏ ప్రభుత్వం ఆమోదించాయి. ఈ విశ్వవిద్యాలయాన్ని 12వ శతాబ్దంలో విదేశీ దురాక్రమణదారులు తగులబెట్టారని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోడీ అన్నారు. మహమ్మద్ ఘోరీ సభలోని రాజసేవకుడైన బఖ్తియార్ ఖిల్జీనే నలందా విశ్వవిద్యాలయాన్ని తగులబెట్టాడనే ప్రజాదరణ పొందిన అభిప్రాయాన్ని ఎలాంటి ఆలోచన లేకుండా ఆయన పదేపదే చెబుతున్నాడు.

ముస్లిం దురాక్రమణదారులు హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి, ఇస్లాం మతాన్ని బలవంతంగా వ్యాప్తి చేసారనే "సామాజిక లోకజ్ఞానానికి" ఈ భావన ఒక అనుబంధం. యాదృచ్ఛికంగా, ఈ అవగాహనల ప్రచారం బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మతతత్వ చరిత్ర రచనా శాస్త్రంతో మొదలైంది. ఆ తరువాత హిందూ, ముస్లిం మత ప్రవంతులు, దానిని అత్యుత్సాహంతో స్వీకరించాయి.

ముస్లిం లీగ్, హిందువులకు వ్యతిరేకంగా చేసిన కాల్పనిక ప్రచారం పాకిస్థాన్‌లో విధ్వంసానికి కారణమయింది. భారతదేశంలో ముస్లిం లీగ్‌కు వ్యతిరేకంగా మతోన్మాద మంటలను సృష్టించి, ముస్లిం వ్యతిరేక ద్వేషాన్ని వ్యాపింపచేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గురించి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇలా వ్యాఖ్యానించాల్సి వచ్చింది.

"వారి ప్రసంగాలు మొత్తం మతోన్మాద విషంతో నిండి ఉన్నాయి. హిందువులను ఉత్సాహపరిచేందుకు, వారి రక్షణ నిమిత్తం అందరినీ సంఘటితం చేసేందుకు విషాన్ని వ్యాప్తి చేయాల్సిన అవసరం లేదు. ఆ విష వ్యాప్తి అంతిమ ఫలితంగానే దేశం, వెలకట్ట లేని గాంధీజీ జీవితాన్ని త్యాగం చేయాల్సి వచ్చింది."

నలందా విశ్వవిద్యాలయాన్ని విదేశీ దురాక్రమణదారులే దహనం చేశారనే మోడీ ఆరోపణలు, ముస్లింలకు వ్యతిరేకంగా ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ఉపయోగించే అబద్దాల లాంటివే. ఆరవ శతాబ్దంలో బీహార్ రాష్ట్రంలోని రాజ్‌గిర్ అనే విశాలమైన ప్రాంతంలో గుప్తులు నిర్మించిన నలందా, ఒక అద్భుతమైన గురుకుల విశ్వవిద్యాలయం. ఇది ఒక బౌద్ధ కేంద్రం అని పురావస్తు రుజువులు తెలియజేస్తున్నాయి. ఇక్కడ బౌద్ధతత్వశాస్త్రమే కాకుండా, బ్రాహ్మణీయ భావజాల మత గ్రంథాలు, గణితం, తర్కం, ఆరోగ్య శాస్త్రాలను కూడా బోధించారు. బహిరంగంగా చర్చించడం, తర్కం లాంటి సాంప్రదాయాలు బాగా ప్రజాదరణ పొందాయి. ఇవి అనేక ప్రాంతాలు, రంగాలకు చెందిన విద్యార్థులను, పండితులను ఆకర్షించాయి. ఈ విశ్వవిద్యాలయానికి రాజులు కూడా మద్దతు పలికారు. కానీ పాల, సేన రాజ వంశాల రాకతో విశ్వవిద్యాలయానికి ఆదరణ తగ్గి, చివరికి నూతన విశ్వవిద్యాలయాలు ముఖ్యంగా ఓదాంతపురి, విక్రంశిల విశ్వవిద్యాలయాలకు దారి మళ్లించబడింది. ఇదే నలందా విశ్వవిద్యాలయ పతనానికి నాంది అయింది.



నలందా విశ్వవిద్యాలయాన్ని విదేశీ దురాక్రమణదారులే దహనం చేశారనే మోడీ ఆరోపణలు, ముస్లింలకు వ్యతిరేకంగా ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ఉపయోగించే అబద్దాల లాంటివే. ఆరవ శతాబ్దంలో బీహార్ రాష్ట్రంలోని రాజ్‌గిర్ అనే విశాలమైన ప్రాంతంలో గుప్తులు నిర్మించిన నలందా, ఒక అద్భుతమైన గురుకుల విశ్వవిద్యాలయం. ఇది ఒక బౌద్ధ కేంద్రం అని పురావస్తు రుజువులు తెలియజేస్తున్నాయి. ఇక్కడ బౌద్ధతత్వశాస్త్రమే కాకుండా, బ్రాహ్మణీయ భావజాల మత గ్రంథాలు, గణితం, తర్కం, ఆరోగ్య శాస్త్రాలను కూడా బోధించారు. బహిరంగంగా చర్చించడం, తర్కం లాంటి సాంప్రదాయాలు బాగా ప్రజాదరణ పొందాయి. ఇవి అనేక ప్రాంతాలు, రంగాలకు చెందిన విద్యార్థులను, పండితులను ఆకర్షించాయి.

మిలియన్ల సంఖ్యలో ఉన్న పుస్తకాలు, రాత ప్రతులు, అరుదైన సేకరణలు కలిగిన గొప్ప గ్రంథాలయానికి ఎవరు నిప్పు పెట్టారు? ఈ పని చేసింది ఖిల్జీ అని తరచుగా అతనికి ఆపాదిస్తున్నప్పటికీ, దీనిని ధ్రువీకరించే ప్రాథమికమైన వనరులు ఏమీ లేవు. లూటీ చెయ్యడం, బలవంతంగా దోచుకోవడమే ఖిల్జీ ప్రధాన లక్ష్యం. ఖిల్జీ, అయోధ్య నుంచి బెంగాల్‌కు వెళ్లే మార్గంలో, కిలా-ఇ-బిహార్‌ను సంపద గల కోట అని తప్పుగా భావించి దానిపై దాడి చేశాడు. కానీ నలందా విశ్వవిద్యాలయం ఈ మార్గంలో లేదు. వాస్తవానికి, ఇది చాలా దూరంగా ఉంది, కాబట్టి విశ్వవిద్యాలయంపై ఖిల్జీ దాడి చేశాడనడానికి ఎలాంటి కారణం లేదు.

మిలియన్ల సంఖ్యలో ఉన్న పుస్తకాలు, రాత ప్రతులు, అరుదైన సేకరణలు కలిగిన గొప్ప గ్రంథాలయానికి ఎవరు నిప్పు పెట్టారు? ఈ పని చేసింది ఖిల్జీ అని తరచుగా అతనికి ఆపాదిస్తున్నప్పటికీ, దీనిని ధ్రువీకరించే ప్రాథమికమైన వనరులు ఏమీ లేవు. లూటీ చెయ్యడం, బలవంతంగా దోచుకోవడమే ఖిల్జీ ప్రధాన లక్ష్యం. ఖిల్జీ, అయోధ్య నుంచి బెంగాల్‌కు వెళ్లే మార్గంలో, కిలా-ఇ-బిహార్‌ను సంపద గల కోట అని తప్పుగా భావించి దానిపై దాడి చేశాడు. కానీ నలందా విశ్వవిద్యాలయం ఈ మార్గంలో లేదు. వాస్తవానికి, ఇది చాలా దూరంగా ఉంది, కాబట్టి విశ్వవిద్యాలయంపై ఖిల్జీ దాడి చేశాడనడానికి ఎలాంటి కారణం లేదు.

ఆ కాలంనాటి చరిత్రకు సంబంధించిన చాలా ప్రాథమిక ఆధారాలు కూడా ఖిల్జీ, నలందా విశ్వవిద్యాలయానికి వెళ్ళినట్లు ప్రస్తావించ లేదు. మిన్హాజ్-ఈ-సిరాజ్ రచించిన తబకత్-ఆ-నాసిరి కూడా ఈ విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. భారతదేశ చరిత్రను ముఖ్యంగా బౌద్ధ మతానికి చెందిన చరిత్రను ఎంతో లోతుగా అధ్యయనం చేసిన ఇద్దరు టిబెట్ స్కాలర్లు అయిన ధర్మస్వామిన్, సుంపాలు కూడా ఖిల్జీ నలందాకు వెళ్ళాడని గానీ, దానిని తగులబెట్టాడని గానీ ఎక్కడా ప్రస్తావన చేయలేదు. టిబెట్‌కు చెందిన మరొక ప్రముఖ బౌద్ధ స్కాలర్ అయిన తారానాథ్ అంతకు ముందు అలాంటి వాస్తవాన్ని ప్రస్తావించ లేదు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అజంతా, ఎల్లోరా, సాంచీ లాంటి ఇతర ముఖ్యమైన బౌద్ధ నిర్మాణాలు కూడా "దురాక్రమణ దారుల" ఆగ్రహానికి గురికాలేదు. జాదూనాథ్ సర్కార్, ఆర్.సీ.మజుందార్ లాంటి భారతీయ చరిత్రకారులు కూడా నలందా విశ్వవిద్యాలయాన్ని ఖిల్జీ ధ్వంసం చేశాడనే విషయాన్ని ఆమోదించడం లేదు.

ప్రాచీన భారతదేశ చరిత్రపై నిపుణుడైన డీ.ఎన్.ఝా, తారానాథ్ అనే టిబెట్ కు చెందిన సన్యాసి రచించిన 'భారతదేశంలో బౌద్ధ మతం'లో సంబంధిత విభాగంలోని అద్భుతమైన సారాంశాన్ని 'రెస్పాండింగ్ టు ఎ కమ్యూనలిస్ట్' అనే తన వ్యాసంలో పేర్కొన్నాడు. "నలేంద్ర (నలందా) వద్ద కాకుత్సిద్ధ నిర్మించిన దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో యువకులైన అల్లరిచిల్లర శ్యామనులు తీర్థిక బిచ్చగాళ్ళపై మురికి నీటిని చల్లడంతో, ఆగ్రహించిన వారిలో ఒకడు జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవడానికి వెళ్ళగా, మరొకడు లోతుగా ఉన్న గోతిలో కూర్చొని 'సూర్య సాధన'లో నిమగ్నమై, ఒక యాగాన్ని నిర్వహించి, చుట్టూ బూడిదను చల్లిన ఫలితంగా అద్భుతమైన అగ్ని వచ్చింది."

'ద యాంటీక్వేరియన్ రిమెయిన్స్ ఇన్ బీహార్' లో డీ.ఆర్.పాటిల్ ఉదాహరించిన హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్, ఇది బౌద్ధులు, బ్రాహ్మణ మతవాదుల మధ్య జరిగిన గొడవను సూచిస్తుందని చెపుతుంది. బ్రాహ్మణులు సూర్య భగవానుని శాంతింపజేసి, ఒక యాగాన్ని నిర్వహించి, బలి గోతి నుండి బౌద్ధ దేవాలయాల వైపు బూడిదను విసిరారు. ఇదే నాటి గొప్ప పుస్తకాల సేకరణ దగ్ధం కావడానికి దారితీసింది.

బ్రాహ్మణ మతం పునరుద్ధరణ జరిగిన కారణంగా బౌద్ధ మతానికి వ్యతిరేకంగా దాడులు పెద్దఎత్తున పెరిగిపోతున్న కాలం అది అనే విషయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. అశోకుని కాలం తరువాత బౌద్ధ మతం భారతదేశంలో విస్తృతమైన రీతిలో వ్యాప్తి చెందినప్పుడు సమానత్వ భావనలు గణనీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. దాని ఫలితంగా బ్రాహ్మణ ఆచార వ్యవహారాలు బాగా క్షీణించడంతో బ్రాహ్మణ సమాజంలో అసంతృప్తి బాగా పెరిగిపోయింది. తరువాత అశోకుని మనవడైన బృహద్రథ్ అధికారంలో ఉన్నప్పుడు అతని సర్వసైన్యాధిపతి అయిన పుష్యామిత్ర శుంగ అతనిని హత్య చేసి, బౌద్ధులను వేధింపులకు గురి చేశాడు.

పగ, ప్రతీకారాలతో బ్రాహ్మణులే గ్రంథాలయాన్ని తగులబెట్టారనే వాస్తవాన్ని అన్ని విశ్వసనీయ వర్గాలు తెలియజేస్తున్నాయి. నలందా విధ్వంసంలోకి ఖిల్జీని లాగడం అనేది ముస్లింలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి, అదే సమయంలో ఆ కాలంలో బౌద్ధులను వేధించిన వాస్తవ గాథలను దాచి ఉంచడానికి సరిపోతుంది.

విద్య యొక్క అంతర్లీన పునాదిగా స్వేచ్ఛాయుతమైన చర్చ, తర్కంలను మనం బౌద్ధ కాలం నుంచి కాపాడవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యా సంబంధిత విషయాలలో విధేయత, అధీనత సంస్కృతిని విధించి మన యూనివర్సిటీలు ఊపిరాడకుండా ఉంటున్న సమయంలో కాపాడుకోవాలి. అలాంటి పరిస్థితుల్లో జ్ఞానాన్ని సముపార్జించడం లేదా అభివృద్ధి చేయడం సాధ్యం కాని విషయం. భారతదేశంలో బ్రాహ్మణ మతం, బౌద్ధ మతం మధ్య జరిగిన పోరాటం యొక్క విషాదకరమైన చరిత్ర నుంచి మనం దీనిని నేర్చుకోగలిగినట్లైతే, ఇది దేశంలో విద్యారంగం అభివృద్ధి చెందడానికి కీలకమైన అంశంగా ఉంటుందని చెప్పవచ్చు.

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

మూఢభక్తికి అంతం ఉండదా?

ఏమిటా వికృతం.మూఢభక్తికి అంతం ఉండదా? రాజేసిన కొలిమిమంటలకు ఎదురెళ్లే శలభాలు ఆహుతైనట్లు ఈ ప్రజాచావులకు భరతవాక్యం పలుకలేమా?

ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా పుల్‌రాయ్ వద్ద ఇటీవల జరిగిన ధార్మికసభ తొక్కిసలాటలో 121మంది అమాయకుల ప్రాణాలు చాలా తేలిగ్గా గాలిలో కలిసిపోయాయి. చనిపోయిన వారిలో 112 మంది మహిళలే.

పాలకుల వ్యవహారం షరా మామూలే. ఘోర విషాదానికి దిగ్రాంతిని ప్రకటించడం, చనిపోయిన వారికి నివాళులర్పించడం, బంధుమిత్రులకు సంతాపం తెలుపడం యధావిధిగా జరిగిపోతుంది. అలాగే నష్టపరిహారమూ ప్రకటించారు. సిట్ దర్యాప్తుకూ ఆదేశించారు.

అసలు ప్రశ్న ఏమిటంటే ఇలాంటి ప్రమాదాలు ఇకముందు జరగకుండా ఉండేందుకు తీసుకునే చర్యలేమిటి? గుణపాఠాలేమిటి? అది కదా పౌర సమాజం ఎదురు చూసేది.దానికి సరైన సమాధానం లభించడం లేదు.



కాగా, పాద దూళితో, పంపునీళ్లతో భక్తుల సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే వెర్రిమొర్రి ప్రచారానికి అంతమెక్కడ?

స్వయం ప్రకటిత దైవదూత నారాయణ్ సాకార్ హరి అలియాస్ బోలే బాబా ఈ ఘోరకలికి కేంద్రబిందువు. ఆయన అసలు పేరు సూరజ్ పాల్. ఆధ్యాత్మిక గురువుగా అవతారం ఎత్తకముందు యు.పి. పోలీసుల స్థానిక ఇంటలిజెన్స్ విభాగంలో ఓ సాధారణ కానిస్టేబుల్. ఉద్యోగంలో ఉండగానే తనకు దైవభావం ఆవహించిందని కనుకనే 1990 నుండే ఉద్యోగానికి తిలోదకాలిచ్చి పూర్తి బాబా అవతారం ఎత్తినట్లు ఆయన చెప్పుకుంటున్న స్వీయ కథనం. నిజాయితీయే ప్రశ్నార్థకం?

ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ఈ వ్యక్తి దవళవస్త్రాలతో చలువ కళ్లద్దాలతో బాబాగా మెరిసి పోవడం వెనుక ఆంతర్యం కేవలం దైవభక్తేనా? అనే అనుమానం కలుగక మానదు ఎవరికైనా. ఏం చేస్తాం? ఎవరి నమ్మకం వారిది. అని సరిపుచ్చుకోవచ్చు. మరైతే ఆ బాబా ఎందుకు పారిపోయినట్టు. ఈ ఘటనపై కఠినచర్యలు చేపడతామని యు.పి. ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ గర్జిస్తున్నారు. అలాగైతే ఎఫ్.ఐ.ఆర్‌లో బాబా పేరు ఎందుకు పెట్టలేదు. ఇందులో ఏమైనా కపట నాటకం ఉన్నదా? అనే సందేహాలు సహజంగానే వస్తున్నాయి.

యు.పి,రాజస్థాన్, ఢిల్లీ, హర్యానా తదితర ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ బాబాకు అద్భుతమైన నెట్‌వర్క్ ఉన్నట్టు వార్తలు చెప్తున్నాయి. లక్షలాది భక్తులు పోగుబడటానికి ఈ నెట్‌వర్కే కారణం. గతంలో చనిపోయిన బిడ్డల్ని కూడా బతికిస్తానని కూడా ఈ బాబా చెప్పాడట.

నాలుగేళ్ల క్రితం షాజహాన్‌పూర్‌లో ప్రసాద వితరణ వేళలో మంటలు చెలరేగి ఇలాగే తొక్కిసలాట జరిగిందట. సమయానికి అగ్నిమాపకదళాలు రావడంతో ఆ ప్రమాదం తప్పిందట. అలాగే అత్యాచార, రాసలీలల కథనాలు కూడా అప్పుడప్పుడు వెలుగు చూసాయట.

మరి ఇంత చరిత్ర ఉన్న బాబా నిర్వాకం పట్ల ఈ ఉపేక్ష ఏమిటి?

ఈ సత్సంగానికి కేవలం 80 వేల మందికే అనుమతి తీసుకుంటే రెండున్నర లక్షల మందిని ఎలా రానిచ్చారు. సరైన ప్రవేశ నిష్క్రమణ మార్గాలు లేని ఆ ఏర్పాటు లేమిటి?

నా పాదదూళి ఇంటికి తీసుకెళ్ళి రాస్తే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయనే పిచ్చి ప్రేలాపనల మాటేమిటి? ఇవన్నీ అమాయకపు భక్తుల బలహీనతలతోను, వారి జీవితాలతోను చెలగాటమాడుకోవడం కాదా? ఇవన్ని ఇప్పుడు ఉదయిస్తున్న ప్రశ్నలు. ప్రజల పట్ల రాజకీయ చిత్తశుద్ధి, శాస్త్రీయత లోపించినపుడు ఈ ప్రమాదాలు ఇలానే జరుగుతుంటాయి.

పాలకపక్షమైనా, ప్రతిపక్షమైనా లేక ఏ రాజకీయ పక్షమైనా అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. ప్రతివారు రాజ్యాంగమే శిరోధార్యం అన్నట్టు అభినయిస్తున్నారు. అభివక్తీకరిస్తున్నారు, కానీ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు పరచడంలో వెనకడుగు వేస్తున్నారు. రాజ్యాంగ ముసాయిదా పూర్తయిన సందర్భంగా 1949 నవంబరు 25 అంబేద్కర్ పార్లమెంటులో మాట్లాడుతూ 'మనం వైరుధ్యాల జీవితాల్లోకి అడుగుపెడ్తున్నాం' అని అన్నారు.

'భారతీయులు తన దేశంకంటే తన కులమతాలను అధికంగా గౌరవిస్తారా? లేక కులమతాల కంటే దేశాన్ని అధికంగా గౌరవిస్తారా? ఏమో నాకు తెలియదు. కానీ రాజకీయ పార్టీలు దేశం కంటే తమ కుల మతాలనే అధికంగా గౌరవిస్తే మన దేశ స్వాతంత్ర్యం చిక్కుల్లో పడి రెండోసారి, బహుశా ఎప్పటికీ తన స్వాతంత్ర్యాన్ని కోల్పోడం మాత్రం ఖాయం. ఈ పరిస్థితి రాకుండా మనం నిరంతరం జాగురుకతతో వ్యవహరించాలి. చివరి రక్తపు బొట్టు ధారపోసైనా సరే మనం మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలి' అని హెచ్చరించారు.

కానీ ఈ పరిణామాల వలన కుల మతాల విశ్వాసాల పట్ల అర్థం పర్థం లేని మూఢభక్తి విశ్వాసాలపట్ల ప్రధాన రాజకీయ పార్టీలు చాలా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తేటతెల్లమవుతున్నాయి. అజ్ఞాన అంధ విశ్వాసాలను పోగొట్టేందుకు ఏ మాత్రం కృషి చేయడం లేదు సరికదా స్వార్థ ప్రయోజనాల కోసం దట్టంగా వాటిని పెంచి పోషించేందుకు ప్రయత్నించడమే పెను విషాదం.

'హేతు వాదము లేనిదే నీతి జనతకు రాదురా. నీతి జనతకు రానిదే జాతి ప్రగతికి పోదురా' అన్న కవిరాజు పల్కులు ఇప్పటికే కాదు, ఎప్పటికీ మేల్కొల్పులే.

- కె.శాంతారావు, 9959745723

కౌలురైతుకి 'భరోసా' ఉందా! లేదా?


యలమంచి వంశీకృష్ణ
9908997969

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత దశాబ్దకాలం పాటు పాలించిన బీ(టీ)ఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారు. ఎందుకు? ప్రజలు మార్పు కోరుకున్నారు. కారణం, కేసీఆర్ ఒంటెద్దు పోకడలు, అప్రజాస్వామిక విధానాలు. 'కారు' బోల్తా పడిందంటే ప్రధాన కారణం రైతులు, నిరుద్యోగులు. దాంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు. అనేక అంశాలు మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ వాటిలో కొన్నింటిని అమలు చేయడంతో ప్రజలు ఆసక్తిగా ఉన్నమాట వాస్తవం. అయితే కాంగ్రెస్ గెలవడంలో రైతుల పాత్ర కీలకం. గత ప్రభుత్వం విస్మరించిన కౌలురైతుల్ని గుర్తించి వారికి భరోసా కల్పిస్తామని ప్రకటించడం. అయితే ఈ హామీ హామీగానే ఉండకూడదు.

కొత్త సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడునెలలవుతోంది. యాసంగి పంటకు పాత పద్ధతిలోనే రైతు భరోసా చెల్లించింది. కానీ పెంచి ఇస్తామన్న హామీ నెరవేర్చలేదు.ఖరీఫ్ సీజన్ వచ్చింది. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. వ్యవసాయ భూమి లేని వారు ధనిక రైతుల వద్ద కౌలుకు తీసుకుంటారు. ఇంకా కొంతమంది రైతులు తమకున్న కొద్దిపాటి భూమితో పాటు ఇతర రైతుల దగ్గర కొంత భూమి తీసుకుని సాగు చేస్తారు. ఇలా రెండు రకాలుగా కౌలు రైతులు ఉంటారు. ఒకరు భూమి ఉన్న కౌలు రైతయితే, ఇంకొకరు భూమిలేని వారు.రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా ఇందులో సుమారు 21 లక్షల మంది కౌలు రైతులు ఉంటారని అంచనా. సెంటు భూములు లేని వారు 14 లక్షలు, సొంతభూమి కొంత ఉండి కౌలుకు తీసుకుని సాగుచేసేవారు దాదాపు ఏడు లక్షల మంది రైతులు ఉన్నట్టు పలు అధ్యయనాల్లో తేలింది. ఎన్నికల ముందు కౌలు రైతు చట్టం - 2011 ప్రకారం కౌలు రైతులను గుర్తిస్తామని, వారికి అన్ని రకాల భరోసా కల్పిస్తామని అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం ఆదుకుంటుం దని ఎదురు చూస్తున్న వారికి కలవరపాటే ఎదురైంది. కాంగ్రెస్ ప్రభుత్వం నలుగురు మంత్రులతో ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి దీనిపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరింది. అయితే రైతు సంఘాలు, వ్యవసాయరంగ నిపుణులతో సబ్ కమిటీ సమావేశం ఉంటుందని తెలిపింది. మంచిదే, కానీ కౌలు రైతుల్ని ఎంపిక ఎలా చేస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చట్టం ప్రకారం చూస్తే కౌలు రైతులకు అనేక అధికారాలు సంక్రమించాయి. కానీ అసలు రైతులు కౌలుపై అధికారికంగా ఒప్పందం చేసుకుంటారా? అనే సందేహం ఇప్పుడు రైతుల్ని వేధిస్తున్నది. కౌలు రైతు కోసం అసలు భూ యజమానులు రైతుబంధు సాయాన్ని కోల్పో యేందుకు సిద్ధంగా ఉంటారా? అన్నది అసలు ప్రశ్న. దీనిపై ఉప సంఘం తమ వైఖరిని వెల్లడించాల్సి ఉంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయినా కౌలు రైతుల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉన్నట్టుగా ఉంది. కౌలు రైతుల్లో ఎక్కువ శాతం బీసీ, దళిత, గిరిజన కుటుంబాలకు చెందిన వారే. ఈ సామాజిక కోణాన్ని ప్రభుత్వం విశాల దృక్పథంతో అర్థం చేసుకోవాలి. మొత్తం పట్టాభూమిలో సగ భాగం వారే కౌలుకు చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో కౌలు రైతులకు రక్షణ కల్పించడానికి అన్ని రాష్ట్రాలు కౌలు చట్టాలు చేశాయి.అప్పటికి దేశ గ్రామీణ జనాభాలో 35శాతం కౌలు రైతులే. వారెదుర్కొన్న ప్రధాన సమస్య కౌలు కాలానికి భద్రత లేకపోవడం. కొన్ని షరతులతో కౌలుకి అనుమతించాయి.1950లో అమల్లోకి వచ్చిన కౌలు వ్యవసాయ భూముల చట్టం భూములు కౌలుకు ఇవ్వడాన్ని నిషేధించింది. మహిళలు, వికలాంగులు, సైనికులు ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే తక్కువ భూమి కలిగిన వారు మాత్రమే తమ భూములను చట్టం నిర్దేశించిన షరతులకు లోబడి కౌలుకు ఇవ్వవచ్చు. కౌలు కనీసం ఐదేండ్లకు ఇవ్వాలి. కౌలు రేటు భూమి శిస్తుకు మూడు నుంచి ఐదు రెట్లు మించకూడదు. కౌలు ఒప్పందాన్ని తహశీల్దార్ కార్యాలయంలో చేయాలి. నిర్దేశితకాలంలో కౌలుదార్లుగా ఉన్న వారిని రక్షిత కౌలుదార్లుగా గుర్తించి వారికి ఆ భూమిపై పట్టా హక్కుల్ని కల్పించింది.

తెలంగాణ, ఆంధ్రప్రాంతంలోనూ కౌలు చట్టం అమలు చేసేందుకు ప్రయత్నం జరగ్గా రక్షిత కౌలుదారి చట్టం (టేనేన్సీ అండ్ అగ్రికల్చరల్ యాక్ట్ 1950)ను పట్టాలున్న భూ యజమానులు తీవ్రంగా వ్యతిరేకించారు. అధికార పార్టీల్లో వారే ఎక్కువగా ఉండటంతో ఆ చట్టం పూర్తిస్థాయిలో అమలు రాకుండా పోయింది. అప్పటినుంచి కౌలుదార్లు తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ల్యాండ్ లైసెన్సుడు కల్టివేటర్స్ యాక్ట్ -2011 తీసుకొచ్చారు. 1950లో తెచ్చిన చట్టంలోని భూమిపై కౌలుదారులకు ఉండే హక్కులు, ఇతర కొన్ని సౌకర్యాలను ఇందులో తొలగించారు. 2011 చట్ట ప్రకారం కౌలుదారులకి గుర్తింపు కార్డులు (లోన్ ఎలిజిబులిటీ కార్డ్స్)ఇచ్చారు. ఆక ఆ కార్డు పొందిన రైతులకు నాలుగు ప్రయోజనాలు కల్పించారు. 1.పంట రుణం 2.పంటల బీమా 3. పంట నష్టపరిహారం 4.సబ్సిడీ.కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు.ఈ చట్టం ప్రకారం రెవెన్యూ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి.గ్రామ రెవెన్యూ అధికారి ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి రైతులకు గుర్తింపు కార్డులతో పాటు పంట రుణాలివ్వాలి. ఇది ఎక్కడా అమలైంది లేదు. వ్యవసాయ రుణంలో కౌలు రైతులకు అందేది కేవలం మూడు శాతం మాత్రమే. ఎటువంటి డాక్యుమెంటరీ ఆధారాలు లేని కారణంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పంట బీమాతో సహా అన్ని కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాలకు వారు అనర్హులు. పంట ఖర్చులతో పాటు అదనంగా భూమి కౌలు చెల్లించాల్సి రావటంతో వారికి పెట్టుబడి పెరుగుతున్నది. అనేక ఏండ్లుగా కౌలు రైతులకు పంట రుణాలందిస్తామని చెప్పినా ఆచరణలో అడుగు ముందుకు వేసింది లేదు. కౌలు పత్రాలుంటేనే బ్యాంకులో వాళ్లకి రుణాలిస్తామంటున్నారు. 90 శాతం మంది రైతులకు అలాంటి పత్రాలు లేవు. కౌలుదారి రుణ పరపతి ఆర్డినెన్స్ ద్వారా రుణ పరిమితి కార్డులిచ్చినా కూడా బ్యాంకులు రుణాలివ్వడం లేదు.



గత ప్రభుత్వం భూ యజమానుల గురించి తప్పితే కౌలుదారుల గురించి ఆలోచించలేదు. రైతుబంధు కేవలం భూస్వాములు, ధనిక రైతులకు మాత్రమే ఇచ్చింది. రైతు బీమా కూడా సాగు చేసే రైతులు కాకుండా భూ యజమానకులకు వర్తింపజేసింది. ఈ లెక్కన చూస్తే పొలంలో పాము కరిచి మరణించిన కౌలు రైతుకి బీమా రాదు. అదే భూమికి చెందిన భూ యజమాని ప్రమాదంలో మరణిస్తే అతనికి బీమా వర్తిస్తుంది. అందుకే ఏడాదంతా కష్టపడి వ్యవసాయం చేస్తే కౌలు రైతులకు నోటికి... చేతికి దూరం తగ్గటం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కౌలు రైతులకు కొండంత అండగా నిలబడాలి.

కొత్త ప్రభుత్వం, మంత్రి వర్గ ఉప సంఘం పైన చెప్పిన అన్ని అంశాల్ని పరిగణన లోకి తీసుకోవాలి. ఐదవ షెడ్యూల్ ఏరియాలో, 1/70 చట్టం ఉన్నచోట కౌలు రైతులకు ఏ విధంగా హక్కు పత్రాలు ఇప్పిస్తారో వివరించాలి. టేనేన్సీ యాక్ట్ 1956 ప్రకారం భూ యజమాని భూమి అమ్మితే కొనుగోలుకు కౌలు రైతులకి ప్రథమ హక్కును కల్పించింది. కౌలు కింద పన్నెండ్ల పాటు భూములు సాగుచేస్తే కౌలుదారులకు భూమిపై పూర్తి యాజమాన్య హక్కులిచ్చింది. కాబట్టి భూ యజమానులు హక్కు పత్రాలివ్వడానికి భయపడున్నారు. వీటి మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. భూ యజమానులకు ఇబ్బంది లేకుండా గుర్తింపు కార్డులివ్వాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందివ్వాలి. కౌలు రైతులు కుటుంబాలను గుర్తించి వారికి రైతు బీమా వర్తింపజేయాలి. పూర్తిస్థాయిలోని కౌలుదార్లు(ఏ మాత్రం భూమి లేని వారు), తరువాత పాక్షిక కౌలుదారులు(సొంత భూమితోపాటు కొంత కౌలు తీసుకుని చేసే రైతులు)ను కూడా పరిగణనలో తీసుకుని రైతు భరోసా ఇవ్వాలి. పంట రాయితీలు కూడా కౌలుదార్లకు అందివ్వాలి.

ప్రస్తుతం కష్టం, నష్టం అంతా కౌలురైతుకే అన్న పరిస్థితి ఉంది. ప్రత్యేక రాష్ట్రంలో కౌలు రైతుల పరిస్థితి బాగుపడుతుందని ఆశించినా వారిని పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. గత ప్రభుత్వం భూ యజమానుల గురించి తప్పితే కౌలుదారుల గురించి ఆలోచించలేదు. రైతుబంధు కేవలం భూస్వాములు, ధనిక రైతులకు మాత్రమే ఇచ్చింది. రైతు బీమా కూడా సాగు చేసే రైతులు కాకుండా భూ యజమానకులకు వర్తింపజేసింది. ఈ లెక్కన చూస్తే పొలంలో పాము కరిచి మరణించిన కౌలు రైతుకి బీమా రాదు. అదే భూమికి చెందిన భూ యజమాని ప్రమాదంలో మరణిస్తే అతనికి బీమా వర్తిస్తుంది. అందుకే ఏడాదంతా కష్టపడి వ్యవసాయం చేస్తే కౌలు రైతులకు నోటికి... చేతికి దూరం తగ్గటం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కౌలు రైతులకు కొండంత అండగా నిలబడాలి. అసలు రైతుల మాదిరిగా కౌలు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. లేదంటే కేంద్రం తీసుకొచ్చిన నల్లచట్టాల్ని తిప్పికొట్టేందుకు రైతులు ఏ విధంగా పోరాడాల్సి వచ్చిందో, అలాగే కౌలు రైతుల భరోసాకు, వారి హక్కుల సాధనకు మరో ఉద్యమాన్ని తలపెట్టక తప్పదు.

భూ బ్యాంకు ఏర్పాటు చేయాలి..పేదలకు పంచాలి

- గృహవసతి లేని పేదలందరికీ ఇండ్లివ్వాలి
- నాలుగైదేండ్లలో ప్రభుత్వ, ప్రైమరీ స్కూళ్లు కనుమరుగయ్యే ప్రమాదం :వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- రోడ్లు, ప్రాజెక్టుల్లో పేదల భూములే ఎందుకు గుంజుకోవాలి?
- వందల ఎకరాలున్నవారివి, ప్రజాప్రతినిధులవి తీసుకోవాలి : సారంపల్లి మల్లారెడ్డి



భూమిని అమ్మి పాలనంటే లోపభూయిష్టమే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఉపయోగంలో లేని భూములను గుర్తించి భూ బ్యాంకు ఏర్పాటు చేయాలనీ, అర్హతల ఆధారంగా గుంటెడు భూమి కూడా లేని పేదలకు పంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు-అమలు తీరు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ..ఎక్కడైనా భూములను అమ్మి పాలన చేస్తామంటే అంతకంటే లోపభూయిష్ట మైన పాలన మరొకటి ఉండదని విమర్శించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న కొద్దీ పేదలకు విద్య అందటం కష్టమవుతుందనీ, అది మరింత ఖరీదైపోతుందని హెచ్చరించారు. విద్యావ్యవస్థ ఇలాగే ఉంటే మరో నాలుగైదేండ్లలో రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లు ఉండవేమో అన్న ఆందోళన కలుగుతున్నదన్నారు. ఉన్నతవిద్యాసంస్థలు కూడా ప్రయివేటు వర్సిటీల గుప్పిట్లోకి వెళ్తున్న తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. చదువే సామాజిక, ఆర్థిక అంతరాలను తొలగించే ఆయుధమనీ, అలాంటి ఆయుధాన్నే లేకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఇది జరుగుతున్నదని వాపోయారు. పిల్లల మెదళ్లలోకి చదువు'కొనడం' మన స్తోమత కాదు అనే దాన్ని క్రమంగా ఈ సమాజం ఎక్కిస్తున్న తీరును వివరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలనీ, ఆ సంఘం పోరాట కార్యాచరణలో ఇది ఒక ఎజెండాగా మారాలని చెప్పారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలివ్వాలనీ, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నివాసయోగ్య ప్రాంతాల్లో భూ బ్యాంకును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ..వ్యవసాయ కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తెలంగాణలోని 52 శాతం మందికి భూమి లేదనే విషయాన్ని ఎత్తిచూపారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు గుంటెడు భూమి కూడా ఇవ్వలేదనీ, అసైన్డ్, ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయని విమర్శించారు. ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తున ఫాంహౌజ్‌లు కట్టుకున్నారనీ, దాంట్లో చాలా వరకు ప్రభుత్వ, పేదల భూములే ఉన్నాయని వివరించారు.

రోడ్లు, ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల భూములు ఎందుకు పోవడం లేదు? పేదల భూములను ఎందుకు లాక్కుంటున్నారు? అన్న ధర్మసందేహాన్ని వ్యక్తం చేశారు. మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఆక్రమించిన భూములను గుర్తించి పేదలకు పంచాలనే డిమాండ్‌తో ముందుకెళ్లాలని వ్యవసాయ కార్మిక సంఘానికి సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ..మహిళలకు ప్రతి నెలా రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్తరేషన్‌కార్డులిచ్చి మినీ సూపర్ మార్కెట్ల ద్వారా సన్నబియ్యం ఇస్తామన్న హామీలను నెరవేర్చాలని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, ఎస్సీ, ఎస్టీలకైతే అదనంగా మరో లక్ష రూపాయల హామీని నెరవేర్చాలని విన్నవించారు.

ఉపాధి హామీ పనులను 150 రోజులకు పెంచి రోజుకు రూ.400 వేతనం ఇవ్వాలనీ, పట్టణ ప్రాంతాల్లోనూ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పోడు, అసైన్డ్ భూములున్న వారికి పట్టాలివ్వాలనీ, ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీ, అసైన్డ్ భూములను తిరిగి అసైన్డ్ దారులకు అప్పగించాలని కోరారు.కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూపోరాటాలు, గుడిసెల పోరాటాల్లో పేదలపై నమోదైన కేసులను ఎత్తేయాలని కోరారు.

ప్రభు త్వ వాగ్దానాల అమలు కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలను ఉధృతం చేస్తామని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ అధ్యక్షత న జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు నారి ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జగన్, రాష్ట్ర నాయకులు అంజయ్య, గోపాల్, ఆంజనేయులు, సరోజ, లింగస్వామి, ప్రజా సంఘాల నాయకులు శ్రీరాంనాయక్ (గిరిజనసంఘం), కోటరమేశ్ (డీవైఎఫ్ఐ), వంగూరు రాములు (సీఐటీయూ), తదితరులు పాల్గొన్నారు.



ప్లీజ్ టీచర్.. మీరు వెళ్లొద్దు..

- బదిలీపై వెళ్తున్న టీచర్‌ను హత్తుకుని ఏడ్చిన విద్యార్థులు
- వారిని ఓదార్చుతూ

భావోద్వేగానికి గురైన ఉపాధ్యాయురాలు

నవతెలంగాణ-పెద్దవూర

ఓ టీచర్ విద్యార్థుల మనసు గెలుచుకున్నారు. ఆమె బదిలీపై వెళ్తుంటే బోరున ఏడ్చేశారు.. ప్లీజ్ టీచర్.. మీరు వెళ్లొద్దంటూ చుట్టేసుకున్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లాలో జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం ఇబ్రహీంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఓరువాల సరిత 12 ఏండ్లు పని చేశారు. విద్యార్థుల, గ్రామస్తుల అభిమానం పొందారు. తన సొంత డబ్బులతో విద్యార్థులకు దుస్తులు, నోట్ పుస్తకాలు, పరీక్ష సామగ్రి, పెన్నులు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహాన్నిచ్చేవారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ఉత్తమ కవయిత్రిగా పలు అవార్డులు సైతం అందుకున్నారు. సరిత విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. ఆమె శుక్రవారం బదిలీపై అనుముల మండలం కొత్తపల్లి పాఠశాలకు వెళుతుంటే.. వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విద్యార్థులందరూ ఆ టీచర్‌ను చుట్టుముట్టి "మీరు వెళ్లొద్దు టీచర్.. ఇక్కడే ఉండండి.." అంటూ కన్నీట పర్యంతమయ్యారు. వారిని ఓదార్చుతూనే టీచర్ కూడా భావోద్వేగానికి గురయ్యారు. అదే క్రమంలో మిగతా ఉపాధ్యాయులు కూడా కంటతడి పెట్టారు.



కార్మికవర్గ పోరాటాలు ఉధృతం చేయాలి

- అంగన్‌వాడీలకు జీవో 10తో తీవ్ర నష్టం
- ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- సీఎంల సమావేశంలో రాష్ట్ర విభజన హామీలపై చర్చించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ -కేసముద్రం రూరల్

కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని హరహర గార్డెన్‌లో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను నాయకులు గునిగంటి రాజన్న అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్యతో కలిసి ఎస్.వీరయ్య మాట్లాడారు. ఆశావర్కర్లకు పరీక్ష నిర్వహించాలనే నిర్ణయాన్ని మోడీ ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు పైసా ఖర్చు లేకుండా ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. గుడిసె వాసులపై అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశాల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఎన్నికల ముందు అంగన్వాడీలు సమ్మె చేసిన విషయం కాంగ్రెస్‌కు తెలిసిందేనని, ఆ సమయంలో అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌పై గత ప్రభుత్వం కొన్ని వాగ్దానాలు చేసిందన్నారు. కానీ, అదే సమయంలో ఎన్నికలు రావడంతో అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అంగన్‌వాడీల సమ్మె డిమాండ్లను పక్కనబెట్టి.. జీవో 10ని అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న వారు.. రిటైర్‌మెంట్ తర్వాత కనీస భద్రత కోరుకుంటున్నారని చెప్పారు. కానీ, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలతో చర్చించి నిర్ణయం మార్చుకోవాలని కోరారు.

గతంలో 19 జిల్లాల్లో వేలాది మంది పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. మహబూబాబాద్, హనుమకొండ, జనగామ, జగిత్యాల, చెన్నూరు ప్రాంతాల్లో వేలాది గుడిసెలను అధికారులు ధ్వంసం చేసి.. గుడిసెవాసులపై కేసులు పెట్టారని, వాటిని వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర విభజన అనంతరం పదేండ్ల తరువాత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమవుతున్నారని, విభజన హామీలపై చర్చించి అమలుకు కృషి చేయాలని కోరారు. భద్రాచలం ప్రాంతంలో గ్రామాల అభివృద్ధికి మార్గం చూపించాలన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీని కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకురావాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదెల శ్రీనివాస్, నాయకులు మార్తినేని పాపారావు, అల్వాల వీరయ్య జిల్లా నాయకులు మండ రాజన్న, కందునూరు శ్రీనివాస్, సమ్మెట యాజమాల, కుంట ఉపేందర్, గాడిపెల్లి ప్రేమ, కుర్ర మహేష్, గునుగంటి మోహన్ హరినాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తాడబోయిన శ్రీశైలం, భాగ్యమ్మ ఉన్నారు.

సీఎం ఇంటి ముట్టడికి అంగన్‌వాడీల యత్నం

- కొడంగల్ బస్టాండ్‌లో పోలీసుల అడ్డగింపు
- రోడ్డుపై బైటాయింపు గంటపాటు రాస్తారోకో
- అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో 10ని రద్దు చేయాలి : అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి



నవతెలంగాణ-కొడంగల్

అంగన్‌వాడీలకు నష్టం చేకూర్చే జీవో 10ని వెంటనే రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ అంగన్‌వాడీలు పెద్దఎత్తున కొడంగల్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి ప్రయత్నించగా.. ఉద్రిక్తతకు దారితీసింది. శుక్రవారం కొడంగల్‌లోని సీఎం ఇంటి ముట్టడికి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పిలుపునివ్వగా.. కొడంగల్ నియోజకవర్గంతో పాటు, పరిగి, వికారాబాద్, తాండూర్, నారాయణపేట ప్రాంతాల నుంచి పెద్దఎత్తున అంగన్‌వాడీలు తరలివచ్చారు. వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కొడంగల్ బస్టాండ్ నుంచి సీఎం ఇంటిని ముట్టడించేందుకు వెళుతుండగా.. పోలీసులు బస్టాండ్‌లోనే వారిని అడ్డగిం చారు. వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా అంగన్వాడీలు, సీఐటీయూ నాయకులు పోలీసులను ప్రతిఘటించి బస్టాండ్ ఎదుట రోడ్డుపై బైటాయించారు. రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో విరమించాలని పోలీసులు కోరగా.. సమస్యలు పరిష్కారమయ్యే వరకు కదిలేదిలేదని తేల్చిచెప్పారు. 'కాడ' ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి అక్కడికి వచ్చి.. "మీ సమస్య చెప్పండి.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాను.. రాస్తారోకో విరమించాలి" అని విజ్ఞప్తి చేశారు. వారు ఆయనకు వినతిపత్రం అందజేశారు. కానీ, ఆందోళన కొనసాగించడంతో పోలీసులు అంగన్‌వాడీ టీచర్లను అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా.. తోపులాట జరిగింది. ఈ క్రమంలోనే అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, సీఐటీయూ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, శ్రీనివాస్, బుగ్గప్ప, నరసమ్మను అరెస్టు చేసి బోంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తోపులాటలో జయలక్ష్మి, నర్సమ్మ తదితరులకు గాయాలయ్యాయి. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలంటూ అంగన్‌వాడీలు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు నష్టం కలిగించే జీఓ నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.2 లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష పెంచుతూ కొత్త జీఓను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్‌కు రూ.2లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష చెల్లించాలని, వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలన్నారు.

రాష్ట్రంలో 65 ఏండ్లు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పని చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారంతోపాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్‌లో అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. దాంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్స్‌కు పెన్షన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగుల స్థితిగతులు, గతంలో జరిగిన సమ్మె, ఆ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, హామీల్లో ఒకటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి వివరంగా ప్రభుత్వం, మంత్రి, ఐసీడీఎస్ రాష్ట్ర అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లామని చెప్పారు. అయినా ఒక్క అంశాన్నీ పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎన్.కురుమూర్తి, నాయకులు మంజుల, నిర్మల, కమల, స్వరూప పాల్గొన్నారు.



రిజర్వు ఫారెస్ట్‌లో పర్యటించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

వనమహోత్సవంలో మొక్కలు

నవతెలంగాణ-అచ్చంపేట

స్టడీ టూర్‌లో భాగంగా అచ్చంపేట టైగర్ రిజర్వు ఫారెస్ట్‌లో శుక్రవారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు పర్యటించారు. శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగాపూర్‌లో నిరంజన్ షావలి దర్గాను సందర్శించారు. మన్ననూరు చింతల చెరువులో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. మొక్కలు నాటడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా వన మహోత్సవం నిర్వహిస్తున్నట్టు, జిల్లాలో 40 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యం పెట్టుకున్నట్టు మంత్రులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వాకిటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, శంకర్ మధుసూదన్ రెడ్డి, మెగా రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోళికెరి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రసవం పురుడు పోసిన మహిళా కండక్టర్

- ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ
- అభినందించిన టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్



నవతెలంగాణ - ధూల్ పేట్

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. బస్సులో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆ మహిళను గమనించిన కండక్టర్ మహిళా ప్రయాణికుల సహాయంతో పురుడు పోసి మానవత్వం చాటుకున్నారు.

వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్ వద్ద ఎక్కింది. బహదూర్‌పూరా వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సహాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం మెరుగైన వైద్యం కోసం అదే బస్సులో సమీపంలోని పేట్లబుర్జ్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలి పారు. బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటుకున్న కండక్టర్ సరోజతో పాటు మహిళా ప్రయాణికులకు టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అభినం దనలు తెలిపారు. సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నా రని చెప్పారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు సేవా స్ఫూర్తిని ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం ప్రశంసనీయమని అన్నారు.

నిరుద్యోగులపై ప్రభుత్వ నియంతృత్వం : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యార్థుల శాంతియుత నిరసనపై ప్రభుత్వం నియంతృత్వంతో వ్యవహరించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ఒక ప్రకటలో విమర్శించారు. విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను, నిరుద్యోగులను, యువకులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఉద్యోగాల భర్తీ, గ్రూప్స్ నోటిఫికేషన్లలోని సమస్యలు, జాబ్ క్యాలెండర్ వంటి అంశాల పైన టీజీపీఎస్సీ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపి, ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియ జేయాలనుకున్న విద్యార్థి నాయకుల ను అరెస్టు చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ చెప్పిన జాబ్ క్యాలెండర్ తేదీల గడువు అయిపోయిందనీ, వెంటనే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు చేస్తున్న అన్ని నిరసన కార్యక్రమాలకు భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులు నిరుద్యోగులు విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పదేండ్లపాటు ఉద్యోగాలిస్తే

- నిరుద్యోగ సమస్య ఇంతగా ఉండేదికాదు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ సర్కారు పదేండ్లపాటు ఉద్యోగాలిస్తే...ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఇంతగా ఉండేది కాదని కాంగ్రెస్ నేత సతీష్ మాదిగ అభిప్రాయపడ్డారు. అప్పుడేమో నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా ఇప్పుడేమో ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆ పార్టీ నేత గజ్జెల కాంతంతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. నిరుద్యోగులంతా బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ఉందని వివరించారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాటలు నమ్మి 1200 మంది విద్యార్థులు తమ విలువైన ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేస్తుందని చెప్పారు.

పక్కాగా డీఎస్సీ రాతపరీక్షలు

- 18 నుంచి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహణ : పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మెగా డీఎస్సీ రాతపరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుంచి వచ్చేనెల ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో రాతపరీక్షలను నిర్వహిస్తామని అన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. మెగా డీఎస్సీకి 2,79,966 దరఖాస్తులొచ్చాయి. డీఎస్సీ రాతపరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు, విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పరీక్షలను వాయిదా వేయడం వల్ల వచ్చే ఇబ్బందులు, ఆ తర్వాత ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్షల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

నేడు దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడో విడతకు సంబంధించి శనివారం సీట్ల కేటాయింపు ఉంటుంది. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూడో విడతకు 80,312 మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని తెలిపారు. మొదటి, రెండు విడతల్లో కలిపి 93,214 మంది విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టు చేశారని వివరించారు.

బొమ్మ తిరగబడుతోంది

సీఎల్పీలో బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా పావులు

- దశలవారీగా కారు దిగనున్న ఎమ్మెల్యేలు
- బడ్జెట్ సమావేశాల లోపే ప్రక్రియ పూర్తి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కాంగ్రెస్‌ను ఏ విధంగా దెబ్బకొట్టిందో, అలాంటి దెబ్బే ఇప్పుడు కాంగ్రెస్ కొట్టాలని ప్రయత్నిస్తోంది. కేసీఆర్ కండ్ల ముందటే కాంగ్రెస్ 'సీన్ రీ కన్‌స్ట్రక్షన్' చేయబోతున్నది. బీఆర్ఎస్ఎల్పీని సీఎల్పీలో విలీనం చేసే దిశగా పావులు కదుపుతున్నది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు దశలవారీగా కారు దిగి హస్తం గూటికి చేరుకునేలా వ్యూహరచన చేసింది. అందుకనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పావులు కదుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై 39 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ), కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), సంజయ్‌కుమార్ (జగిత్యాల), కాలే యాదయ్య (వికారాబాద్) ఇప్పటికే హస్తం గూటికి చేరారు. ఇంకా 33 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీలో కొనసాగుతున్నారు. వారిలో మెజార్టీ సభ్యులను దశలవారీగా చేర్చుకునేలా కాంగ్రెస్ ప్రయత్ని స్తున్నది. ఈ ప్రక్రియను అసెంబ్లీ బడ్జెట్ సమావే శాలలోపే పూర్తి చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఈ లెక్క ప్రకారం 23 మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరుకుంటే, ఇంకా పది మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఆ పార్టీలో మిగిలిపోతారు. దీంతో బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదా కోల్పోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలను గెలుచు కుంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ...అప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరిం చారు. కానీ లీడర్ ఆఫ్ ది హౌస్ కేసీఆర్ అయన్ను ఆ పదవిలో ఎంతో కాలం ఉండనీయ లేదు. 12 మంది ఎమ్మెల్యేలు గంపగుత్తగా బీఆర్ఎస్ఎల్పీలో విలీనమయ్యేలా పావులు కదిపి సక్సెస్ అయ్యారు. ఈ వ్యవహారం వెనుక కేసీఆర్‌పై అప్పట్లో అనేక విమర్శలొచ్చాయి. దళితుడు ప్రతిపక్ష నేతగా ఉండటం ఇష్టం లేని కేసీఆర్ సీఎల్పీని చీల్చారనే ఆరోపణలూ ఉన్నాయి. ఆ తర్వాత కాంగ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఎనిమిది సభ్యులున్న ఎంఐఎంకు ప్రతిపక్ష హోదాను కల్పించారు. అప్పుడు గులాబీ దళపతి వ్యవహ రించిన తీరే ఇప్పుడు ఆయన మెడకు చుట్టుకుంటు న్నది. హస్తం పార్టీ అధికారం లోకి వచ్చాక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వలసలు ప్రారంభమ య్యాయి. అసెంబ్లీలో 12 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే ప్రతిపక్ష హోదా లభిస్తుంది. దశల వారీ చేరికల తో 39 ఎమ్మెల్యేల సంఖ్య పదికి తగ్గిపోయే ప్రమాదం బీఆర్ఎస్‌కు ముంచుకొస్తు న్నది. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఉన్నారు. తొలి శాసనసభ సమావేశాలకు ప్రతిపక్ష నేత హాజరు కాకుండానే ముగిశాయి. ఆ తర్వాత ఆయన ఒంటరిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. బడ్జెట్ సమావేశాల నాటికి ఆయనకు ప్రతిపక్ష నేత హోదా అయినా మిగులుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది.

నేటినుంచి ధ్రువపత్రాల పరిశీలన

- ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో 79,022 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరానికిగాను 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో శనివారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కానుంది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 12 వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. రెండో రోజు 22,348 మంది అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 79,022 మంది అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించారని వివరించారు. ఈనెల 13 వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల ఎనిమిది నుంచి 15 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. అదేనెల 19న తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. అభ్యర్థులు ఇతర వివరాల కోసం www.://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి సేవలను ప్రారంభించాలి

కేంద్ర కమ్యూనికేషన్ మంత్రికి తపన్‌సేన్ లేఖ

న్యూఢిల్లీ : దేశంలోనే రెండు ప్రధాన టెలికం సర్వీస్ ప్రొవైడర్లు అయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ఇటీవల టారిఫ్‌లు పెంచిన నేపథ్యంలో బిఎస్ఎన్ఎల్ తక్షణమే 4జి, 5జి సేవలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఒక లేఖ రాశారు. రిలయన్స్ జియో తన టారిఫ్‌ను 12 శాతం నుండి 25శాతానికి పెంచగా, ఎయిర్‌టెల్ 11 నుండి 21శాతానికి పెంచింది. ఈ పెరిగిన ధరలతో సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు పడతారని, కంపెనీలు మాత్రం అదనంగా రూ.20వేల కోట్ల లాభాలను పొందేలా టారిఫ్‌లను పెంచాయని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ జియో రూ.20607కోట్లు, ఎయిర్‌టెల్ రూ.7467 కోట్లు నికర లాభాలను ఆర్జించాయని చెప్పారు. ఒక్కో వినియోగదారుడి నుండి సగటు రెవిన్యూ పెంచుకునేందుకు తమ ఈ చర్య ఉద్దేశించబడిందని ఆ కంపెనీలు పేర్కొన్నాయి. కానీ ఇది ప్రజలను తప్పుదారి పట్టించే చర్య అని తపన్‌సేన్ ఆ లేఖలో పేర్కొన్నారు. సామాన్యులను తీవ్రంగా దెబ్బ తీసే ఈ టారిఫ్ పెంపులు ఎంతమాత్రమూ సమర్థనీయం కాదని, తక్షణమే వాటిని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ప్రభుత్వ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్‌కు సమాన అవకాశాలను ప్రభుత్వం కల్పించకుండా వివక్షతో వ్యవహరిస్తోందని ఆ లేఖలో తపన్‌సేన్ పేర్కొన్నారు. ప్రస్తుతమున్న 3జికి పూర్తి స్థాయిలో 4జి సేవలందించేలా సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ జరగడం లేదని అన్నారు. అలాగే 5జిని కూడా తీసుకురావడం లేదన్నారు. అంతర్జాతీయ విక్రేతల నుండి 4జి పరికరాలను సమీకరించుకునేందుకు బిఎస్ఎన్ఎల్‌ను అనుమతించడం లేదన్నారు. దీనివల్ల బిఎస్ఎన్ఎల్‌కు 4జి, 5జి అందుబాటులో లేవన్నారు. వినియోగదారులకు ఈ సేవలు అందించలేకపోతోంద న్నారు. ఫలితంగా ప్రైవేటు ఆపరేటర్లతో పోటీలు పడలేక, వారి ఏకపక్ష టారిఫ్ పెంపును అడ్డుకోలేకపోతోందన్నారు. దీనివల్ల వినియోగ దారులకు బిఎస్ఎన్ఎల్ అధిక వేగంతో కూడిన సేవలను అందిచలేకపోతోందన్నారు. ఫలితంగా పెద్ద సంఖ్యలో వినియోగదారులను బిఎస్ఎన్ఎల్ కోల్పోతోందన్నారు. వీరందరూ జియో, ఎయిర్‌టెల్‌లకు మారిపోతున్నారని తపన్‌సేన్ ఆ లేఖలోపేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలోనే బిఎస్ఎన్ఎల్ కోటీ 80క్షల మంది వినియోగదారులను కోల్పోయిందన్నారు. ఈ పరిస్థితుల్లో తదుపరి జాప్యం లేకుండా బిఎస్ఎన్ఎల్ 4జిని ప్రారంభించాలని ఆయన కోరారు. అలాగే 4జిని 5జికి ఆధునీకరించాలని కూడా కోరారు. దీనివల్ల ఈ దేశంలోని సామాన్యుల ప్రయోజనాలను లాభార్జనే ధ్యేయంగా గల ప్రైవేట్ టెలికం కంపెనీల నుండి కాపాడినట్లవు తుందన్నారు. త్వరలోనే దీనిపై సానుకూలంగా స్పందిం చగలరని ఆశిస్తున్నట్లు ఆ లేఖలో తపన్‌సేన్ పేర్కొన్నారు.



పార్థీ గ్యాంగ్‌పై పోలీసుల పంజా

- కొంత కాలంగా దోపిడీలకు పాల్పడుతున్న ముఠా
- ఛేజ్ చేసి పట్టుకున్న పోలీసులు
- నల్లగొండకు తరలింపు
- పట్టుకునే క్రమంలో కత్తులతో దాడికి దుండగుల యత్నం
- గాల్లోకి పోలీసుల కాల్పులు



నవతెలంగాణ - పెద్ద అంబర్‌పేట్
కొంతకాలంగా దోపిడీలకు పాల్పడుతున్న పార్థీ గ్యాంగ్‌పై పోలీసులు పంజా విసిరారు. ప్రజలను భయభ్రాం తులకు గురిచేస్తూ పోలీసులకు సవాలు విసురుతూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఆ గ్యాంగ్‌లోని నలుగు రిని నల్లగొండ, రాచకొండ పోలీసులు కలిసి ఎట్టకేలకు పట్టుకు న్నారు. వారిని పట్టుకునే క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటన హైదరా బాద్ పెద్ద అంబర్‌పేట పరిసరాలలో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని రోజులుగా జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దాంతో నల్లగొండ జిల్లా పోలీసులు అప్రమత్తమై నిఘా పెట్టారు. ఆ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నాలుగు స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్, పెద్ద అంబర్‌పేట, ఔటర్ రింగ్ రోడ్, టోల్ ప్లాజా వద్ద పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో పార్థీ గ్యాంగ్‌ను గుర్తించిన పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. దాంతో దొంగల ముఠా పారిపోతుండగా పోలీసులు వెంబడించారు.

దొంగలు రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. పెద్ద అంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్దకు గ్యాంగ్ సభ్యులు రాగానే రాచకొండ, నల్లగొండ పోలీసులు వారిని పట్టుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో దుండగులు కత్తులతో ఎదురుదాడి చేశారు. దాంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. గ్యాంగ్‌లోని కొంతమంది పరారు కాగా.. నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రత్యేక పోలీసు వాహనంలో నల్లగొండకు తరలించారు. తప్పించుకున్న ముఠా సభ్యుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

నేడు, రేపు మలయాళీల జాతీయ సమ్మేళనం

- కేరళం మంత్రి వాసవన్ హాజరు
- తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహణ
- భారీగా సన్నాహాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్
మలయాళీల జాతీయ సమ్మేళనం శని, ఆదివారాల్లో తెలంగాణలో జరగనుంది. తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీగా సన్నాహాలు చేస్తున్నారు. 17వ జాతీయ సమ్మేళనానికి కేరళం రాష్ట్ర మంత్రి వాసవన్‌తోపాటు ఆలిండియా మలయాళీల అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గోకులం గోపాలన్ వస్తున్నారు. వందలాది మంది హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని నగరంలోని శ్రీనగర్‌లో ఉన్న సత్యసాయి నిగమానిగంలో నిర్వహించనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ శాఖలు సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమం సందర్భంగా బహిరంగసభ సైతం ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న మళయాళీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. శనివారం చిన్న మధ్య తరహా పరిశ్రమల ఎంటర్‌ప్రైజెస్(ఎంఎస్ఎంఈ) నగరంలోని యూసుఫ్‌గూడలో మొదటి కార్యక్రమం చేపట్టనున్నారు. ఈనెల ఏడున ఆలిండియా మళయాళీల జాతీయ కమిటీని సైతం ఎన్నుకోనున్నారు. ఇదిలావుండగా ఏడున జరిగిన బహిరంగసభలో నిరుపమ్ క్రియేషన్స్ సంస్థ మ్యూజికల్ నైట్ నిర్వహించనుంది.

జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-హైదరాబాద్
రాష్ట్రంలో గత కొద్ది కాలం క్రితం మరణించిన 34 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్టు మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతేగాక ఐదేండ్ల పాటు ప్రతి కుటుంబానికి నెలకు రూ.3000 పెన్షన్, ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు చదివే ఇద్దరు పిల్లలకు నెలకు రూ. 2000 ట్యూషన్ ఫీజు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మంజూరు చేసినట్టు చెప్పారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న, ప్రమాదానికి గురై భరిని కోల్పోయిన జర్నలిస్టులు, ఇతర వ్యాధులకు గురైన వారికి తీవ్రతను బట్టి రూ. లక్ష చొప్పున, ఇద్దరికి రూ. 50 వేల చొప్పున మొత్తం ఐదుగురికి ఆర్థిక సాయం అందజేసినట్టు తెలియజేశారు. శుక్రవారం జరిగిన జర్నలిస్టుల సంక్షేమ నిధి సమావేశంలో సమాచార పౌర సంబంధాల కమిషనర్ పక్షాన జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ పీసీ వెంకటేశం, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో దారుణం

- అడగకుండా నీళ్లుతాగాడని ఓ వ్యక్తిని కొట్టి చంపిన హోటల్ సిబ్బంది



నవతెలంగాణ- మియాపూర్
రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో దారుణం జరిగింది. శుక్రవారం ఓ హోటల్‌లో అడగకుండా నీళ్లు తాగాడని ఓ వ్యక్తిని సిబ్బంది కొట్టి చంపారు. సీఐ రామలింగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా టెక్మాల్ మండలం బోడ గట్టుకు చెందిన చాకలి సాయిలు(30), మీనా దంపతులు బీరంగూడలో ఉంటున్నారు. మియాపూర్‌లో ఇసుక లారీలను అన్ లోడ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం కూడా ఇసుక ఖాళీ చేయడానికి వచ్చిన సాయిలు.. పక్కనే ఉన్న హోటల్‌లో నీరు తాగేందుకు వెళ్లాడు. అడగకుండా నీరు తాగాడని సాయిలుతో హోటల్ సిబ్బంది ఘర్షణకు దిగారు. ఆగ్రహంతో వారంతా సాయిలుపై దాడి చేశారు. గొంతుకు టవల్ బిగించడంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు డయల్ 100కు ఫోన్ చేయగా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

నేనూ, మా అమ్మా పార్టీ మారే ప్రసక్తే లేదు

- రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అక్రమ పొత్తు : పటోళ్ల కార్తీక్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
'నేనూ, మా అమ్మ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారే ప్రసక్తే లేదు' అని బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో చిత్రవిచిత్రాలు జరుగుతున్నాయనీ, బీజేపీ, కాంగ్రెస్ మధ్య అక్రమ పొత్తు కొనసాగుతున్నదని విమర్శించారు. ఆ రెండు పార్టీలూ కలిసి తెలంగాణ సంపదను అమ్మేస్తున్నాయనీ, సింగరేణి గనులను వేలం వేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వేసిన విద్యుత్ కమిషన్‌ను బీజేపీ సపోర్టు చేస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై గెలిచిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఖమ్మం తెలుగుదేశం కార్యాలయంలో సంబురాలు చేసుకోవడమేంటని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని చెప్పడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ కలిసి పనిచేయాలని రాహుల్‌గాంధీ సూచించినట్టుందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కవచం లాంటి పార్టీ బీఆర్ఎస్ అనీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడుతున్నదని చెప్పారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామంటున్న రాహుల్‌గాంధీకి అందులోని పదో షెడ్యూల్ ప్రకారం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించొద్దని తెలియదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టడం ఖాయమన్నారు.

భూకబ్జాతో బీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

- ఆ స్థలాన్ని కేటాయించలేదు.. తప్పనిసరిగా దాన్ని కూలగొడతాం
- ఎలాంటి అనుమతుల్లేవు : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
హన్మకొండ బాలసముద్రంలో అక్రమంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని కచ్చితంగా కూలగొడతామని, ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ భవనం ఇటుక తీస్తే గాంధీ భవన్ కూలుస్తామని కారు కూతలు కూసిన వారు.. మొనగాళ్లయితే గాంధీ భవన్‌ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. నర్సంపేటలో ఏం చేయలేని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ఏం చేస్తారని, ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. తాను వాళ్లలా గాలి మాటలు మాట్లాడటం లేదని, అన్ని ఆధారాలూ ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్‌కు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్‌క్లబ్ వెనకాల ఉన్న స్థలం ఇస్తే వారు మార్పు కోసం లెటర్ పెట్టారని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు మాత్రమే స్థలం కేటాయించుకుందని, హన్మకొండలో ప్రెస్‌క్లబ్ వెనకాల ప్రభుత్వం కేటాయిస్తే అక్కడ వాస్తు లేదని ప్రారంభోత్సవానికి ఒకరోజు ముందే వదిలేశారని తెలిపారు. క్యాంప్ ఆఫీసు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఆ భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యాల యాన్ని నిర్మించారని చెప్పారు. ఇప్పటి వరకు ఆ కార్యాలయ భవనానికి ఎలాంటి అనుమతీ లేదని, విద్యుత్ బిల్లు, ఇంటి నెంబర్ ఏదీ లేదని వివరించారు. జీడబ్ల్యూఎంసీ అధికారులు కార్యాలయానికి నోటీసులు జారీ చేస్తే ఎందుకు అనుమతి పత్రాలు చూపడం లేదని ప్రశ్నించారు.

ఈ సమా వేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ ఉద్యమకారులు రహీమున్నీసా బేగం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, బంక సరళ, పల్లకొండ సతీష్, గుంటి స్వప్న ఉన్నారు.

గురుకుల హాస్టల్లో దారుణం

టెన్త్ విద్యార్థులపై ఇంటర్ విద్యార్థుల దాడి

- అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కు పరిగెత్తిన విద్యార్థులు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నైట్ స్టే అధికారి, వాచ్‌మెన్‌కు మెమోలు



నవతెలంగాణ-చేర్యాల
సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్లో ఘర్షణ జరిగింది. అర్ధరాత్రి అల్లరి చేస్తున్నారనే నేపంతో పదో తరగతి విద్యార్థులపై ఇంటర్ విద్యార్థులు విచక్షణారహితంగా దాడి చేశారు. దాంతో బాధిత విద్యార్థులు అదే రాత్రి పోలీసు స్టేషన్‌కు పరిగెత్తారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం అర్ధరాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులు రాత్రి తరగతి గదిలో చదువుకుంటున్నారు. అయితే, అదే హాస్టల్లో ఉంటున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కొందరు.. టెన్త్ విద్యార్థులను అల్లరి చేస్తున్నారనే నెపంతో బెల్టులు, కర్రలతో విచక్షణా రహితంగా కొట్టారు. ఆ దెబ్బలకు తట్టుకోలేక వారు ప్రహరీ గోడ దూకి పరుగెత్తుకుంటూ సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు.



బాధ్యులపై శాఖాపరమైన చర్యలు ప్రిన్సిపాల్ బి.అశోక్ బాబు
పదో తరగతి విద్యార్థులపై దాడి జరిగింది వాస్తవమేనని ప్రిన్సిపాల్ అశోక్‌బాబు అన్నారు. కొందరు విద్యార్థులు గాయపడ్డారని తెలిపారు. దాడి చేసిన ఇంటర్ విద్యార్థులపై చర్యలు తీసుకుంటామని, వారిని కళాశాల నుంచి బయటికి లేదా వేరే కళాశాలకు పంపించడానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తున్నట్టు చెప్పారు. విధుల్లో ఉండి నిర్లక్ష్యం వహించిన నైట్ స్టే అధికారి పాము కృష్ణమూర్తి, వాచ్‌మెన్ లక్ష్మణ్‌కు మెమో జారీ చేస్తున్నట్టు తెలిపారు.

పాఠశాలను సందర్శించిన ఆర్సీఓ
రివిజినల్ కోఆర్డినేటర్ నిర్మల పాఠశాల, హాస్టల్‌ను సందర్శించి ఇరువురు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఘటనపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

ఆ నలుగురు డాక్టర్లపై చర్యలు తీసుకోండి

- డాక్టర్ శేఖర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
తనపై దాడి చేసిన డాక్టర్లు పల్లం ప్రవీణ్, బొంగు రమేశ్, రాథోడ్, వినోద్ కుమార్‌లపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ శేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర వైద్యవిద్య సంచాలకుల కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సాధారణ బదిలీలపై ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలు చేయాలని డీఎంఈకి వినతిపత్రం ఇచ్చేందుకు తాను వచ్చినట్టు తెలిపారు. ఆ జీవో అమలు చేస్తే హైదరాబాద్‌లో పని చేస్తున్న వైద్యులు, ఇతర జిల్లాలకు, ఇతర జిల్లాల వైద్యులు హైదరాబాద్‌కు 40 శాతం బదిలీ అవుతారని తెలిపారు. ఈ బదిలీలను అడ్డుకునేందుకు ఆ నలుగురు డాక్టర్లు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తనను డీఎంఈకి వినతిపత్రం ఇవ్వకుండా అడ్డుకుని దాడి చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ముసుగులో ఎన్నో ఏండ్లుగా హైదరాబాద్ నగరంలో వారు తిష్ట వేశారని చెప్పారు. వాటిపై ప్రశ్నించినందుకే తనపై దాడి చేశారని చెప్పారు. వారిపై చర్యలు తీసుకునేంత వరకు డీఎంఈ కార్యాలయం ముందే బైఠాయిస్తానని హెచ్చరించారు.

డాక్టర్ శేఖర్ మానసిక రోగిలా ప్రవర్తించారు
బదిలీలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయాలని తాము డీఎంఈని కోరినట్టు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ బొంగు రమేష్ తదితరులు తెలిపారు. తాము డీఎంఈతో సమావేశమయ్యేందుకు వెళ్లగా, శేఖర్ తమను అనవసరంగా అడ్డగించి వాగ్వాదానికి దిగారని తెలిపారు.

దీంతో తోపులాట జరిగిందని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో తమపై అనవసరం, వైట్ పెట్రోల్ పోసి తగలబెట్టాలంటూ ఒక మానసిక రోగిలా ప్రవర్తించారని చెప్పారు. తోటి వైద్యుడే అని సహిస్తే, నేడు డీఎంఈ కార్యాలయం వద్ద గొడవకు దిగారని చెప్పారు. అతనితో రోగులకు కూడా ఇబ్బందేననీ, వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఇంకా ప్రజలను మభ్యపెట్టడమేనా?

- కేసీఆర్‌కు మధుయాష్కీగౌడ్ చురక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటమిపై ఆత్మ విమర్శ చేసుకోకుండా కేసీఆర్ ఇంకా ప్రజలను మభ్యపెడుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్ విమర్శించారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలోనే బీఆర్ఎస్‌కు దిక్కులేదు. ఇక మహారాష్ట్రతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ పార్టీని నడిపిస్తానంటూ చెప్పిన కేసీఆర్ బోల్తాపడ్డారు' అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఇతర రాష్ట్రాల ప్రజలు బాధపడుతున్నారంటూ కేసీఆర్ వ్యాఖ్యానించడాన్ని ఆయన తోసిపుచ్చారు. పదేండ్లపాటు అధికార మదంతో ప్రజలను విస్మరించారని పేర్కొన్నారు. ఏనాడూ సామాన్యుల సమస్యలను వినలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు బాధపడుతున్నారంటూ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని తెలిపారు.

ముస్సిపల్ ఫ్లోర్ లీడర్ గోవర్ధన్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం

- నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి
- కుటుంబానికి అండగా ఉంటానని భరోసా



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
గుండెపోటుతో మృతి చెందిన కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్‌రెడ్డి(50) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే శుక్రవారం ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గం కోస్గికి వచ్చారు. గోవర్ధన్ మృతదేహంపై పుష్పగుచ్ఛాలు పెట్టి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో మృతుని తల్లి, భార్య సరిత రేవంత్ రెడ్డి కాళ్లపై పడి బోరున ఏడ్చారు. వారిని ఓదార్చిన సీఎం.. 'మీకు ఏ ఆపద వచ్చినా.. నేను సహాయ సహకారాలు అందిస్తాను. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాను" అని భరోసా కల్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కొడంగల్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, ఎస్పీ యోగేష్ గౌతమ్, కలెక్టర్ మహుంక్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలుచేయాలి

- దాడులను అరికట్టాలి : జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్‌కు డీబీఎఫ్ విన్నపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
తెలంగాణ రాష్ట్రంలో దళితులపై నిరంతరం జరుగుతున్న దాడులను ఆరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రంకు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులో జాతీయ ఎస్సీ కమిషన్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టం అమలు పై నిర్వహించిన బహిరంగ విచారణలో పాల్గొన్న కమిషన్ సభ్యులు రామచంద్రంకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం దళితులపై దాడులు కొనసాగుతున్నాయని తెలిపారు. వాటిని నివారిం చటంలో, నిందితులపై చర్యలు తీసుకొవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదయిన ఏడు రోజుల్లో బాధితులకు అందాల్సిన తక్షణ సహయం అందించడం లేదనీ, మొదటి విడత నష్టపరిహారం కొసమే సంవత్సరంకు పైగా ఎదురుచూడాల్సివస్తున్నదని తెలిపారు. చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయాల్సిన హైపవర్ కమిటిని ఏర్పాటు చేసి, ప్రతి ఆరు నెల్లకొసారి సమీక్ష చెసి, దళితులపై దాడులను ఆరికట్టాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీల అరెస్టును ఖండిస్తున్నాం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రెండు లక్షల రూపాయలు, హెల్పర్లకు లక్ష రూపాయలవ్వాలనీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద నిరసనకు ప్రయత్నించిన అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండించింది.

అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. శుక్రవారం ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. కొడంగల్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లపైనా, హెల్పర్లపైనా పోలీసులు దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. పోలీసుల అత్యుత్సాహంతో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పి.జయలక్ష్మి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నర్సమ్మతో పలువురు టీచర్లు, హెల్పర్లు, సీఐటీయూ నాయకులకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అతి తక్కువ డబ్బులిచ్చి 65 ఏండ్లు దాటిన అంగన్‌వాడీ టీచర్లను, హెల్పర్లను పంపాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రెండు వారాల్లో కూలిన 12 వంతెనలు

- 15 మంది ఇంజనీర్లపై సస్పెన్షన్ వేటు

పాట్నా : బీహార్‌లో రెండు వారాల్లో 12 బ్రిడ్జిలు కూలిపోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలతో అప్రమత్తమైన ప్రభుత్వం శుక్రవారం ఏకంగా 15 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసింది. కూలిన బ్రిడ్జిల స్థానంలో నూతన వంతెనల పునర్నిర్మాణానికి నితీశ్ కుమార్ నేతత్వంలోని బీహార్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దోషులుగా తేలిన కాంట్రాక్టర్ల నుంచి పునర్నిర్మాణ ఖర్చును రాబట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఫ్లయింగ్ స్క్వాడ్స్ తమ నివేదికలను సమర్పించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది. బ్రిడ్జిలు కూలిన ఘటనల వెనుక ప్రధానంగా అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం ముఖ్య కారణాలని నివేదిక స్పష్టం చేసింది. ఇంజనీర్లు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, కాంట్రాక్టర్లపై పర్యవేక్షణ కొరవడటం ఫలితంగా ఈ ఘటనలు చోటుచేసుకున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ అదనపు



ప్రధాన కార్యదర్శి చైతన్య ప్రసాద్ ఆరోపించారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఇదేనా..?
బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉందని చెబుతున్నారని కానీ గత 20 రోజులుగా రాష్ట్రంలో డజనుకు పైగా వంతెనలు కుప్పకూలాయని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఎద్దేవా చేశారు. ఆర్జేడీ వ్యవస్థాపక దినం సందర్భంగా తేజస్వి మీడియాతో మాట్లాడారు. పలు రైలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.

బిహార్‌లో విచ్చలవిడిగా నేరాలు పెచ్చుమీరాయని అన్నారు. పేపర్ లీక్ ఘటనలూ వెలుగుచూశాయని తేజస్వి యాదవ్ చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుంచి ఏ ఒక్కరూ ఈ విషయాలపై మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఈ అంశాల గురించి మాట్లాడితే తేజస్వినే ఇదంతా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



మైనార్టీ కమిషన్ చైర్మెన్ ఒబాదుల్లా కోత్వల్‌నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలిశేని రామ్మోహన్ రావు, ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ అబ్దుల్, మహమ్మద్ అలీ, ఫయాజ్, షఫీ, తదితరులు నవతెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం | జూలై 06, 2024 | www.navatelangana.com

విభజన హామీలపై సీఎంలు చర్చించాలనుకోవడం హర్షనీయం

● అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

విభజన హామీలపై ఇరు రాష్ట్రాల సీఎంలు కలిసి చర్చించాలనుకోవడం హర్షనీయమని అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మీరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై పత్రికా ప్రకటన ద్వారా స్పందించారు. గడచిన దశాబ్ద కాలంలో రాజకీయ పార్టీల పాలకుల వ్యక్తిగత బేషజాలు ప్రతిష్టల వల్ల విభజన చట్టంలోని పరిష్కరించుకోవాల్సిన హామీలు, అప్పుల విషయంలో చర్చించుకోవాల్సిన హామీలు తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత లోపించడం వలన కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. తద్వారా రెండు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. ప్రస్తుతం దేశ రాష్ట్రాల మారిన రాజకీయాల కారణంగా సమస్యలపై తెలుగు రాష్ట్రాల సీఎంలు ముఖాముఖిగా కూర్చొని చర్చించు కొని సమస్యల పరిష్కారానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.

పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు



నవతెలంగాణ-అంబర్‌పేట

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తూ ప్రజావ్యతిరేకత పరిపాలన చేస్తుందని ఆ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, నిరంతర కృషి చేయాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని నూతనంగా సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాన్ని నగర కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవ చేయడానికి ప్రజాసంఘాల నాయకులకు సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాలు ఉపయోగపడతాయని ఎల్లప్పు డూ పేదల సంక్షేమానికి కార్మికుల పక్షాన సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుం దని ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చినా సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయం వద్దకు ఎప్పుడైనా రావొచ్చు అని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు మహేందర్, జోన్ కమిటీ సభ్యులు రాములు, సుబ్బారావు, సోమయ్య, అఖిల్ , ఎం.జబ్బార్, రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.



నిరుద్యోగుల చలో టీజీపీఎస్సీకి మద్దతు ప్రకటించి, ముట్టడిస్తున్న బీఆర్ఎస్వి విద్యార్థి నాయకులను అరెస్టు చేసి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో విద్యార్థి నాయకులు జేడీ రాహుల్ తదితరులు నవతెలంగాణ-అంబర్‌పేట

దోమల నివారణకు ఫ్రైడే అవగాహన

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు పూర్తి స్థాయిలో అరికట్టడంలో ఎంటమాలజీ కీలక పాత్ర పోషిస్తుంది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు దోమల నివారణకు శుక్రవారం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు పలు పాఠశాలలో నిర్వహించారు. వర్షాకాలం దష్ట్యా దోమలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో దోమలు వృద్ధి చెందకుండా ముఖ్యంగా అన్ని పాఠశాలలో ప్రతి శుక్రవారం రోజు ప్రార్థన సమయంలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే అనే నినాదంతో నగరంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థినీ , విద్యార్థులకు ప్రార్థన సమయంలో దోమల నివారణపై అవగాహన, ఆరోగ్య సదస్సు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్క ఎంటమాలజీ కార్మికులు ఇంటింటికి తిరిగి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించి ఇంటి సభ్యులకు అవగాహన కల్పించడం జరుగు



తుంది. ఈ అవగాహన, ఆరోగ్య సదస్సులకు గౌరవ పార్ల మెంట్ సభ్యులు, శాసనసభ్యులు, గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్ లను, ఎమ్మెల్సీలను, కార్పొరేటర్‌లను, ప్రజా ప్రతినిధులను, వీఐపీలను, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళా సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది.

150 డివిజన్లు... 150 పాఠశాలలు

జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆరు జోన్ల పరిధిలో 150 డివిజన్లలో 150 పాఠశాలలో సుమారు 30 వేల మంది విద్యార్థినీ,విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధులు, ఏ విధంగా అరికట్టాలి అనే అంశంపై ఆయా డివిజన్‌ల అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా వారి సమక్షంలో స్టాల్స్ ఏర్పాటు చేసి దోమ గుడ్డు, లార్వా దశ నుంచి పెద్ద దోమ గా ఎలా మారుతుంది సెల్ ఫోన్‌లో వీడియోల ద్వారా ఫ్లిప్ బుక్‌ల ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని చీఫ్ ఎంటమాలజీ డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు.

కులాంతర వివాహాలు చేసుకున్న జంటలు కష్టసుఖాలలో ఆదర్శంగా నిలబడాలి

అదనపు కలెక్టర్ వెంకటాచారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

కులాంతర వివాహాలు చేసుకున్న జంటలు కష్టసుఖాల్లో ఒకరినొకరు అండగా నిలబడి ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ ఈ.వెంకటాచారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతి కింద ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కుల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్నవారు కష్ట సుఖాలను, సమస్యలను సమిష్టిగా ఎదుర్కొని ధైర్యంగా జీవించాలన్నారు. ఈ సందర్భంగా కులాంతర వివాహా లు చేసుకున్న 33 జంటలకు ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షలు చొప్పున మొత్తం రూ.82.50లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్, ఉపసం చాలకులు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ పెరిక యాదయ్య, చార్మినార్ ఏఎంఎ డబ్ల్యూవో గట్టుమల్లు, శ్రీనివాస్ బాబు, అరవింద్ మూర్తి, శ్రీశైలం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

'సీపీఆర్'పై శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని నేచర్ క్యూర్ ఆస్పత్రిలో బల్కంపేట రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలకు 'సీపీఆర్'పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సీపీఆర్‌పై శిక్షణ కలిగి ఉండాలన్నారు. గుండెపోటు, ఇతర కారణాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సీపీఆర్ చేసి అందుబాటులో ఉన్న ఆస్పత్రికు త్వరగా తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. బోనాల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి, స్వచ్ఛంద కార్యకర్త తప్పనిసరిగా సీపీఆర్‌పై



అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేవతి, కిమ్స్ వైద్య బందం, మీడియా అధికారి శ్రీనివాసరావు, వైద్యులు, ఆశాలు, ఆలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు

● జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న

● క్షేత్రస్థాయిలో పరిశీలన..

నవతెలంగాణ-ధూల్‌పేట్

పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రతిరోజు అన్నీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమీషనర్ టీ. వెంకన్న తెలిపారు. గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన సర్కిల్ పరిధిలోని సైదాబాద్, సింగరేణి కాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై సర్కిల్ ఏ ఎమ్ వాచ్‌ఓ డాక్టర్ ఇర్షాద్ ఇక్బాల్, పారిశుధ్య విభాగం సిబ్బందితో ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను క్షేత్ర స్థాయిలో పారిశుధ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజు జోనల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటి



స్తూ పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా మలేరియా విభాగం సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ దోమలను అరికట్టేందుకు నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులు ప్రజలను నుంచి తమకు అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

'ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం'



● మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా ఇంటిని, చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి ప్రజలకు సూచించారు. శుక్రవారం నారాయణగూడలోని మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాలలో వెక్టార్-బోర్న్ డిసీజెస్ (వీబీడీఎస్)పై నియంత్రణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాలు వ్యాప్తి చెందుతాయని, డెంగీకి కారణమయ్యే ఫ్లేవీ వైరస్‌లు ఆడ ఈడీస్ ఈజిప్టై దోమ కుట్టడం ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయన్నారు. మామూలు డెంగీ జ్వరం పారాసిటమాల్ మాత్రలతోనే తగ్గుతుందని, వాంతులు లేకపోతే ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని, వాంతులవుతుంటే వాటిని తగ్గించే మందులు అవసరమని, అయినా తగ్గకపోతే ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు. ప్లేట్లెట్లు బాగా తగ్గటం, రక్తం చిక్కబడటం వంటి హెచ్చరిక సంకేతాలు కనిపిస్తున్నా ఆసుపత్రిలో చేర్చాలని, నోటి ద్వారా ద్రవాలు తీసుకోలేని స్థితిలో ఉన్నా రక్తంలో హిమోగ్లోబిన్ శాతం ఎక్కువగా ఉన్న రక్తపోటు బాగా పడిపోయినా సెలైన్ ఎక్కించాల్సి వస్తుందని, డెంగీలో జ్వరం తగ్గుతున్నప్పుడే రక్తపోటు, ప్లేట్లెట్లు పడిపోతుంటాయని, కాబట్టి జ్వరం తగ్గిందని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎంటమాలాజిస్ట్ డాక్టర్ రాంబాబు, డీపీఎంఓ శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ విజిత, జీహెచ్‌ఎంసీ సిబ్బంది నరేందర్ రెడ్డి, ఆశాలు కళ్యాణి, సంధ్య, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగ సమస్యల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే'

● ముందస్తు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

● ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన కమ్యూనిస్టు పార్టీల మహా ధర్నాను జరగనివ్వకుండా, అలాగే నిరుద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంను వ్యతిరేకిస్తున్నందుకు రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఫ్), వామపక్ష యువజన, విద్యార్థి సంఘాల నేతలను అర్ధరాత్రి నుంచి ఇండ్లలోకి చొరబడి అక్రమంగా ముందస్తు అరెస్టులను ఖండిస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ కూడలి వద్ద ఇంటెలిజెన్స్, పోలీసుల నిర్లక్ష్య తీరును నిరసిస్తూ ప్లకార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ కుంటుపడిందని, ఇతర కార్యక్రమాలను తమ సంఘానికి ఆపాదిస్తూ ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ తరహా అక్రమ అరెస్టులు జరిగాయని, మరల అదే స్థాయిలో ఇప్పుడు అరెస్టులు ఎందుకు జరుగుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ నేతలను కరీంనగర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్,



సూర్యాపేట తదితర జిల్లాలలో అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. అరెస్ట్ చేసిన నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రూప్స్ పోటీ పరీక్ష అభ్యర్థుల డిమాండ్లను పరిశీలించాలని, డీఎస్సీ పరీక్ష గడువును 45 రోజులకు పొడిగించాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్, నేతలు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనిల్ కుమార్, శివ శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచాలి

● తెలంగాణ రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వీసా కిరణ్ కుమార్, కనగంటి రవి

నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచాలని తెలంగాణ రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వీసా కిరణ్ కుమార్, కనగంటి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కౌలు రైతుల గుర్తింపు - రైతు భరోసా రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వీసా కిరణ్ కుమార్, కనగంటి రవి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2011 కౌలు రైతు గుర్తింపు చట్టం ఉన్నా కూడా ప్రభుత్వాలు ఇప్పటివరకు ఆ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కౌలు రైతులను గుర్తిస్తామని చెప్పి హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి కౌలు రైతులకు రైతు భరోసా సాయంకు అందరి అభిప్రాయాలు సేకరిస్తుందన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కౌలు రైతులు ప్రజావాణిలో ప్రతి కౌలు రైతుకు రైతు భరోసా సాయం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి దరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత పది సంవత్సరాలలో



80 వేలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో 80 శాతం కౌలు రైతులు ఉన్నారన్నారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టిన మాదిరిగా రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని మరిచిపో యారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా సహాయాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి, హర్ష కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షు లు అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, తెలం గాణ రైతాంగ సమితి నాయకులు జక్కుల వెంకటయ్య, పీఓడబ్ల్యు జాతీయ అధ్యక్షులు వి.సంధ్య డీపీ జాతీయ అధ్యక్షులు శంకర్, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో అనంతయ్య చిత్రాల ప్రదర్శన

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్





ప్రముఖ చిత్రకారుడు అనంతయ్య కుంచె నుంచి జాలువారిన చిత్రాలను ఈ నెల 6న(నేడు) సాయంత్రం 5.30 గంట లకు కావూరిహిల్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శిస్తారని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతయ్య బాల్యం నుంచి ప్రస్తుతం వరకు తాను ఎన్నో చిత్రాలను గీశారఅని ఇప్పటి వరకు ఆవిష్కరించలేదన్నారు. ప్రకృతితో మానవుడి జీవన విధానం, కాలుష్య ప్రభావాలు, స్త్రీ పురుషుల అనుబంధాలు, పశుపక్షాదులతో పోల్చడం, చెట్ల ద్వారా వీచే చల్లటి గాలులను తన చిత్రాల ద్వారా అతి సున్నితంగా చూపించడం జరిగింది. ఈ ప్రదర్శనను తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వయోధిక పాత్రికేయులు టి.ఉదయవర్లు, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎం.వి.రమణారెడ్డిలతో కలిసి ప్రారంభి స్తారు. ఈ నెల 14 వరకు ప్రదర్శన కొనసాగుతుంది. చిత్రకారుడు అనంతయ్య రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ చిత్రకారుడు పురస్కారాన్ని, తెలుగు వర్సిటీ నుంచి ప్రతిభా పురస్కారాన్ని, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ నుంచి గోల్డెమెడల్‌ను అందుకున్నారు. వికారాబాద్ జిల్లా రామయ్యగూడలో ఆయన జన్మించారు.

'జీవనోపాధిని విచ్ఛిన్నం చేస్తున్న మోడీ సర్కార్'

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల హక్కులను, జీవనోపాధిని మోడీ సర్కార్ విచ్ఛిన్నం చేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ ఆరోపించారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికుల ఉపాధి, అనువైన ఆదాయ వనరులు దొరకక దుర్భరమైన జీవితాలు వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) హైదరాబాద్ జిల్లా 3వ మహా సభ జిల్లా అధ్యక్షులు చెట్టుకింది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహా సభకు ఎస్.బాలరాజ్ హాజరు కాగా, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఏం.నరసింహ గౌరవ అతిథిగా పాల్గొని యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు, కార్య నిర్వాహక అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అతిథులుగా పాల్గొనగా సంఘం హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ మన సమాజంలో మౌలిక సదు



పాయాలను నిర్మించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న నిర్మాణ కార్మికులకు తగిన కూలీ, సామజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ కల్పించడంలో, సురక్షితమైన పని వాతావరణాన్ని మెరుగుపరచడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని విమర్శించారు. నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని, సెస్సు చట్టాన్ని ఏఐటీయూసీ నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. తాత్కాలిక ఉపాధిని ఎదుర్కొంటున్న కార్మికుల ఆర్థిక భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉందని, వారు తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురవుతుంటారని, ప్రభుత్వాలు తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని బాలరాజ్ డిమాండ్ చేశారు.ఈ మహా సభ కార్యక్రమంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, సంఘం నేతలు నాగరాజ్, కాశయ్య, గణేష్, నరసింహ, హమీద్, శిరీష, శ్రీనివాస్, కవిత తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు, నిర్బంధాలు సరికావు

● పీడీఎస్‌యు, పీవైఎల్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం టీజీఎస్‌పీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చిన నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేయడం, నిరుద్యోగ అభ్యర్థుల తలలు పలగకొట్టడం, అక్రమ అరెస్టు చేయడం, బారీకేడ్లు, ముళ్ల కంచలు ఏర్పాటు చేసి నిర్బంధాన్ని ప్రయోగించడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పీడీఎస్‌యు, పీవైఎల్ రాష్ట్ర కమిటీ డిమాండ్ శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. డీఎస్సీని 45 రోజులు వాయిదా వేయాలని, గ్రూప్ వన్ 1:100 ను పరిగణలోకి తీసుకోవాలని, గురుకుల రిక్రూట్మెంట్ లో రీలింక్విష్మెంట్ ను చేయాలని, టెట్ లో నార్మలైజేషన్ అమలు చేయాలని, గ్రూప్స్ పోస్టులను పెంచి అభ్యర్థులకు పరీక్ష రాయడానికి తగినంత సమయం ఇవ్వాలని, ఉద్యోగాల ఖాళీలపై శ్వేత పత్రం, ఉద్యోగాల క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

టీజీపీఎస్సీని ముట్టడించిన నిరుద్యోగ జేఏసీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నిరుఉద్యోగ జేఏసీ నాయకులు నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నాకు దిగిన నిరుద్యోగ జేఏసీ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌కు



తరలించారు. అంతకుముందు వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ ఉద్యోగ నోటిఫికెషన్లు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

7న శ్రీ జగన్నాథ రథయాత్ర

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఈనెల 7న శ్రీ జగన్నాథ రథయాత్ర పండుగ జరుపుతున్నామని ఇస్కాన్ టెంపుల్ మేనేజ్మెంట్ కౌన్సిల్ మెంబర్ వేదాంత చైతన్య దాస్ అన్నారు.



శుక్రవారం అబిడ్స్‌లోని ఇస్కాన్ టెంపుల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 7న 45వ జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించబోతున్నామన్నారు. ఈ రథయాత్రను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ రథయాత్ర ఆదివారం ఎన్‌టీఆర్ స్టేడియం నుండి నారాయణగూడ ఫ్లై ఓవర్, వైఎంసీ, టీటీడీ టెంపుల్ లీబర్టీ క్రాస్ రోడ్ బషీర్‌బాగ్ క్రాస్ రోడ్, అబిడ్స్ చర్మాస్, జీపీఓ, మోజంజాహీ మార్కెట్ చౌరస్తా, గాంధీ భవన్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ముగుస్తుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. భక్తులకు 5 టన్నుల వండిన ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిగా భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 12వెల మంది భక్తులతో నేరుగా స్వామికి దీపా హారతి సమర్పిస్తారని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌టీఎంసీ కన్వీనర్ వరద కృష్ణ దాస్, కార్యదర్శి, జనరల్ మేనేజర్ శంభు వైష్ణవ దాస్ తదితరులు

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

నవతెలంగాణ-ముషీరాబాద్

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఆట వస్తువులు, స్టేషనరీ, తినుబండారాలను అందించి రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న సంచార జాతుల కుటుంబాల చిన్నారులకు



జన్మదిన వేడుకలను నిర్వహించి అక్షర అబ్యాసం చేయించి విద్యార్థులకు ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కై ఫౌం డేషన్ నిరంతరంగా విభిన్న సేవ కార్యక్రమాలు కొనసాగిస్తూ ఎందరికో ఆదర్శం గా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు హరీష్ కుమార్, అఖిల్, శుభం, గౌతమ్. శివ, సిద్దార్థ, వితేశ్, వంశీ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యాయులు మల్లేశ్వరి, శిరీష, ఝాసినా బేగం తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పర్యావరణ పురస్కారాన్ని అందుకున్న మర్రి శ్రేయ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

బీహార్ రాష్ట్రంలోని పాట్నా ఎయిమ్స్ విశ్వవిద్యాలయంలో పీజీ చదువుతున్న మేడ్చల్ మున్సిపల్ చైర్ మర్రి దీపికా నర్సింహరెడ్డి కుమార్తె డాక్టర్ మర్రి శ్రేయరెడ్డికి అంతర్జాతీయ పర్యావరణ పురస్కారం లభించింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల రోజులపాటు పర్యావరణ పరిరక్షణపై వివిధ అంశాలపై అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో శ్రేయ రెడ్డి తన ప్రతిభను కనబరిచి అగ్రస్థానంలో నిలిచారు. దీంతో శ్రేయ రెడ్డిని ఎంపిక చేసి ఎయిమ్స్ వీసీ నీలోత్పల్ బల్ చేతుల మీదుగా ప్రథమ స్థాయి పురస్కారం అందజేస్తూ గుర్తింపు పత్రాన్ని అందజేశారు. తమ కూతురు శ్రేయ రెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం లభించడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు మర్రి దీపిక,మర్రి నర్సింహా రెడ్డిలు అన్నారు.

ఉచితంగా కంటి పరీక్షలు, కండ్ల అద్దాలు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

గ్రేటర్ హైదరాబాద్ తొలి మేయర్ డాక్టర్ బొంతు రామ్మోహన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం చర్లపల్లి డివిజన్ శ్రీ వాసవి శివనగర్ కాలనీలో ఆప్తోమెట్రిస్ట్ డాక్టర్ శిరీష ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కండ్ల అద్దాలు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దాంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మెన్ దాచా అశోక్ గుప్త, నాగిళ్ల బాల్ రెడ్డి ,కాసుల పోచయ్య గౌడ్ ,బత్తుల శ్రీకాంత్ యాదవ్, బాల్ నర్సింహ, భిక్షపతి, తండ యాదగిరి, చిందం బాల్ నర్సింహ, హరి నాయి, భాషా భాయ్, కరీమ్, మల్లేష్ ,భాను నేత, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం ఆపాలి

- సింగరేణికే బొగ్గు బ్లాకులను కేటాయించాలి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేయాలి
- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం
- కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతిపత్రం అందజేత





నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపాలనీ, సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించాలని సీపీఐ(ఎం) మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ర్యాలీగా వెళ్లి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పదో విడతలో భాగంగా 61 బొగ్గు బావులను వేలం వేస్తున్నదనీ, అందులో మన రాష్ట్రం మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకు కూడా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ కూడా ప్రయివేటు కంపెనీలతో పోటీపడి వేలంపాటలో పాల్గొనాలని కేంద్రం నిర్ణయించడం సరికాదన్నారు. తెలంగాణకి తలమానికంగా ఉన్న సింగరేణి కాలరీస్ మూతపడే వైపు నెట్టి ప్రయివేటు సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా కేంద్రం చేస్తున్నదన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ (నగదీకరణ) పేరుతో కేంద్ర ప్రభుత్వం విలువైన ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రయివేటు సంస్థలకు కట్టబెడుతున్నదనీ, ఇందులో భాగంగానే రూ.28,747 కోట్ల విలువైన గనులను ప్రయివేటు సంస్థలకు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్టు తెలిపారు. 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు, 26 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెంట్ రూపంలో రూ.49,966 కోట్లను చెల్లించిన సింగరేణి సంస్థను ధ్వంసం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. రూ.3వేల కోట్ల లాభాలతో నడుస్తున్న సింగరేణిని దెబ్బతీసి ప్రయివేటు సంస్థలకు బొగ్గు నిలువలను అంటగట్టే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఇది తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు, సింగరేణి కాలరీస్ సంస్థ, ఉద్యోగులకు తీవ్ర హాని కలిగించే చర్య అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను వెంటనే రద్దు చేయాలనీ, సింగరేణి కాలరీస్‌కు బొగ్గు గనులను నేరుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బొగ్గు గనులను అదానీ, అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. సహజ వనరులు, దేశ సంపదను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సింగరేణిని బలహీనపర్చేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందనీ, వెంటనే కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న సింగరేణికి ప్రయివేటు పరం చేయడానికి కుట్రలు జరుగుతుంటే, ఇక్కడ ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ బొగ్గు గనుల వేలంలో స్వయంగా డిప్యూటీ సీఎం పాల్గొనడం ఆశ్చర్యకరం అన్నారు. ఈ బొగ్గుగనుల ప్రవేయిటీకరణకు వ్యతిరేకంగా రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తీర్మాణం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఓడ రేవుల్ని, విమానాశ్రయాల్ని, బొగ్గు గనులు, ఐడీపీఎల్ భూములను ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేయడానికి కేంద్రం పూనుకోవడం సరికాదన్నారు. ఈ బొగ్గు గనుల వేలంలో మాజీ సీఎం కేఆర్‌కు కూడా వాటా ఉందన్నారు. బొగ్గు గనుల ప్రయివేటీకరణపై నోరుమెదపని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు తెలంగాణ ద్రోహులు అన్నారు. ఈ ధర్నాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి, ఎ.అశోక్, ఎం.వినోద, జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, జి.శ్రీనివాసులు, జె.రాజశేఖర్, ఎం.నరేష్, ఎం.శంకర్, ఎన్.శ్రీనివాస్, నాయకులు గణేష్, సఫియా, శారద, చంద్రశేఖర్, కృష్ణ నాయక్, లింగస్వామి, ఉన్ని కృష్ణ, కిష్టప్ప, శ్రీమన్నారాయణ, ఎన్.శ్రీనివాస్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా విద్యాధికారికి బీఎస్ఎఫ్ వినతి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్, బోడుప్పల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు పొన్నము ముత్యం గౌడ్, ఉస్మానియా స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్‌ల ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా పాఠశాలల్లో సరియైన వెంటిలేషన్ లేదని, ఇరుకైన గదుల్లో ఎక్కువ మంది విద్యార్థులను కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారని తెలిపారు. అలాగే ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు బయటకు అత్యవసరంగా వెళ్లడానికి సరియైన దారి లేదన్నారు. ప్రాథమికంగా పాఠశాలకు ఉండవలసిన ఆటస్థలం ఏ స్కూలుకు కనబడకపోవడం విడ్డూరమన్నారు. దాదాపుగా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్టుగా ఫీజులను వసూలు చేసి పేద, మధ్యతరగతి ప్రజల రక్తాన్ని తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు వ్యతిరేకంగా... వాటిని తుంగలో తొక్కుతూ ప్రయివేటు పాఠశాలలు పుస్తకాలు, స్టేషనరీని తమ వద్దనే కొనుగోలు చేయాలని ముందే చెప్పడం ఆశ్చర్యం అనిపించిందన్నారు. ఒకే రకమైన సిలబస్ పుస్తకాలకు ఒక్కొక్క స్కూళ్లలో ఒక్కొక్క రకమైన డబ్బులు వసూలు చేస్తున్నారని తెలపారు. ఆయా పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మేయర్ రామ్మోహన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ జన్మదినం సందర్భంగా చర్లపల్లి డివిజన్ జనరల్ సెక్రెటరీ ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించగా స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటగా మొక్కలు నాటి, కేక్ కట్ చేశారు. దాదాపు 100 మంది నాయకులు, అభిమానులు రక్తదానం చేసి రామ్మోహన్ పై వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. మహిళా నాయకులు కూడా సేవా కార్యక్రమాలు చేపట్టారు. నగర అభివృద్ధికి విశేష కృషి చేసిన బొంతూ రామ్మోహన్ పుట్టిన రోజు సందర్భంగా ప్రజలకు సేవ కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి, పాండు ముదిరాజ్,సదానంద,శ్రీనివాస్,విజయ్ ముదిరాజ్,భాను చందర్, రాజు గౌడ్, శ్యామ్ ప్రసాద్, పెంటేష్, ముత్యాలు, శ్రీనివాస్ రెడ్డి,అశోక్, జ్ఞాన ప్రకాష్,బాబు ముదిరాజ్ ,గోవింద రాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయం అల్వాల్‌కు తరలించాలి



నవతెలంగాణ-అల్వాల్

వల్లబ్ నగర్‌లో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం తక్షణమే అల్వాల్ మండలానికి తరలించాలని కోరుతూ బీజేపీ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా అర్బన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి హాజరై అంబేద్కర్, పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటం ముందు విజ్ఞాపన పత్రం పెట్టి మాటాడారు. కార్యాలయాన్ని తరలించేలా కనీసం మీరైనా వారికి నచ్చ చెప్పాలని ఆయనను వేడుకున్నారు. మేడ్చల్ జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కొక్క సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉందని, అల్వాల్‌కు మాత్రం ఎక్కడో 10, 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న వల్లబ్ నగర్‌లో ఉందని.. ఆ కార్యాలయానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఇట్టి పరిస్థితి అర్థం చేసుకొని తరలించే ప్రయత్నం చేయాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశం , సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్, ఉడుత నవీన్, ప్రదీప్, ఆనంద్, అజయ్ రెడ్డి, పర్వతాలు, గణేష్ ,శ్రీనివాస్, మోయి సుజాత కరుణశ్రీ, పద్మిని, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై దాడిని ఖండిస్తున్నాం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, ఉపేందర్ రెడ్డి, ఉద్యమ నాయకులు ఉస్మాన్, జీకే హనుమంతరావు మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, వరుణ్ తేజలు మాట్లాడారు. మల్కాజిగిరి లో అభివృద్ధి పనులను అడ్డుకుంటూ కొత్త సంస్కృతిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెరపైకి తీసుకువస్తున్నారని ఆరోపించారు. ఇటీవల మౌలాలి ఆర్టీసీ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెళ్తే కొంతమంది కాంగ్రెస్ నాయకులను ఉసిగొల్పి ఎమ్మెల్యేను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మల్కాజిగిరిలో కొంతమంది అభివృద్ధి పనులు చేయవద్దని అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల మాటలు విని వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. దిగజారుడు రాజకీయాలు మానివేసి మల్కాజిగిరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు చేయాలే తప్ప ఓడిపోయానని అక్కస్సుతో అభివద్ధి పనులను జరగకుండా అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ ఏర్పాట్లపై సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ ఆషాడ మాస బోనాల పండుగ ఏర్పాట్లకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని సదుపాయాలతో పాటు ఇంజనీరింగ్ సెక్షన్ నుంచి డ్యామేజ్ రోడ్స్‌కు చర్యలు చేపడతామని, ఎలక్ట్రికల్ సెక్షన్ నుంచి లైట్స్ లైటింగ్ గాని, గుడి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం గురించి గాని, హెచ్.ఎం. డబుల్. ఎస్. నుండి నీటి సదుపాయం కల్పిస్తామని తెలియజేశారు. డివిజన్‌లోని కాలనీలలో ఏ సమస్యలు అయినా తనకు తెలియజేయాలని కోరారు. చర్లపల్లి డివిజన్‌లో 35 గుళ్లు ఉన్నవి కావున ప్రభుత్వంచే వచ్చే నిధులతో పాటు గుళ్లకు అన్ని సదుపాయాలు కూడా కల్పించి ఘనంగా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. డివిజన్‌లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బోనాల పండుగ సమిష్టిగా అందరం కలిసికట్టుగా ఘనంగా జరుపుకుందామని కార్పొరేటర్ ఈ సందర్భంగా అన్నారు.

రోజ్ బడ్స్ హై స్కూల్ విద్యార్థుల హవా



నవతెలంగాణ-అంబర్‌పేట

సెమ్స్ ఒలంపియాడ్ నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్‌లో బాగ్ అంబర్‌పేట మల్లికార్జున నగర్‌కు చెందిన రోజ్ బడ్స్ హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. హై స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని పి.వరలక్ష్మి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. పదో తరగతికి చెందిన మహిర అంజుమ్ రాష్ట్ర స్థాయి నాలుగో ర్యాంక్ సాధించింది. ఇదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వి. ధ్రువ్ ఎనిమిదవ ర్యాంకు సాధించాడు. వీరందరిని బుధవారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు సన్మానిం చారు. ర్యాంకు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డిలు అభినందించారు.

గంజాయి వినియోగంపై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ సీనియర్ పాతూరి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా 15నుండి 20 సంవత్సరాలకు చెందిన యువత, విద్యార్థులు అక్రమంగా గంజాయి, మాదకద్రవ్యాలను సిగరెట్లు వివిధ రూపాల్లో సేవిస్తూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని బీజేపీ సీనియర్ పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు.వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సీఐ అద్దాని సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. పాతరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత అందమైన జీవితాలను వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు ఆర్థిక,మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు వ్యసనాలపై అవగాహన సదస్సు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, ఈశ్వర్, మహేష్ నరేందర్, వంశీ వంజరి బీజేవైమ్ పట్టణ అధ్యక్షుడు, సామాజిక సంస్థల నాయకులు శ్రీశైలం యాదవ్, రఘురాం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్ రావు నగర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షురాలు ఎం.శ్రీదేవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్ అనిల్ బందం కండ్ల పరీక్షలు చేశారు. పద్మసాయి డెంటల్(దమ్మాయిగూడ)డాక్టర్ దినేష్ బందం దంత పరీక్షలు చేశారు. మొత్తం 190 మంది విద్యార్థులు దంత, కండ్ల పరీక్షలు చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ యాజమాన్యంతో సిబ్బంది, క్లబ్ సభ్యులు కంతే విజయకుమార్, ఆర్పీ సేథ్, పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-కాప్రా

వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ క్రాస్ రోడ్డులో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కుషాయిగూడకు చెందిన పేద వద్దురాలు మాలే వరమ్మకు ఈ నెల పింఛను రూ.1000 అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్త, తాటి శ్రీనివాస్ గుప్త, వైవీయూ నాగేశ్వర్ రావు గుప్త, నంగునూరి అశోక్ గుప్త, కార్యదర్శులు చందా సంతోష్ గుప్త, బాచిల్లి నవీన్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాప్రా


జీహెచ్ఎంసీ తొలి మేయర్ డాక్టర్ బొంతు రామ్మోహన్ జన్మదినం సందర్భంగా చర్లపల్లి డివిజన్ బి.ఎన్.రెడ్డి కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సదానంద్ కూతురు ఎం. శిల్పాకు ఉన్నత విద్య కోసం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, బోడిగా ప్రభు గౌడ్, శామ్, భాను చందర్ ,తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామం 3వ వార్డులోని సీసీ రోడ్డు సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసుడు దేవక మహేష్ గ్రామ పంచాయతీ అధికారులను కోరారు. అదే విధంగా 6వ వార్డులో సైతం సీసీ రోడ్డు సక్రమంగా లేక తాము ఇబ్బందులకు గురవుతున్నట్టు కాలనీ వాసుడు మీరిదొడ్డి సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని కొన్ని వార్డులలో సీసీ రోడ్లు వేసి సమస్యలను పరిష్కరించినప్పటికీ మరికొన్ని వార్డులలో సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాలు కురుస్తుండడంతో బురదమయమైన మట్టి రోడ్లతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని సీసీ రోడ్ల సమస్యను పరిష్కరించా లని కోరుతూ గ్రామ పంచాయతీ అధికారులకు అనేక సార్లు వినతిపత్రం వచ్చినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గత మాజీ సర్పంచ్ బాబు యాదవ్ హయంలో గ్రామమంతటా సెంట్రల్ అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం సీసీ రోడ్లను తవ్వి డ్రయినేజీలను నిర్మించారని తెలిపారు. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి మధును వివరణ కోరగా గ్రామస్తులు సమస్యను తన దష్టికి తీసుకువచ్చిన విషయం వాస్తవమేనన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో దిలీప్ కుమార్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అంబర్‌పేట సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఇండియా క్రికెట్ టీం గెలుపొందిన సందర్భంగా భారత క్రికెట్ టీంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు కుంబర్తి ప్రభాకర్ ,దయానంద్ ,వెంకటేశ్వర్లు ఆర్టీసీ రాములు, అశోక్, పూజారి సోమయ్య గౌడ్, తండు అంజయ్య గౌడ్, పద్మ పాండురంగం, రుద్రారపు జగదీష్, దేవరుప్పుల ఆంజనేయులు, దేవరుప్పుల కుమారు, దేవరుప్పల బాలకృష్ణ, దేవరూప్పుల విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్ ,నరసింహులు, శేఖర్, మనోజ్ యాదవ్ నక్క రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయాలి

ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా కార్యదర్శి రేవతి కళ్యాణి, సీఐటీయూ జిల్లా కోశాధికారి, కె.ఉన్ని కృష్ణన్



నవతెలంగాణ-జవహర్‌నగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గంలేదని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకార్యదర్శి రేవతి కళ్యాణి, సీఐటీయూ జిల్లా కోశాధికారి, కె.ఉన్ని కృష్ణన్ అన్నారు. కార్మిక హక్కులను కాపాడేందుకు పోరాటాలను ఉధృతం చేయాలని, సీఐటీయూ అఖిల భారత కమిటీ దేశవ్యాప్తంగా జూలై 10న "కార్మికుల కోరికల దినం" పాటించాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా శుక్రవారం జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం, పదేండ్లుగా సాగించిన సంస్కరణలు, ప్రయివేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్ళీ ఉవ్విళ్ళూరుతున్నదన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని, బొగ్గు గనులను వేలానికి పూనుకున్నదని తెలిపారు. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరిమానాను భారీగా తగ్గించిందన్నారు. కేంద్ర బీజేపీ విధానాలను ఎండగడుతూ జూలై 10న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగే ధర్నాల్లో కార్మికవర్గమంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కె.ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ పదేండ్లుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ చేసిన పోరాటాల ప్రభావం సార్వత్రిక ఎన్నికల్లో పనిచేసిందని తెలిపారు. ఎన్‌డీఏకు బలం తగ్గి టీడీపీ, జేడీయూ మద్దతునివ్వడంతో దేశంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కార్మికులు, సాధారణ ప్రజలతో సాగించిన పోరా టాల విజయాలని గుర్తు చేశారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ (ఎన్ఎంపీ) పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రయివేటీకరణ చేయడం లాంటివి మరింత వేగవంతం చేస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును బహిరంగ వేలం వేస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం ఆశా వర్కర్లకు పరీక్ష పెట్టాలని జారీచేసిన ఆదేశాలను ఆశా వర్కర్లకు నష్టదాయకమన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పరీక్షలను పెట్టకుండా నిరాకరించా యని తెలిపారు. మన రాష్ట్రంలో గత 15 నుండి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశాలకు పరీక్షలు నిర్వహిస్తామని నిర్ణయించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఉద్యోగ, కార్మికులకు అనేక హామీలిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా కార్మిక సమస్యలపై కనీసం చర్చ కూడా చేయలేదన్నారు. పారిశ్రామికవేత్తలు, ఐటీ, ఫార్మా, యాజమాన్యాలతో కాంట్రాక్టర్లతో అనేకసార్లు సమావేశాలు జరిపారు కానీ కార్మిక సంఘాలకు కనీసం అపాయింట్మెంట్స్ కూడా ఇవ్వడం లేదని, వెంటనే ముఖ్యమంత్రి కార్మిక సంఘాలతో సమావేశమై కార్మిక సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే "కార్మికుల కోరికల దినం" జూలై 10న జరిగే ధర్నాల్లో కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జయప్రద, జిల్లా నాయకులు రాధా, రాణి, శిల్ప, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శనివారం | జూలై 06, 2024 | www.navatelangana.com

జెడ్పీ ప్రత్యేకాధికారిగా గౌతమ్

- పదవీ బాధ్యతులు స్వీకరించిన కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ గౌతమ్ బాధ్యతలు స్వీకరించారు. జెడ్పీ పాలకవర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ శుక్రవారం జిల్లా పరిషత్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో దిలీప్.. కలెక్టర్ గౌతమ్‌కు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

పోలీస్ సిబ్బందికి వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో గత ఐదు సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తించిన పోలీస్ సిబ్బంది బదిలీ అయ్యారు. శుక్రవారం వీడ్కోలు సమావేశంలో ట్రాఫిక్ సీఐ పాల్గొని శాలువ కప్పి పూలమాలలతో సత్కరించి, వీడ్కోలు తెలిపారు. ఎస్ఐ శశిధర్ ఐటి సెల్, ప్రేమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జీడిమెట్ల, కలీముద్దీన్ హెడ్ కానిస్టేబుల్ మియాపూర్, అబ్దుల్, సంతోష్, శ్రీనివాసలు కానిస్టేబుల్ సైబర్ క్రైం, రవీందర్ కానిస్టేబుల్ షీ టీం, రాము కానిస్టేబుల్ కేపీహెచ్‌బీ, సల్లావుద్దీన్ కానిస్టేబుల్ శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్లకు బదిలీ అయ్యారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

- రోగులకు మెరుగైన చికిత్స అందించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ఉప్పల్ పీహెచ్‌సీ, మల్కాజిగిరి ఏరియా హాస్పిటల్ తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

వివిధ సమస్యలతో హాస్పిటల్‌కు వచ్చే రోగులకు వెంటనే మెరుగైన చికిత్స అందించే విధంగా డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం ఉప్పల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్కాజిగిరి ఏరియా హాస్పిటల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లోని అన్ని వార్డులు, అన్ని ఓపీలు, ల్యాబ్, ఐసీయూ యూనిట్, ఆక్సిజన్ యూనిట్, ఎక్స్ రే, ప్రసూతి రూమ్, ప్రత్యేక నవజాత శిశుకేంద్రంను క్షున్నంగా పరిశీలించి, అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య సదుపాయాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట వైద్య పరికరాలు సమకూర్చుకోవాలని సూచించారు. హాస్పిటల్స్‌లో వైద్య పరీక్షల గురించి ఆరా తీశారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకునీ, డెలివరీల సంఖ్య మరింత పెరిగేలా చూడాలన్నారు. హై రిస్క్ ఉన్న కేసులను గుర్తించి గాంధీ, కోఠి హాస్పిటల్స్‌కు రిఫర్ చేయాలని సూచించారు. ప్రతిరోజూ హాస్పిటల్‌కు ఎంతమంది రోగులు వస్తున్నారని పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఎంతమంది హాస్పటల్ విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, హాస్పిటల్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని ఆదేశించారు. స్కానింగ్ కోసం స్లాట్‌లు బుక్ చేసుకునే విధానాన్ని సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. ఫార్మసీలో మందుల నిల్వ గురించి ఆరా తీశారు. ల్యాబ్ రెటర్‌లో ఉన్న సౌకర్యాల గురించి, జనరల్ మెడిసిన్, అక్కడ పని చేస్తున్న సిబ్బందిని క్షుణ్ణంగా పరిశీలించి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మలేరియా, డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చాయని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు హాస్పిటల్స్‌లో వైద్య సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవల గురించి వాకబ్ చేశారు. కలెక్టర్ వెంట డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథ స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (డీసీహెచ్) కోట్యా నాయక్, సౌందర్య లత, మల్కాజిగిరి డీఎంఅండ్‌హెచ్‌వో ఆనంద్, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ సునీత, సంగీత్, పద్మావతి, సంధ్యారాణి, గీత, చంద్రకళ, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్.
- జగద్గిరిగుట్టలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం, నిరసన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గోదావరి పరివాహక ప్రాంతంలోని, తెలంగాణలో ఉన్న బొగ్గు గనులను తెలంగాణ కంపెనీ ఆణిముత్యం సింగరేణికి కేటాయించకుండా వేలం ద్వారా కేటాయిస్తామని అందులో సింగరేణి కూడా పాల్గొనాలని చెప్పడం సిగ్గుచేటని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ ఆరోపించారు. బొగ్గు గనులను ప్రయివేట్ పరం చెయ్యడాని నిరసిస్తూ శుక్రవారం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ చౌరస్తా ఐలమ్మ విగ్రహం వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే టోల్ ధరలు పెంచి, ప్రజలను ఇబ్బందికి గురి చెయ్యడమే కాకుండా.. నేడు బొగ్గు గనులను ప్రయివేట్ వారికి దక్కేలా వేలం వెయ్యడం ద్వారా సింగరేణికి దక్కకుండా చెయ్యడం అన్యాయమని , ఇది నియంతృత్వ పాలన అని విమర్శించారు. సింగరేణికి బొగ్గు గనులు రాకపోతే రాబోయే 10 సంవత్సరాల్లో సింగరేణి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, అలా జరిగితే మొత్తం బొగ్గు గనులు ప్రయివేట్ పరం అయ్యి.. విద్యుత్తు భారం ప్రజలపై పడుతుందని వ్యాఖ్యానించారు. అలాంటి నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైయివేటీకరణ వల్ల జరిగే నష్టాన్ని గుర్తించి, వ్యతిరేక పోరాటాలను నిర్వహిస్తేనే ప్రజలు ఇబ్బందులు పడరని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదే విధంగా మొండి వైఖరి వ్యవహరిస్తే, తిరుగుబాటు తప్పదని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్, ఏఐటీయూసీ అధ్యక్షుడు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు చర్లపల్లి రాములు, సీపీఐ నాయకులు సహదేవ్ రెడ్డి, యువజన సంఘం నాయకులు బాబు, నర్సింహారెడ్డి, రవి, వెంకటేష్, సీపీఐ నాయకులు సామెల్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గు గనుల బ్లాక్ లను ప్రయివేటు పరం చేస్తే సహించేది లేదు ..

బాలానగర్ :కూకట్‌పల్లి నియోజకవర్గం డివిజన్ పరిధిలోని బాలానగర్ సీపీఐ(ఎం) మండల కమిటీ నుంచి చలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రజలు, కార్యకర్తలు శుక్రవారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్డీఏలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బ్లాక్‌లను వేలం వేసి ప్రయివేటు పరం చేయాలని చూస్తున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకుందామని సింగరేణి సంస్థకే బొగ్గు గనుల బ్లాక్‌లు తెలంగాణకే చెందుతుందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు గనులను ప్రయివేటు పరం ఆలోచన చేస్తే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటిని ముట్టడించి, తెలంగాణలో ఎక్కడ తిరగకుండా అడ్డుకుంటామన్నారు. బీజేపీ అంటే ఆదాని, అంబానీ మాత్రమే కాదని,140కోట్ల దేశ జనాభా అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు ఎ. విజయ, లక్ష్మీ మైమద, రెజియా తదితరులు పాల్గొన్నారు.



డ్రయినేజీ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

డ్రయినేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశించారు. ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, కమలమ్మ కాలనీలో గతంలో నిధులు మంజూరై పెండింగ్ వర్క్స్ జరుగుతున్న, భూగర్భ డ్రయినేజీ లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి సమస్య తలెత్తకుండా డ్రయినేజీ నిర్మాణ పనులను పక్క ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని కాలనీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు, వాలి నాగేశ్వరరావు, రాజుగౌడ్, బాలస్వామి సాగర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపులేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సంతోష్
- డీఈఓ, ఎంఈఓలకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

గుర్తింపు లేని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ విజయకుమారి, ఎంఈఓలు వసంత కుమారి, శశిధర్‌కు వినతిత్రం అందజేశారు. రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ఈ విషయమై అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్నారు. విద్యా అధికారులకు గుర్తింపు లేని విద్యాసంస్థల పేర్లు చెప్పినా పట్టించుకునే దుస్థితి లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 మండలాల్లో అనేకం గుర్తింపు లేని విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు గుర్తింపు లేకున్నా, రూ.లక్షలు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నాయన్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. బుక్స్ యూనిఫామ్స్, బెల్టులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి రూ.లక్షలు దోపిడీ చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్నారు. వినతిపత్రం అందజేసిన ప్రతీసారి గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు తప్పితే.. ఆ దిశగా అడుగులు పడటం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించాలనీ, లేకపోతే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వం ప్లాస్టిక్ బ్యాగ్‌లను నిషేధించాలి

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోయ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రభుత్వం ప్లాస్టిక్ బ్యాగ్‌లను తక్షణమే నిషేధించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోయ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ వాడక నిషేధ దినం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ రైతు బజార్ వద్ద జ్యూట్ బ్యాగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్లాస్టిక్ బ్యాగుల వాడకం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరిస్తూ... రైతు బజార్‌కు వచ్చే పోయే వినియోగదారులకు జూట్ బ్యాగులు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లు తిని జీవజాతులు చనిపోతున్నాయని, సముద్రాలు కలుషితం వాటిల్లుతుందని సాహితీవేత్త పి. శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని మానుకుని జ్యూట్ బ్యాగులను, క్లాత్ బ్యాగులను వాడాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజా, లింగస్వామి, కోశాధికారి వరప్రసాద్ ప్లాస్టిక్ బ్యాగుల వల్ల పర్యావరణానికి జరిగే హానిని వివరిస్తూ పలు ప్రత్యామ్నాయాలను సూచించారు. కూకట్‌పల్లి జోన్ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, అధ్యక్షులు శాంతి ఇశాన్, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, శరత్ చంద్ర, సాయి, షాహిజ్ తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ నగర్ అభివృద్ధికి కృషి..



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సురేష్ రెడ్డి సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రామిరెడ్డి నగర్‌లో స్థానికులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పూర్తి చేసిన రోడ్లు, డ్రయినేజీ, తాగునీటి వంటి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగా తమ బస్తీ అభివృద్ధికి నిధులు కొలత లేకుండా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించినందుకు కాలనీవాసులు సురేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న చిన్నపాటి పనులను సురేష్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన మిగిలిన పనుల కోసం వెంటనే వ్యయ ప్రణాళికలు రూపొందించి వాటిని పూర్తి చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొమరయ్య స్ఫూర్తితో.. ప్రభుత్వంపై పోరాడాలి



- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక మతోన్మాద విధానాలపై పోరాడాలని సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ పార్టీ ఆఫీసులో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ... 1946 లో తెలంగాణ ప్రాంతంలో వెట్టికి వ్యతిరేకంగా, భూమి, భుక్తి వెట్టి చాకిరి విముక్తి నిజాం నవాబు, దొరల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మరణించిన వీరుడు అని కొనియాడారు. ఈ 78 ఏండ్ల చరిత్రలో నేడు కేంద్రంలో ఉన్నా బీజేపీ ప్రజలను విభజించు పాలించు, అనే బ్రిటిష్ దోపిడీ విధానాన్ని నేడూ అమలు జరుపుతున్నారన్నారు. నిరుద్యోగం, అధిక ధరలు, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్రము లోనీ బీజేపీ సంకీర్తన ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, మత రాజకీయాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు జి వెంకన్న, పార్టీ మండల కమిటీ సభ్యులు ఆర్. స్వాతి, ఎస్కే బురాన్, కే .శీను, కరుణాకర్, సాధులు, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్యకు దారితీసిన వివాహేతర సంబంధం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వివాహేతర సంబంధం కారణంగా కట్టుకున్న భర్తనే దారుణంగా హత్య చేయించింది భార్య. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించింది.ఈ కేసుకు సంబంధించిన వివరాలు శుక్రవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్,సిఐ.కే.క్రాంతి కుమార్ డిఐ.అంజయ్యలతో కలిసి వివరాలు వెల్లడించారు.మెదక్ జిల్లా,అల్లాదుర్గం గ్రామానికి గాజుల అనిల్ కుమార్ (35) (అలియాస్ అనిల్) అదే ప్రాంతానికి చెందిన భాగ్యలక్ష్మిని 2008లో వివాహం చేసుకున్నాడు. ఇద్దరు పిల్లలు ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. దంపతులు జీవనోపాధి కోసం కూకట్‌పల్లి లోని జయనగర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉండేవారు.అనిల్ డ్రైవర్‌గా గత కొన్నేండ్లుగా పనిచే చేశాడు.భార్య ప్రయివేటు పాఠశాలతో,పాటు ఒక బట్టల షోరూమ్ లో పనిచేసే మానేసింది.ఇదిలా ఉండగా అనిల్ 6.అంబులెన్స్ ల నిర్వాహకునిగా,డ్రైవర్ గా వ్యవహరించేవాడు. అతని వద్ద శిరిడీ హిల్స్ ప్రాంతానికి చెందిన కందుల సురేష్ ఐదారు సంవత్సరాలుగా డ్రైవర్‌గా పనిచేసి మానేశాడు. అనిల్ దగ్గర మానేసి తాను కూడా ఒక అంబులెన్స్ వాహనాన్ని కొన్నట్టు పోలీసులకు సురేష్ తెలిపాడు.గతంలో అనిల్ కుటుంబం కూకట్‌పల్లి సమీపంలోని జయనగర్ ఉండేవారు. భాగ్యలక్ష్మి బ్యూటీ పార్లర్ నడిపి ఆపేసింది. ఇదిలా ఉండగా కొద్ది నెలల క్రితం అనిల్ కుటుంబం జగద్గిరిగుట్ట వెంకటేశ్వర నగర్‌కు అద్దె ఇంట్లో మకాం మార్చి సమీపంలోనే ఒక టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. సమీప బంధువైన కృష్ణవేణి ఆమె భర్త పిల్లలతో కలిసి నగరంలోని గోషామహల్ ప్రాంతంలో నివసించేవారు కరోనా సమయంలో కృష్ణవేణి కుటుంబం స్వగ్రామానికి వెళ్లడంతో కృష్ణవేణితో అనిల్ సన్నిహితంగా ఉండేవాడు. తర్వాత వివాహేతర సంబంధం ఏర్పడింది. కృష్ణవేణి కి ఆమె భర్తతో విభేదాలు రావడంతో మూడేండ్ల క్రితం తన పిల్లలతో కలిసి కూకట్‌పల్లి రావడంతో అనిల్‌తో చనువు పెరిగింది. వివాహేతర సంబంధం గురించి తెలుసుకున్న భార్య భాగ్యలక్ష్మి ప్రశ్నించినప్పుడల్లా భార్యను అనిల్ వేధిస్తుండేవాడు.అనిల్ కృష్ణవేణిని ఆమె పిల్లలను శ్రీనివాస్ నగర్ లో ఉన్న సొంత ఇంట్లో ఉంచాడు. టిఫిన్ సెంటర్లో మాస్టర్ గా పనిచేస్తున్న మల్లేష్‌తో పాటు తన భార్య భాగ్యలక్ష్మి, కృష్ణవేణి కోసం మియాపూర్ లో టిఫిన్ సెంటర్ ను ప్రారంభించారు.కొద్దిరోజుల తర్వాత అనిల్ జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్ లో అద్దె ఇంటికి మూడు నెలల క్రితం మారారు. తర్వాత వెంకటేశ్వర నగర్ లో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. భాగ్యలక్ష్మి కృష్ణవేణి ఇద్దరు టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. భాగ్యలక్ష్మితో సన్నిహితంగా వెలిగిన మల్లేష్ ఆమెతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. కృష్ణవేణితో అంబులెన్సులతో పాటు ఇంటిలో వాటా ఇస్తానని చెప్పడంతో జీర్ణించుకోలేని భాగ్యలక్ష్మి భర్త అనిల్ ను హత్య చేసేందుకు గత సంవత్సరకాలంగా ఎదురుచూస్తుంది. టిఫిన్ సెంటర్‌లో పనిచేసే మల్లేష్ తో పథకం రూపొందించింది.అనిల్ వద్ద డ్రైవర్లుగా పనిచేసిన నరసింహ అలియాస్ (నాని) నవీన్ లను సంప్రదించగా వారంతా హత్య చేసేందుకు పక్కా ప్లాన్ చేశారు. అంబులెన్స్‌లలో సగం వాట ఇస్తామని, భాగ్యలక్ష్మి వారికి హామి ఇచ్చింది. రెండు పర్యాయాలు అనిల్‌ను హత్య చేసేందుకు ప్రయత్నించిన ఫలించలేదు.ఆ తర్వాత నరసింహ,నవీన్‌లు రెండు లక్షలు చెల్లించాలని అప్పుడే హత మారుస్తామని భాగ్యలక్ష్మికి చెప్పడంతో డీల్ కుదిరింది. వారు వారి స్నేహితులైన రాజు, సంజూ తో విషయాన్ని తెలిపారు.వారి ప్లాన్ ప్రకారం గత నెల 28 న రాత్రి సుమారు 9 గంటల సమయంలో వెంకటేశ్వరనగర్ లోని తన నివాసంలో అనిల్ ఒంటరిగా మద్యం సేవిస్తుండగా నరసింహ, అతని స్నేహితులైన రాజు,సంజూ లు కలిసి మద్యం సేవించారు. మద్యం సేవించిన అనిల్ మత్తులో జారడంతో మద్యం బాటిల్ పగలగొట్టి పాటు ఛాతిపై కడుపులో పొడవడంతో పాటు,యాక్సా బ్లేడుతో గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. మల్లేష్ ముందుగా 50 వేల ఒప్పందంలో భాగంగా రూ.30 వేలు పంపింది.దీంతోపాటు రాజు సంజీవ్ లకు రూ 20 వేలు పంపించింది.కృష్ణవేణి ఆమె కుమారుడు ధనరాజ్‌ను అక్కడికి పిలిపించి చట్నీ తయారు చేయడానికి భాగ్యలక్ష్మి ఇంటికి తీసుకువచ్చింది.అక్కడ కృష్ణవేణి అనిల్ మృతదేహాన్ని చూసి కుప్పకూలింది. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడానికి ప్రయత్నించింది. అయితే భాగ్యలక్ష్మిమల్లేష్ లు.. అనిల్ కృష్ణవేణితో సంబంధం ఉందని అందుకే తన హత్య చేశామని నేలను కడిగి శుభ్రం చేయమని ఆమెను బెదిరించారు.మృతదేహాన్ని అక్కడ నుంచి సమీపంలోని ప్రయివేటు హాస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.ఇదిలా ఉండగా మరో స్నేహితుడు అంబులెన్స్ డ్రైవర్ సురేష్ జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ కే.క్రాంతి కుమార్,డిఐ.అంజయ్య,ఎస్సైలు శంకర్,రంజిత్ రెడ్డి,పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసు బృందాలుగా ఏర్పడి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు నిందితులు రాజు,సంజూ లను కూడా అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిల్ వాహనాలు, హత్యకు ఉపయోగించిన ఆయుధాలు,రక్తం మరకలతో తడిసిన దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఇద్దరు విద్యార్థులు





నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇటీవల విడుదలైన ట్రిపుల్ ఐటీ బాసర ప్రవేశానికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లి నుంచి ఇద్దరు విద్యార్థులు మనిదీప్ తివారీ, బుక్య నితిన్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన ఈ ఇద్దరు విద్యార్థులు పదవ తరగతి 2023-24 లో తమ ప్రతిభను చాటి 9.8, 9.7 జీపీఏ సాధించి, పాఠశాల టాపర్‌లుగా నిలిచారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసరలో, జీపీఏ ఆధారంగా ఎంపిక చేసే ట్రిపుల్ ఐటీ కోర్సుకు పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ పాఠశాల పూర్వ గణిత ఉపాధ్యాయులు పర్మగళ్ళ నర్సింహులు, విద్యార్థులను అభినందించి.. భవిష్యత్తులో ఉన్నత విద్యలో కూడా రాణించి.. అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

విద్యుత్ అంతరాయం

- రూ.6 కోట్ల వ్యయంతో విద్యుత్ మరమ్మతులు
- ప్రజలు సహకరించాలి
- మేడ్చల్ డీఈపీ శ్రీనాథ్ రెడ్డి

నవతెలంగాణ-శామీర్ పేట్

శామీర్ పేట్, లాలేగడి మలక్ పేటలో గల 132/33 కేవీ సబ్‌స్టేషన్ 30 మెగావాట్స్ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ని 6 కోట్ల వ్యయంతో మార్చే పనులు జరుగుచున్న సందర్భంగా, నేటి నుంచి 10వ తేదీ వరకు నిర్వహణ పనుల కారణంగా, తుర్కపల్లి జినోమ్ వ్యాలీ ఇండస్ట్రీయల్ ఏరియా, శామీర్‌పేట్ మండలం, మూడుచింతల పల్లి మండలం, మేడ్చల్ మండలంలో ఉన్న గృహ, కమర్షియల్ ఇండస్ట్రియల్ ఏరియా పలు ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులకు లోడ్ మార్చే క్రమంలో అంతరాయం కలిగినచో సహకరించాలని మేడ్చల్ విద్యుత్ శాఖ డీఈ పి. శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

- బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్



నవతెలంగాణ-బాలానగర్

రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారిపై కేసు నమోదు చేసి, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్ హెచ్చరించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఐడీపీఎల్ ప్రాంతంలో నైపర్ ఇన్‌స్టిట్యూట్ ఫార్మసిటికల్ ఎడ్యుకేషన్ వద్ద రాంగ్ రూట్లో వాహనాలు నడిపి ఇబ్బందులకు గురిచేస్తున్న వారిని బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఐడీపీఎల్ నైపర్ వద్ద వాహనాలు నడిపి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. అందుకొరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని అన్నారు. ఈ మేరకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి రాంగ్ రూట్లో వచ్చిన వాహనాలను అదుపులోనికి తీసుకుని వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. ఇటీవల శోభన కాలనీ, ఐడీపీఎల్ తదితర ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ లో 8 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి, విజయనగర్ కాలనీలోని పోచమ్మ ఆలయంలో జరిగిన మండల పూజ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

పాము కాటుకు వ్యక్తి మృతి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పాము కాటుకు గురైన వ్యక్తి మృతి చెందిన సంఘటన అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం లస్కర్ గూడ గ్రామానికి చెందిన బిజిలి ప్రవీణ్ కుమార్ అలియాస్ ప్రవీణ్ (28) స్థానికంగా ఉన్న వ్యవసాయ పొలంలోకి పనిమీద జూన్ 20 న వెళ్లి వెంటనే తిరిగి ఇంటికి చేరాడు. తనకు కుడి కాలుపై ఒక వైపర్ పాము కరిచిందని కుటుంబ సభ్యులకు చెప్పాడు. వెంటనే అతని భార్య, మేనమామ బిజిలి కిష్టయ్య నాటు వైద్యం కోసం ఇబ్రహీంపట్నం తీసుకెళ్లి రెండు రోజులు అక్కడే ఉండి చెట్ల ఆకుల పసరు పోస్తూ వైద్యం చేయించారు. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో జూన్ 22 న హయత్ నగర్ లోని సన్ రైజ్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ కూడా ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు చెప్పారు..

రామంతపూర్‌లో ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు

నవతెలంగాణ-ఉప్పల్



జీహెచ్ఎంసీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతపూర్‌లో గణేష్ నగర్, శ్రీనగర్ కాలనీలో ప్రధాన రహదారి వెంబటి ఫుట్ పాత్ ఆక్రమణలను ట్రాఫిక్, అధికారులు జీహెచ్ఎంసీ ఉప్పల్ ఉప కమిషనర్ ఆంజనేయులు , టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ, ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ, నిబంధనలకు విరుద్ధంగా, ఆక్రమణలు కొనసాగిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ టీపీఓ సురేష్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు



డార్క్‌స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలి

- వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ వద్దు
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ వహించవద్దని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఈ.ఈ.ఎస్.ఎల్ ప్రతినిధులు, అడిషనల్ కమిషనర్‌లతో వీధిదీపాల నిర్వహణపై కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాత్రి సమయంలో వీధి దీపాలు వెలుగకపోతే ప్రజలు ఇబ్బందులు పడతారని, వెంటనే స్ట్రీట్ లైట్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిటీలో డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్ష కాల నేపథ్యంలో వెంటనే మరమ్మతులు చేసి చీకటి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన ప్రకారంగా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీని ఆదేశించారు. అగ్రిమెంట్ ప్రకారం అన్ని సమకూర్చుకోవాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. బోనాల పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా అదనపు వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ.ఈ.ఎస్.ఎల్ ప్రతినిధులు, అడిషనల్ కమిషనర్ ఎలక్ట్రిసిటీ సత్యనారాయణ, ఈ.ఈ మమత, ఇన్చార్జి యస్.ఈ సంతోష్, ఎఈ దివ్య తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు వచ్చే భక్తులకు
ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఈ నెల 7న నిర్వహించనున్న ఆషాడ మాసం బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం గోల్కొండ కోటలోని ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయాన్ని కలెక్టర్ సీపీతో కలిసి సందర్శించారు. ఈనెల 7న గోల్కొండ కోటలో తొలి పూజ ప్రారంభమవుతున్నందున ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. పారిశుధ్యం బాగుండాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ఉత్సవాలు శాంతియుతంగా జరిగేలా పీస్ కమిటీ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి, విశ్వజిత్ ప్రసాద్ డిప్యూటీ కమిషనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఆర్డీవో మహిపాల్, తాసిల్దార్, వివిధ శాఖల అధికారులు పీస్ కమిటీ సభ్యులు, ఉత్సాహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

స్కూల్ సిలబస్ ప్రకారం నెలవారి కార్యక్రమాలు అంగన్‌వాడి కేంద్రాల్లో చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం గోల్కొండ బాపునగర్ మందిర్ బస్తీ అంగన్‌వాడి కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వారు పిల్లలతో కాసేపు సరదగా మాట్లాడారు. ప్రీస్కూల్ సిలబస్ ప్రకారం నెల వారి ఆక్టివిటీస్ అన్ని కేంద్రంలో చేయించాలని కలెక్టర్ సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహించే విషయంలో బలోపేతం చేసే విధంగా శిక్షణ, మీటింగ్స్ పెట్టాలని ఆదేశించారు. కేంద్రం వద్ద ఉన్న టాయిలెట్స్ రిపేర్‌కి ఎస్టిమేషన్ ఇవ్వాలని సూచించారు. కేంద్రంలో ఉన్న 4రకాల గ్రోత్ మానిటరింగ్ పరికరాల పని తీరుని గమనించారు. పిల్లలను స్కూల్ రెడీనెస్ ఆక్టివిటీలో బాగా ట్రైన్ చేయాలనీ సూచించారు. వీలైన చోట్ల ఆధార్ క్యాంప్స్ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి, ఈ.అక్కేశ్వర్ రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విద్య, అంగన్‌వాడీ కార్యకర్త జయంతి రాణి తదితరులు పాల్గొన్నారు.

వారాసిగూడలో వాచ్‌మెన్ దారుణ హత్య

నవతెలంగాణ-ఓయూ

వాచ్‌మెన్ దారుణ హత్యకు గురైన ఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వారాసిగూడలో చోటుచేసుకుంది. చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్మండి డివిజన్ పరిధిలోని ఉప్పరబస్తీలో ఓ వ్యక్తి భవన నిర్మాణాన్ని చేపడుతున్నాడు. చివరి దశకు చేరుకున్న ఆ భవనంలో రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల ప్రాంతానికి చెందిన రామచంద్రయ్య(45)వాచ్‌మెన్ గా పనిచేస్తున్నాడు. రామచంద్రయ్య, స్వరూప దంపతులు. వీరికి ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. ఉదయాన్నే భవనం దగ్గరికి వచ్చిన నిర్మాణదారుడు శుక్రవారం ఉదయం రామచంద్రయ్య రెండో అంతస్తులో విగతజీవిగా పడి ఉండడాన్ని గమనించాడు. వెంటనే ఆయన చిలకలగూడ పోలీసులకు సమాచారాన్ని అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరు కుని పరిశీలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. అయితే సదరు భవనంలో రామచం ద్రయ్యతో పాటు బండలు వేసే వ్యక్తి, మరో వాచ్‌మెన్ ఉంటారని తెలుస్తున్నది. వీరు ముగ్గురు గురువారం రాత్రి మద్యం సేవించారని,మద్యంమత్తు లో వారి మధ్యలో ఫోన్ విషయమై గొడవ జరగడంతో రామచంద్రయ్యను కోపంలో రాడ్‌తో కొట్టినట్టు ఆరోపణలు వస్తున్నాయి. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

మూడు నిమిషాలలో ఆరు కిలోమీటర్లు...

నవతెలంగాణ-బంజారా హిల్స్



జీవంధన్‌లో భాగంగా ఊపిరితిత్తులను శుక్రవారం గ్రీన్ ఛానల్ ద్వారా సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి నుంచి హైటెక్ సిటీ యశోద ఆస్పత్రికి తరలించారు. అయితే ఉదయం 10:45 గంటలకు సుమారు 47 సంవత్సరాల రోగి బల్ల సరస్వతి నుంచి అంబులెన్స్ (నెంబర్ టీఎస్ 02 యూఏ 9349)లో తరలించారు. బంజారాహిల్స్ ప్రాంతంలో నాగార్జున సర్కిల్ ఎస్ఎన్‌టీ నుంచి పార్కింగ్ స్లాట్ 2, జూబ్లీ చెక్‌పోస్ట్ వరకు సుమారు 6 కిలోమీటర్ల ను అంబులెన్స్ 3 నిమిషాల్లో వెళ్లేలా మార్గాన్ని ఏర్పాటు చేశామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

8, 9 తేదీల్లో గ్రూప్ 2 ఉచిత గ్రాండ్ టెస్ట్

- ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ సివిల్ సర్వీస్ అకాడమీలో జులై 8, 9 తేదీలలో గ్రూప్ 2కు సంబంధించిన మోడల్ టెస్టును నాలుగు పేపర్లుగా నిర్వహిస్తున్నామని సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్ తెలియజేశారు. 8వ తారీఖున మొదటి, రెండో పేపర్లను, 9వ తారీఖున మూడవ, నాలుగో పేపర్లను సివిల్ సర్వీస్ అకాడమీ ప్రాంగణంలో ఉచితంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ వారి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ గ్రాండ్ టెస్టును ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. దీనికి సంబంధించిన అప్లికేషన్‌ను ఓయూ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, అప్లికేషన్ ఉచితంగా సివిల్ సర్వీస్ అకాడమీలో శనివారం సాయంత్రం లోపు సమర్పించాలని కోరారు. ఓయూలో అడ్మిషన్ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ఈ పరీక్ష రాసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాలకు శనివారం సాయంత్రంలోపు ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీని సంప్రదించాలని కోరారు.

జి. నారాయణమ్మ కాలేజీలో
ఇన్నోవేషన్ సెల్, ఈసీఈ డిపార్ట్‌మెంట్ స్టార్టప్ కాంపిటీషన్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

జి నారాయణమ్మ కాలేజీలో శుక్రవారం ఇన్నోవేషన్ సెల్, ఈసీఈ విభాగం వారు స్టార్టప్ కాంపిటీషన్ వెంచర్ క్వెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె రమేష్ రెడ్డి, డాక్టర్ సరస్వతి పాటిక్, సీఈఓ ఏఐసీ ఫౌండేషన్ డాక్టర్ కే రజిని, హెచ్ఓడీ ఈసీఈ ఆరాధన, ఏఐసీటీం వేదికను అలంకరించారు. కోఆర్డినేటర్ డాక్టర్ సి పద్మజ స్వాగత ప్రసంగంతో వెంచర్ క్వెస్ట్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే రమేష్ రెడ్డి స్వాగత ప్రసంగం చేశారు. తాజా యుహాత్మక కార్యక్రమాలు మరెన్నో జరపాలని యువతులను ప్రోత్సహించారు. ఉద్యోగాలను అన్వేషించే వాళ్లుగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించేవారుగా మారాలని సూచించారు. డాక్టర్ కే రాగిణి, డాక్టర్ కే కళ్యాణి, ఈవెంట్ పై సంక్షిప్త నివేదిక ఇచ్చారు. డాక్టర్ శాశ్వత సృజనాత్మక ఐడియాలను ఎలా వివరించాలో ప్రజెంటేషన్ ఇచ్చారు. 60 మందికి పైగా వివిధ కాలేజీల నుంచి విద్యార్థినులు కాంపిటీషన్‌లో పాల్గొన్నారు. ఉత్తమ ఆలోచనలకు బహుమతులు అందజేశారు. పార్టిసిపెంట్లు అనర్గళంగా, స్పష్టంగా వారి బిజినెస్ మోడళ్లను వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.



బొగ్గు గనులు సింగరేణికే కేటాయించాలి

- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీనివాస్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌కు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వేలంపాటను ఆపి వెంటనే బొగ్గు గనులు మొత్తం సింగరేణికే కేటాయించాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బొగ్గు గనుల ప్రయివేటీకరణ ఉపసంహరించుకోవాలని వామపక్షాల పిలుపులో భాగంగా లకిడికపూల్ వద్ద గల సింగరేణి కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ధర్నాలో సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సింగరేణి క్యాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ అన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం సింగరేణిలో 40,000 మంది పర్మినెంట్ కార్మికులు మరో 26,000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రికార్డు స్థాయిలో తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గులు ఉత్పత్తి చేస్తున్నది సింగరేణి అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల బొగ్గు రేటు పెరిగి, కరెంటు రేటు పెరిగే అవకాశం ఉందని, సామాన్య ,పేద, మధ్యతరగతి ప్రజల పైన భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ బొగ్గు గనుల ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పార్టీ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్, సాయిశేషగిరిరావు జే స్వామి, బి సోమేశ్, సికిందర్, భారీగా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓయూ విద్యార్థి నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-ఓయూ

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు శుక్రవారం టీజీపీఎస్సీ ముట్టడి ముట్టడి తలపెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓయూ విద్యార్థి నాయకులు అంసా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు నామ సైదులు, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్, తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఎం శ్రీకాంత్ యాదవ్, టీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్ యాదవ్, వెంపటి సురేష్, నరేష్, మురళి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులను ఓయూ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి ఓయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎన్నిసార్లు అరెస్ట్ చేసినా తమ డిమాండ్స్ నేరవేరే వరకు ఉద్యమిస్తాం అని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

న్యాయ సేవలలో ఆదుకోండి

- తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మత్తయ్య విజ్ఞప్తి

నవతెలంగాణ - బంజారాహిల్స్



గత పదేండ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న తనకు న్యాయ సహాయం చేయాలని ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు జెరూసలేం మత్తయ్య కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో ఏ4 తో పాటు మరో నాలుగు కేసులలో 2015 నుంచి నేటి వరకు కోర్టుల చుట్టూ తిరుగుతున్న తనకు న్యాయ సహాయం చేసి ఆదుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. నాటి నుంచి నేటి వరకు అవే కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతున్న తనకు కనీసం కోర్టు ఖర్చులకు కూడా చిల్లిగవ్వ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రేపు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తన అంశం కూడా చర్చించి తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వారు స్పందించకపోతే న్యాయ పోరాటం చేస్తానని మత్తయ్య తెలిపారు.



పరశురాంను సన్మానించిన సిబ్బంది

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు లో కారుణ్య నియామకాలు కోసం ఎంపీ ఈటెల రాజేందర్‌తో కలసి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ దష్టికి తీసుకుపోయినందుకు కంటోన్మెంట్ సిబ్బంది యూనియన్ ప్రధాన కార్యదర్శి, బీజేపీ నాయకుడు ఆరేపల్లి పరశురామును ఉద్యోగులు సన్మానించారు. కారుణ్య ఉద్యోగాల కోసం అధికారులతో ఒప్పించిన పరశురాంను శుక్రవారం వారు ఆత్మీయంగా కలసిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యలను కూడా రక్షణ శాఖ మంత్రి దష్టికి తీసుకు పోయినందుకు సిబ్బంది కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మురళీ, రాజేష్, రాజేందర్, నిరంజన్, దుర్గ, మహేష్, శ్రీను పాల్గొన్నారు

అగ్రస్థానంలో ఉండేందుకు విద్య తోడ్పడుతుంది




- డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని

నవతెలంగాణ-కంటోన్మెంట్

సమాజంలో నేడు విద్య ఎంతో ప్రాచుర్యాన్ని పొందిందని ముందు పోటీ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేందుకు విద్య ఎంతో తోడ్పడుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని మల్లు అన్నారు. శుక్రవారం మడ్ ఫోర్డ్ ప్రభుత్వ పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మెన్ కృష్ణ పాడిశెట్టి ఆధ్వర్యంలో, అభిబస్ సహకారంతో 10 కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం సతీమణి నందిని మల్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్లు పంపిణీ చేస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. సాంకేతిక రంగంలోనూ విద్యారంగంలోనూ ఎన్నో మార్పులు వస్తున్నాయని నేటి అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు మారుతూ పోటి ప్రపంచంలో విజయాన్ని సాధించాలని కోరారు ఉన్నత ప్రమాణాలతో మంచి భవిష్యత్తు పొందాలని ఆమె చెప్పారు, విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఆమె తెలిపారు. అనంతరం బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, తమ సంస్థ కూడా విద్యార్థులకు చేయూతనందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పాడైపోయిన కంప్యూటర్లు తమ సంస్థకు ఇస్తే వాటిని రిపేర్ చేసి, కొన్ని సాఫ్ట్‌వేర్ లను అమర్చి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .



హైదరాబాద్ జిల్లాలోని 7జోన్ల పోలీస్ అధికారులు. పిస్ కమిటీ సభ్యులతో బోనాలు, మొహరం ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లుపై బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహకారం పోలీసులకు అందించాలని అన్నారు. అదనపు సీపీలు విక్రమ్ సింగ్ మాన్, పి. విశ్వప్రసాద్ , వి.సత్యనారాయణ, డీసీపీలు, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ పీస్ వెల్ఫేర్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ హాఫీజ్ ముజఫర్ హుస్సేన్, అల్ జోన్స్ జనరల్ సెక్రటరీ కిషన్ శర్మ, సౌత్ జోన్ ప్రెసిడెంట్ ఖాజా అబ్దుల్ మొయిజ్, డాక్టర్ జయిన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు, మునీర్ క్వాద్రీ, ఆల్ జోన్స్ యూత్ వింగ్ సెక్రటరీ, ఆర్గనైసింగ్ సెక్రటరీ సి. ధర్మేందర్ రావ్, అన్ని జోన్ల ప్రెసిడెంట్ , జనరల్ సెక్రటరీలు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆలయాల్లో అన్నదానాలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, జయనగర్ చౌరస్తా నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ముదిరాజ్, దుర్గయ్య, రామారావు, అజిత్, నర్సింహా, జహంగీర్, మారుతీ గౌడ్. పాల్గొన్నారు. చిన్నతోకట్ట ఆలయం వద్ద జాజుల విట్టల్ రావు, విజయలక్ష్మి, సాయి, క్రాంతి, హరిహంత్, జనపాల శేఖర్, నర్సింగ్ రావు, వినీత్, శివ, రవి, రామ్ ముదిరాజ్. పాల్గొన్నారు. జయనగర్ చౌరస్తా లోని నల్లపోచమ్మ ఆలయం వద్ద రామ్ గౌడ జంపన రవి, శశిధర్ గౌడ్, పవన్, వరప్రసాద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. .

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ మోడీ నినాదం కాదు



- రిటైర్డ్ జడ్జి నిమ్మ నారాయణ, హైకోర్టు అడ్వకేట్ ఇనుగాల భీమ రావు

నవతెలంగాణ - బంజారాహిల్స్

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదం మొట్ట మొదటగా లోక్ జనశక్తి పార్టీ అధినేత దివంగత నేత రామ్ విలాస్ పాశ్వాన్ ప్రవేశపెట్టారని.. అది కేంద్ర ప్రభుత్వమైన బీజేపీది గానీ ప్రధాని మోడీది గానీ కాదని రిటైర్డ్ జడ్జి నిమ్మ నారాయణ,హైకోర్టు అడ్వకేట్ ఇనుగాల భీమ రావు తెలిపారు. ఎల్‌జేపీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లోరామ్ విలాస్ పాశ్వాన్ 78 వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు రామ్ విలాస్ పాశ్వాన్ పేద ప్రజలకు చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. కేక్ కట్ చేశారు. తొమ్మిది సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా పేద ప్రజల, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దివంగత నేత రామ్ విలాస్ పాశ్వా న్ జయంతిని సోషల్ జస్టిస్ డేగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర శాఖ విజ్ఞప్తి చేసింది.

అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దేశం మొత్తంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన బీహార్ నుండి అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని లా పట్టా పుచ్చుకుని, అనంతరం పోలీస్ అధికారిగా, దళిత బహుజన ఫ్రంట్ ను ఏర్పాటు చేసి రాజకీయాలలో చేరి ప్రజల సేవకు రామ్ విలాస్ పాశ్వాన్ అంకితమయ్యారన్నారు. రామ్ విలాస్ పాశ్వాన్ అందరివాడని.. ఆయన హయాంలోనే మండల్ కమిషన్‌ను అమలు పరిచి బీసీలకు న్యాయం చేశాడన్నారు. మూల వాసులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించడమే కాకుండా రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ మహనీయుడు రక్షణ కల్పిస్తే, ఎస్సీ, ఎస్టీ చట్టం తో మరింత భద్రత కల్పించింది రామ్ విలాస్ పాశ్వాన్ అన్నారు. మరణించే వరకు కూడా పేదల సంక్షేమం కోసం పాశ్వాన్ పాటుపడ్డారని తెలిపారు.రైతుల, కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాల రూపకల్పనలో పాశ్వాన్ కృషి మరువలేనిది అన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అందరికి ఒకేలా మెడికల్ సౌకర్యం, యూనిఫామ్, చివరికి కాళ్లకు ధరించే బూట్లు కూడా పాశ్వాన్ హయాంలో కేటాయించినవే అని వారు తెలి పారు.పేద ప్రజల పక్షపాతి అయిన పాశ్వాన్ జయంతిని సామాజిక న్యాయ దినోత్సవం గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ ఇ. భీమ రావు, రిటైర్డ్ జడ్జి నిమ్మ నారాయణ తో పాటు భూపాల్,పరశురామ్,శంకర్,ఎ ఎస్ శ్రీనివాస్, సి బి.ప్రసాద్,గుంటి నగేష్,గంధం రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన నేర చట్టాల మీద విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



- ఐపీఎస్ ఎన్.రాజాశేఖరా

నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు, దేశంలో ఉన్న సిటీజన్స్ దేశంలో నూతనంగా అమల్లోకి వచ్చిన నేర చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని ఐపీఎస్, హైదరాబాద్ సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఎన్.రాజా శేఖరా సూచించారు. శుక్రవారం సాయంత్రం ఓయూ సైన్సు కళాశాల ఆడిటోరియంలో ఓయూ సైన్సు కళశాల, సెం ట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన నేర చట్టాలపై అవగాహన కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చట్టాల్లో ఉన్న పలు అంశాలపై ఆయన వివరించారు. విద్యార్థులు పలు సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అమూసుయా భారల్ , సైబరాబార్ అడ్వొకేట్ మిథున్ కుమార్ అల్లు ఈ చట్టాల పై ప్రసంగించారు. సైన్సు కళశాల ప్రిన్సిపాల్ బోయిళ్ల వీరయ్య వైస్ ప్రిన్సిపాల్స్ ప్రో.జయశ్రీ , డా.చెన్న రెడ్డి తో పాటుగా 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



అంబర్ పేట్ చే నెంబర్ ఎక్స్ రోడ్డులో రాత్రి ప్రాంతంలో కాలిపోయిన టాటా సఫారీ కారు దగ్ధమైంది. కారణాలు ఏంటని తెలియాల్సి ఉంది. కారు ఓనర్ షఫీ గా భావిస్తున్నారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిసింది. నవతెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

జూనియర్ డాక్టర్లకు గంజాయి విక్రయం..

- గంజాయి పెడ్లర్, ఇద్దరు జూనియర్ డాక్టర్లు అరెస్ట్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ వద్ద జూనియర్ డాక్టర్లకు గంజాయి విక్రయిస్తూ ఓ పాత నేరస్తుడిని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, సుల్తాన్ బజార్ పోలీసులు రైడ్స్ చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడు గంజాయి పెడ్లర్ సురేష్ సింగ్‌పై గతంలో ఐదు కేసులు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం కోఠి లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ వద్ద జూనియర్ డాక్టర్లు డాక్టర్ కె. మణికందన్, డాక్టర్ వి. అరవిందులు గంజాయి కొనుగోలు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారికి టెస్ట్‌లో పాజిటివ్ రావడంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరు జూనియర్ డాక్టర్లతో పాటు గంజాయి పెడ్లర్ సురేష్ సింగ్‌ను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి 80 గ్రాముల గంజాయి , 2 మొబైల్ ఫోన్స్ సీజ్ చేశారు. మెడికల్ కాలేజీ లో ఇంకా ఎవరైనా గంజాయి తీసుకుంటున్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశానికి సర్వం సిద్ధం

- బీఆర్ఎస్, బీజేపీకి తగ్గిన కార్పొరేటర్లు
- రసాభాసగా మారే అవకాశం
- ఈ సారైనా ప్రజా సమస్యలపై చర్చ జరిగేనా



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు జరిగే జీహెచ్ఎంసీ 9వ కౌన్సిల్ సమావేశాలు రసాభాసాగా మారే అవకాశం ఉంది. మొన్నటివరకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఇక కమిషనర్ రోనాల్డ్ రోస్ స్థానంలో కొత్తగా ఆమ్రపాలి కాట బాధ్యతలు చేపట్టారు. ఈసారి కొత్త కమిషనర్ కార్పొరేటర్లకు సమాధానాలు చెప్పనున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మేయర్‌గా గద్వాల్ విజయలక్ష్మి కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారు. దాంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌ను అడ్డుకునే అవకాశముంది. ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కౌన్సిల్‌ను బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు డిమాండ్ చేసే అవకాశముండడంతో కౌన్సిల్ సమావేశాలు గందరగోళ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది. ఇదిలావుండగా ఇప్పటికే ఎన్నికల పేరుతో కౌన్సిల్ సమావేశం ఆలస్యం కావడంతో తమ తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై చర్చించి సభలో పరిష్కారం చేసుకునే విధంగా కార్పొరేటర్లు సమావేశానికి సిద్ధమయ్యారు. ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో ఎదురయ్యే సమస్యలు, చెరువులు, నాలాల ఆక్రమణలు, పారిశుధ్యం, అక్రమ నిర్మాణాలు, జీహెచ్ఎంసీలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న అధికారుల బదిలీలు, డ్రయినేజీ సమస్యలపై ప్రధానంగా చర్చ జరగనుంది. గత 8వ కౌన్సిల్ సమావేశంలో వివిధ అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరగడంతో రెండు రోజులపాటు కౌన్సిల్ నిర్వహించారు. రెండో రోజు ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చ జరగకుండానే అర్థంతరంగా ముగించారు. అయితే ఈసారైనా ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో కౌన్సిల్ చర్చ జరుగుతుందా లేక గతంలో మాదిరిగానే ముగిస్తారా అనేది చూడాల్సి ఉంటుంది.

రెండో కౌన్సిల్ సమావేశంలో..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండో కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఇప్పటికే కౌన్సిల్ సమావేశంలో చర్చించేందుకు కార్పొరేటర్ల నుంచి పలు ప్రశ్నలను జీహెచ్ఎంసీ సేకరించింది. కార్పొరేటర్ల నుంచి సేకరించిన వివిధ అంశాల సంబంధించిన ప్రశ్నలకు ఇప్పటికే ఆయా విభాగాల నుండి సమాధానాలు సిద్ధం చేశారు. వాటిలో 20 ప్రశ్నలను కౌన్సిల్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. కార్పొరేటర్లకు ఉన్న అనుమానాలపై అధికారుల నుంచి కౌన్సిల్ సమాధానాలు తీసుకోనుంది. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలి కౌన్సిల్ సమావేశం ఏర్పాట్లపై అధికారులతో ఇప్పటికే రివ్యూ చేశారు. కౌన్సిల్ సమావేశం ఎజెండా అంశాలపై చర్చించారు. కౌన్సిల్‌లో తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రశ్నలకు అవసరమైన సందర్భంలో సమాధానాలు ఇచ్చేందుకు పూర్తి సమాచారం తోనే రావాలని జోనల్ కమిషనర్లు, సంబంధిత అధికారులకు ఆదేశించారు.

వారు మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారో

ప్రస్తుతం సభలో బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల సంఖ్య తగ్గింది. బీజేపీకి 47 మంది కార్పొరేటర్లుండగా ప్రస్తుతం 39 ఉన్నారు. ఇక బీఆర్ఎస్‌కు 56 మంది కార్పొరేటర్లు ఉండగా ప్రస్తుతం 47 మంది ఉన్నారు. ఎంఐఎంకు గతంలో 44 మంది కార్పొరేటర్లుండగా ప్రస్తుతం 41మంది ఉన్నారు. 44 మంది ఎంఐఎం కార్పొరేటర్లలో ఇద్దరు గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందగా మరో కార్పొరేటర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇక కాంగ్రెస్ పార్టీకి గతంలో ముగ్గురు సభ్యులుండగా ప్రస్తుతం 19 మంది కార్పొరేటర్లయ్యారు. అన్ని పార్టీలు కలుపుకుని 148 మంది కార్పొరేటర్లుండగా, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎక్స్ అఫీషియో మెంబర్లుగా ఉన్నారు. ఇదిలావుండగా కౌన్సిల్ సభను నడిపే మేయర్, డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గతంలో లాగా బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు ఇచ్చినట్టుగా ఇప్పుడు కూడా ప్రాధాన్యత ఇస్తారా లేదా అనే అంశాలు హాట్ టాపిక్ అయ్యింది. ఇక ఎంఐఎం, కాంగ్రెస్ ప్రభుత్వానికి సానుకూలంగా వ్యవహరించడం వల్ల కౌన్సిల్‌లో ప్రభుత్వంపై ఏకపక్షంగా దాడి చేస్తుంది అనుకోవడానికి అవకాశం లేదు. బీజేపీ కార్పొరేటర్లతో పాటుగా బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్‌లకు మాట్లాడేందుకు మేయర్ ఎంత సమయం ఇస్తారో అనేది చూడాల్సి ఉంది.

ఆ సమస్యలపై ఎలా స్పందిస్తారో

గత ప్రభుత్వంలో శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, అడ్వర్టైజ్మెంట్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించడంతో మేయర్ ప్రత్యేకమైన కమిటీలను వేశారు. అయితే వాటిపై ఇప్పటివరకు ఎలాంటి సమాధానం రాలేదు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హాడ్ హాక్ కమిటీల సమావేశాన్ని కౌన్సిల్‌కు ఒక రోజు (గురువారం) ముందు ఏర్పాటు చేశారు. ఇప్పుడు జరగబోయే కౌన్సిల్ సమావేశాల్లో ఆ విషయాలను కచ్చితంగా కార్పొరేటర్లు లేవనెత్తనున్నారు. అప్పుడు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మేయర్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. దాంతో ఆ విషయాలపై ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంటుంది. ఇక ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా జీహెచ్ఎంసీ పనితీరులో ఎలాంటి మార్పులు జరగలేదని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సానిటేషన్ విషయంలో గతంతో పోల్చితే ఇప్పుడు అధ్వానంగా తయారైందని కార్పొరేటర్లు కౌన్సిల్‌లో ప్రశ్నించనున్నారు.

హైదరాబాద్ కలెక్టర్, జిల్లా అధికారుల ఫోన్ నెంబర్లు మార్పు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు మారాయి. ఈ మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఈ.వెంకటా చారి ఒక ప్రకటనలో తెలిపారు. సిగ్నలింగ్, ఇతర సాంకేతిక కారణాల వల్ల బీఎస్ఎన్ఎల్ నుంచి ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌కు అధికారుల ఫోన్ నెంబర్లు మార్చినట్టు ఆయన తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఇతర జిల్లా రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బందికి కేటాయించిన నెంబర్లు ప్రకటించారు. జిల్లాలోని ప్రజలు, అధికారులు కలెక్టర్, ఇతర జిల్లా అధికారులను పాత నెంబర్లతో కాకుండా కొత్త నెంబర్ల ద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లాలోని అధికారుల కొత్త నెంబర్ల వివరాలు ఇలా ఉన్నాయి.

కలెక్టర్ : 9063423927
అదనపు కలెక్టర్(ఆర్): 9063423928
అదనపు కలెక్టర్(ఎల్‌బీ): 9063423929
డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ : 9063423930
ఎస్‌డీసీ లా ఆఫీసర్: 9063423932
కలెక్టరేట్ ఏఓ : 9063423935
ఆర్డీవో హైదరాబాద్: 9063423936
ఆర్డీవో సికింద్రాబాద్: 9063423937

యూపీఎస్సీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ వెంకటాచారి




నవతెలంగాణ-సిటీబ్యూరో

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓఎంఆర్ ఆధారిత పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని హైదరాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఈ.వెంకటాచారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో 7న నిర్వహించనున్న యూపీఎస్సీ ఓఎంఆర్ ఆధారిత ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో), పర్సనల్ అసిస్టెంట్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఈఎస్‌ఐసీ), నర్సింగ్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపై కో-ఆర్డినేటింగ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూపీఎస్సీ ఓఎంఆర్ ఆధారిత పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని మొత్తం 37 సెంటర్లలో ఉదయం 9:30 గంటల నుంచి 11.30 గంటల వరకు జనరల్ ఎబిలిటీ టెస్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4గంటల వరకు నర్సింగ్ పరీక్ష నిర్వహించినట్టు ఆయన తెలిపారు. యూపీఎస్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ అధికారులు పరీక్ష కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 30 నిమిషాల ముందే గేటు మూసివేస్తామని, అభ్యర్థులు ఈ అడ్మిట్ కార్డ్ తో ముందుగానే పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో యూపీఎస్సీ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్, పరీక్షల నిర్వహణకు 37మంది సూపర్‌వైజర్లు, 37 మంది స్థానిక తనిఖీ అధికారులు, 9 మంది రూట్ ఆఫీసర్లు, కోఆర్డినేటింగ్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి మహంకాళి అమ్మవారి ఘటోత్సవాలు

- 21న బోనాలు.. 22న రంగం
- భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు : ఈవో మనోహర్ రెడ్డి
- బంగారు బోనం సమర్పించనున్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరలో భాగంగా ఈ నెల 7వ తేదీ నుంచి ఘటోత్సవాలు ప్రారంభమవుతాయని దేవాలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనువంశిక ధర్మకర్త సురిటి కామేష్, ప్రధాన అర్చకులు రామతీర్థ శర్మల తో కలిసి ఆయన మాట్లాడారు. 7వ తేది ఆదివారం మధ్యాహ్నం అమ్మవారి ఘటం అలంకరణ సామాగ్రిని దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆలయ అనువంశిక ధర్మకర్తలకు అందిస్తారని దీంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. కర్బలమైదాన్ ప్రాంతంలో అమ్మవారి ఘటం అలంకరణ పూర్తి చేసికుని సాయంత్రం మేళతాళాలు, భక్తుల నృత్యాలు, కోలాటాలతో ఘటం రాత్రికి దేవాల యానికి చేరుకుంటుందన్నారు. ఘటోత్సవాల్లో భాగంగా సోమవారం నుంచి 19వ తేదీ వరకు ప్రతి రోజు ఆయా ప్రాంతాల్లో భక్తులకు దర్శనం ఇస్తుందని చెప్పారు.

21న బోనాలు-22న రంగం

బోనాల ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 21వ తేదీ ఉదయం 3.30 గంటలకు అమ్మవారికి సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు బంగారం బోనం సమర్పిస్తారని 4 గంటలకు మహా హారతి అనంతరం సాధారణ భక్తులకు దర్శనం ప్రారంభవుతుందని చెప్పారు. 22వ తేదీన ఉదయం 8.30 గంటలకు రంగం కార్యక్రమం ఉంటుందని ఇందులో ఆదివాహిత మహిళ అమ్మవారిని ఆవహించగా భవిష్యవాణి వినిస్తుందన్నారు. అటు తర్వాత 10గంటలకు అంబారీ ఊరేగింపు ఉంటుం దన్నారు. ఆదివారం. సోమవారం రాత్రి ఫలహార బండ్ల ఊరేగింపు ఉంటుందన్నారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఆయా శాఖల అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. పనులన్నీ వేగంగా జరుగుతు న్నాయని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి భక్తుడు తొండరంగా, ప్రశాంతంగా దర్శనం చేసికునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. దేవాలయం చుట్టూ మంచినీళ్ల పంపిణీ, వైద్య శిబిరాలు, విస్తృతమైన బందోబస్తు ఉంటుం దన్నారు. వృద్ధులకు వికలాంగులకు వీడి వైర్లు, బ్యాటరీ కార్లు ఏర్పాటు చేస్తున్నామని, బోనాలతో వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వై శ్రీకాంత్ దారి. కో మహేష్ కుమార్, విశాల్ సూదం, మురళి గౌడ్, మహేష్, రమేష్ యాదవ్, సవిత, సాయి సందీప్ల పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: KUKATPALLY
O.S.No.1431 Of 2022

Between:-
M/s.Saas Soft Pro Leaders Pvt. Ltd. rep.by its Manager (Finance) Srinivasa Rao ...Plaintiff.
And
Mrs.P.Foornima alias Foornima Naidu Pagadala and another. ...Defendants.

To
1)Mrs.P. Poornima alias Poornima Naidu Pagadala D/o.P.Jeevendra, W/o.Rajesh yanda age 38 yrs. Occ: Landlady,
2)P.Jeevendra, aged about 70 yrs. Occ:Retd. Govt. Emp. Both D.1 & D.2 are R/o. Plot No.594, Vivek nagar, Hyderabad-500 020 (T.S.), and also at First Floor JSP Imperia Door d.1-98/4/E/24, Patrikanagar Madhapur, Hyd-500 081 (T.S.).

Please take notice that the Plaintiff herein filed the above suit against both of you (D.1 & 2) for recovery of money, before 23-7-2024 this Hon'ble Court, and the said Suit stands posted to 19-06-2024 for your appearance. If you fail to appear before the above said Court **on 19-06-2024 at 10-30 A.M.** the case will be decided in your absence. 23-7-2024

// By the Order of the court //
M/s.S.G. Poornachander Rao
K.Gopi pesanth, Rama Rao
Advocates,
Office at: 3-2-4, First floor, R. P. Poad, Secunderabad-500 003 (TS) (Mobile No.93463 56367)

IN THE COURT OF HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.NO. 1183 OF 2023

Between:
Suresh Kumar Jain ...Plaintiff
And
Sujith Kumar Thakur ...Defendant

To,
Sujith Kumar Thakur S/o. Laxman Thakur, Aged about 55 years, Occ: Business, R/o.7-1-235/22, Prashanth Colony, Balkampet, Hyd.

Whereas the above named plaintiff has instituted the above suit against you seeking for the relief of Easement Right by way of granting perpetual injunction in respect of the below mentioned schedule of properties, as such, you are hereby summoned to appear before this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit On 19th day of July, 2024 at 10:30am., failing which the said matter will be herd and determined exparte with available evidence on record.

SCHEDULE OF PROPERTIES
SCHEDULE OF PROPERTY – A

The Open land in Sy.No.351/ఆ1/1, admeasuring 816.75sq.yds., situated at Domadugu village, Gummadidala mandal, Sangareddy district.

Bounded by:
North : Land of Chinthala Sathyanarayana. Neighbour's land.
South: 30' Road.
East : Property purchased by Monika Jain.
West : Survey No.351/Part.

SCHEDULE OF PROPERTY – B

The 30' Road at the south side of the aforementioned property, which passes through the Sy.No.351 & 352 of Domadugu village, Gummadidala mandal, Sangareddy district.

Bounded by:
North: M/s. Fibro Packs Pvt. Ltd., Land of Plaintiff, Land of Monika Jian and Land of others.
South: M/s. Pragati Polymers.
East : Agricultural land in Sy.No.366.
West : Existing 40' Road.

(BY ORDER OF THE COURT)
M.SATISH B.Com., LL.B.
ADVOCATE
Office: Villa No.17, DevPrime Villas, Patancheru, Sangareddy district. Pin: 502 319.
Mob: +91 99480 59716
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE IV TH ADDL. SENIOR CIVIL JUDGE R.R.DISTRICT : AT:L.B.NAGAR
I.A.No.1797 of 2019
IN
O.S.No.2702 of 2019

Between:-
Smt.Paidi Vijaya and others Resp.byGPA holder M. Anil Kumar ...Petitioners/Plaintiff
And
V.Narayana Rao and Others ...Respondents/Defendants

To,
P.Radhika Reddy, D/o.PLN Reddy, Aged about 42Yrs, Occ: Business, R/o.H.No.1-150, West Maredpally, Secundarbad. ...Respondent/Defendant No.7

Please take notice that the Plaintiff filed the above Suit for Injunction and IA. No. 1797 of 2019 for not to interfere into the Petition schedule property against Respondents / Defendants & in the said case you arrayed as Respondents/ Defendant No.7 where in you are required to enter appearance personally or through an Advocate **on 08-08-2024 at 10:30 A.M.** in the above said Court, failing which the matter will be decided basing on the documents available on record in your absence.

//By Order of the Court//
PATLOLLA SUDHARSHAN REDDY
ADVOCATE & ASSOCIATES,
O/o. Flat No.101, Devi Mid-Town, Suncity, Hydershakote, Hyd-500091.

IN THE COURT OF THE HON'BLE IV TH ADDL. SENIOR CIVIL JUDGE R.R.DISTRICT : AT:L.B.NAGAR
O.S.No.2702 of 2019

Between: -
Smt.Paidi Vijaya and others Resp.byGPA holder M.Anil Kumar ...Plaintiff
And
V.Narayana Rao and Others . ...Defendants

To,
P.Radhika Reddy, D/o.PLN Reddy, Aged about 42Yrs, Occ: Business, R/o.H.No.1-150, West Maredpally, Secundarbad. ...Defendant No.7

Please take notice that the Plaintiff filed the above Suit for Injunction against Defendants & in the said case you arrayed as Defendant No.7 where in you are required to enter appearance personally or through an Advocate **on 08-08-2024 at 10:30 A.M.** in the above said Court., failing which the matter will be decided basing on the documents available on record in your absence.

//By Order of the Court//
PATLOLLA SUDHARSHAN REDDY
ADVOCATE & ASSOCIATES,
O/o. Flat No.101, Devi Mid-Town, Suncity, Hydershakote, Hyd-500091.

IN THE COURT OF THE HON'BLE IX ADDL.DIST. JUDGE R.R.DIST AT::L.B.NAGAR:
I.A.No. 1120 of 2022
In
O.S.No. 1599 of 2022.

BETWEEN:
L.Chandra Prakash and another ...PETITIONERS/PLAINTIFFS
AND
Krishnaiah and others ..RESPONDENTS/DEFENDANTS

NOTICE

To
B.Rukmini W/o.Swamy Aged about 60years Occup: House-Hold R/o.H.No.4-55 Vanasthali Puram Hyderabad.

Take notice that the above named Petitioners/Plaintiffs filed the above suit for Partition and along with Injunction Petition also. The Petition is coming for your appearance and Counter on 31-7-2024 at about 10-30 A.M in the above Hon'ble court. If you are failed to appear on the said date and time before the court either in person or through an Advocate, the matter will be decided on the material available in the file.

/BY ORDER OF THE COURT//
S. N. CHARY,
S. ADITHYA AND
A.LAXMINARAYANA
ADVOCATES,
D.No.48-559 Ganesh Naar Chintal, HYDERABAD.

IN THE COURT OF HON'BLE Vth JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT:: AT HYDERABAD
I.A.NO.700 OF 2023
IN
O.S.NO: 2140 OF 2023

Between:
Kommineni Nageswara Rao ...Petitioner/Plaintiff
AND
Bolagani Ram Mohan Rao ...Respondent/Defendant

To,
Bolagani Ram Mohan Rao S/o Koteswara Rao Aged about 39Yrs Occu: Employment R/o Plot No.6, Vasavi Co-operative Housing SocietyPragathinagar, Opp. JUTU Kukatpally Medchal-Malkajgiri District PIN-500090 ...Respondent/Defendant

Take Notice that the Petitioner/ Plaintiff has filed O.S.No. 2140 OF 2023 and I.A NO.700 OF 2023 for Permanent Injunction against you. But in spite of sending notice by registered post you have failed to appear before this Hon'ble court to answer the claim of the Petitioner/ Plaintiff. You are hereby directed to appear before this Court **on 22-07-2024 at 10.30 AM** personally or through advocate to answer the claim of the petitioner/Plaintiff in default, the matter will be taken up, heard and decided exparte in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/- G.Chandra Sekhar,
Advocate,
Flat No:201, Ravi Teja Apartments Near Almas Hotel S.R.Nagar Hyd-500038 Ph.No: 8639131906 /9059101914

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV M.M.COURT; R.R.DIST,AT; HAYATHNAGAR
O.S.NO.457 OF 2024

BETWEEN:
1.Bolisetti Nalini, W/O. B.Srinivas, D/O.Ranga Papaiah Aged about 47yrs, occ: House hold, R/O.7-814 Bangarugadda, Ward No.32, Miryalguda, Nalgonda , Telangana- 508207
2.Koppuravuri Rajeswari, W/O. KoppuravuriMurali Krishna, D/O. Ranga Papaiah, Aged about 45yrs, occ:House holdR/O. 6-6-221/B, Ravindranagar, Nalgonda , Telangana- ...Plaintiffs
AND
1.Koru Krishna, S/O.Koru Ramulu, aged about 47yrs, occ; Business, R/O.H.NO. 2-47, Koheda village, Abdullapurmet mandal, R. R.,
2.All concerned ...Defendants

TO,
All concerned
Please take notice that the above plaintiffs have filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heirs and successors of the Late Ranga Papaiah S/O.Ranga Veeraiah who died on 12-12-2023 and Ranga Vijaya laxmi, W/O.Ranga Papaiah who died on 25-6-2016, and to declare the plaintiffs are the owners and possessors of the below mentioned schedule 'A' & 'B' properties being Successors of deceased Late Ranga Papaiah S/O. Ranga Veeraiah who died on 12-12-2023 and Ranga Vijayalaxmi, W/O. Ranga Papaiah who died on 25-6-2016, , and the above case is posted **on 23-7-2024 at 10-30 a.m**. That if any person or persons having any objections, claims, interest they may appear before the Hon'ble XIV JUNIOR CIVIL JUDGE COURT; R.R.DIST,AT; HAYATHNAGAR, either in person or through an Advocate **on 23-7-2024 at 10-30 a.m.**, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE 'A' PROPERTY

All that piece and parcel of open land bearing Plot NO.594 admeasuring 202 sq yards in Sy.No958 and 959 , situated at KOHEDA village, Abdullapurmet mandal, (previous Hayatnagar mandal) Ranga Reddy, bounded by : NORTH : Plot No. 593, SOUTH :Plot No. 595 , EAST: Plot NO.591 .WEST 30' wide Road

SCHEDULE 'B' PROPERTY

All that piece and parcel of open land bearing Plot NO. 593 admeasuring 205 sq yards in Sy.No 958 and 959 , situated at KOHEDA village, Abdullapurmet mandal, (previous Hayatnagar mandal) Ranga Reddy, bounded by :NORTH :Neighbors plots, SOUTH :Plot No. 594 , EAST:Plot NO. 592 WEST ; 30' wide Road

Y.AMARENDER REDDY
K.KOTESHWER REDDY &
T.SAILAJA RANI
ADVOCATES
Office: Plot No. 94, B.N.Reddy Colony Vanasthalipuram, Hyderabad-500070
PH.NO 9848845566

IN THE COURT OF THE HON'BLE XIV JUNIOR CIVIL JUDGE R.R.DIST, AT: HAYATHNAGAR
O.S.NO.451 OF 2024

BETWEEN:
1.Bachi Reddy Raghunandan Reddy, S/O.B.Raji ReddyAged about 72yrs, occ; Retd Employee
2.Bachireddy Jyothi W/O. Katam Thirupathi Reddy , Aged about 47yrs, occ; House hold
3.Bachireddy Swathi, W/O. B.Praveen Reddy, Aged about 42yrs, occ;House Hold Nos 1 to 3 are R/O.H.NO.11-9-120/3,11-9-255(New) Vijayapuri Colony, Near Vijayapuri bhavan,Kothapet, Saroornagar,Rangareddy Dist. Telangana -500035
4.Bakaram Keerthi Reddy, W/O. Bakaram Venkat Raj Reddy, Agedabout 41yrs, occ; Household R/O.H.NO.7-59, Imamguda, Mankhal,Maheshwaram,Ranga Reddy Dist.Telangana-501359 ...Plaintiffs
AND
1.K.Venkat Reddy, S/O.Late Malla Reddy, age 83 yrs, occ; Retd employee R/O. 8-34/2/A, Vidyuth nagar, Dilsuknagar, Hyd-602
2.A.Anasuya, W/O. Nrasimha Reddy,a ge 64yrs, Occ; Housewife R/O.H.NO.16-1-30/I/2, Indraprasta Town ship, Saidbad, Hyd-59
3.K.Anuradha Reddy, W/O. Blawanth Reddy, age 57yrs, occ; House hold Plot NO. 319, Gyan deep Towers, Mansoorabad, Hyd
4.K.Jogi Reddy, S/O. K.Ramchandra Reddy, age 55yrs, occ; Agriculture R/O.H.NO.9-120/A, Vijayapuri colony, Hyderabad
5. All concerned ...Defendants

TO,
All concerned
Please take notice that the above plaintiffs have filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heirs and successors of the Late Bachi Reddy Vijaya Lakshmi, W/O. Bachi Reddy Raghu nandan Reddy who died on 25-10-2023 and to declare the plaintiffs are the owners and possessors of the suit schedule "A" ,"B", "C" and "D" properties being legal heirs of the deceased Late Bachi Reddy Vijaya Lakshmi, W/O. Bachi Reddy Raghunandan Reddy and the above case is posted **on 23-7-2024 at 10-30 a.m** That if any person or persons having any objections, claims, interest they may appear before the Hon'ble XIV JUNIOR CIVIL JUDGE COURT; R.R.DIST, AT; HAYATHNAGAR, either in person or through an Advocate o**n 23-07-2024 at 10-30 a.m.**, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE "A" PROPERTY

All that piece and parcel of agricultural dry land 2/7 share undivided share i.e., Ac.0- 11.42 guntas out of Ac.1-00 gts. yards, in Sy.No.46/, situated at Manneguda village, Ragannguda Gram panchayath, Hayathnagar Rev.Mandal and MPP., Registration District and ZPP., Registration Sub District, Hyderabad-East bounded by: North:Land Belongs Jangam Shanker Reddy, South: Manne guda Village Road, East : Sy.No.46 / and 15" wide Road, West : Nagarjuna Sagar Highway Road

SCHEDULE "B" PROPERTY

All the piece and parcel of the agriculture land bearing survey No.240 /part admeasuring Ac.0-20 Guntas, situated at Srinagar Revenue Village, under grampanchayath of Thukkuguda, Maheshwaram Mandal, Ranga Reddy District.The said land bounded by:- North:Agrl. Land of Sri Pedda Kurma Ramulu, South:Agrl. Land of Dr.Muki & Cart-Way, East : Agrl.Land of Sy.No.240 part, West :Agrl.Land of Sy.No.240 part.

SCHEDULE "C" PROPERTY

All the piece and parcel of open land bearing Plot No.80,admeasuring area;155 Sq Yards, Plot No. 81,admeasuring area;155 Sq Yards, Plot No.82,admeasuring area;155 Sq Yards, Plot No.83, admeasuring area;155 Sq Yards, Plot No.84,admeasuring area;239 Sq Yards, the total admeasuring rea 859 Sq. Yards in Survey Nos.110,112,113,114 & 121 situated at "Shiridi Sai Nagar" of Nandi wanaparthi Village,Yacharam Mandal, Ranga Reddy District.The said land bounded by:- North: Plot Nos.85,86,87,88 & 89 ,South: 40 ft Wide Road; East : Neighbors Land, West : Plot No.79

SCHEDULE "D" PROPERTY

All that piece and parcel of agricultural dry land bearing Sy.No.75/a admeasuring Ac.0-29 Gts, situated at Kadthal Revenue Village, Grampanchayath & Kadthal mandal, R.R.Dist.,S.R.O. Maheshwa ram and Bounded by :- North: Kangubai Thanda Road, South: Land of Jambula Damodar Reddy, East : Land of Jambula Damodar Reddy, West : Land of B.Ravinder Reddy;

Y.AMARENDER REDDY
T.SAILAJA RANI &
Y.PRAGNA REDDY
ADVOCATES,
PLOT .NO.94, B.N.Reddy Colony, Vanasthalipuram, R.R.District-70
Ph.No. 9848845566

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
S.O.P. 40/2022

Between:
Smt. Rudraraju Vijaya Lakshmi & others ...Petitioners
And
Kfin Technologies Limited (formerly Known as KFin Technologies Private Limited) Rep. by its Authorized Signatory, Hyderabad ...Respondent

NOTICE

To, **The Respondent:**
Kfin Technologies Limited (formerly Known as KFin Technologies Private Limited) Rep. by its Authorized Signatory, Hyderabad.

Please take notice that the above S.O.P, is filed against you for transfer of 375 Britannia shares in the name of Rudraraju Satyanarayana (deceased), the above matter stands posted to **23-07-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said Court at **10:30 A.M.**, on **23-07-2024**, failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Hon'ble Court)
KILLI KUMAR, Advocate
Gopalapatnam, Visakhapatnam-530027
Cell: 9030172491

మహారాజశ్రీ గౌరవ మోటార్ యాక్సిడెంట్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ (ఎస్సీ, ఎస్టీ జిల్లా జడ్జి) వారి కోర్టు, ఖమ్మం.
ఎం.ఎ.టి.ఒ.పి. నెం. **186/2023**

బిట్వీన్ :
1)కానూరి విజయ ... క్లయిమ్స్ పిటీషనర్
మరియు
1) కొత్తఖాపుల శ్రీనివాస్‌రెడ్డి
2) మెస్సర్స్ న్యూ సాయి హనుమాన్ బోర్‌వెల్స్, ప్రొ॥ కె. చందర్
3) యునైటెడ్ ఇండియన్ ఇన్సూరెన్స్ కం. లిమిటెడ్, హైదరాబాద్.
..... రెస్పాండెంట్స్

నోటీసు

టు,
ఆర్1) కొత్తఖాపుల శ్రీనివాసరెడ్డి, తండ్రి : రామచంద్రారెడ్డి, వయస్సు : 49 సం.లు, వృత్తి : డ్రైవర్ లారీ బేరింగ్ నెం. TS 07FH-6733, నివాసం : చిన్నపల్లి గ్రామం, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా.
ఆర్2) మెస్సర్స్ న్యూ సాయి హనుమాన్ బోర్‌వెల్స్, ప్రొ॥ కె. చందర్, వృత్తి : ఓనర్ లారీ బేరింగ్ నెం. TS 07FH-6733,, నివాసం : ఫ్లాట్ నెం. 234, రోడ్ నెం.14, మాధవ్‌నగర్, బైర్మాల్‌గూడ, సరూర్‌నగర్, హైద్రాబాద్.
ఆర్3) యునైటెడ్ ఇండియన్ ఇన్సూరెన్స్ కం.లిమిటెడ్ సర్వీస్ లోకల్ ఆఫీస్, బ్రాంచీ మేనేజర్

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్స్, రెస్పాండెంట్స్ నెం.1,2 & 3 అయిన మీపై, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 31-7-2024న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ది. 31-7-2024న ఉ.గం. 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
పసుపులేటి శ్రీనివాస్,న్యాయవాది
పాలవెల్లి వెంకటేశ్వర్లు
న్యాయవాది-నోటరీ, ఖమ్మం.
సెల్ : 9849330200

IN THECOURT OF THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT: HYDERABAD.TS
C.R.P.No.2570 of 2023

Between:
Shafia Sulthana & others ...Petitioners
AND
Ahmadi Begum & others ...Respondents

To
1.Ahmadi Begum, W/o Abdul Azeez, aged: 62yrs, (R-1) R/o.18-1-203/9, Uppuguda, Hyderabad,TS
2.Abdul Samad, S/o Abdul Raheem, aged:61yrs, (R-4) R/o.H No.9-3-305/14/A, Vattepally, Hyderabad, TS.
3.Abdul Azmeri (R-6) S/o lateAbdul Azeez, aged: 33yrs, Occ:Business, R/o 18-1-203/39, Krishna Reddy Nagar, Kandikal gate, Uppuguda, Hyderabad.
4.Abdul Kareem @Nawab, S/o late Abdul Azeez, aged: 31yrs, (R-7) Occ: Private Employee, R/o 18-1-203/39, Krishna Reddy Nagar, Kandikal gatem Uppuguda, Hyd
5.Abdul Ismail @gora (R-8) s/o late abdul Azeez, aged: 29yrs, Occ: Private Employee, R/o 18-1-203/39, Krishna Reddy Nagarm Kandijak gate, Uppuguda, Hyd

Please take notice that, the above named petitioners have filed C.R.P. No.2570 of 2023, praying to allow the same by setting aside the order dated. **13-06-2023** passed in I.A No.221 of 2021 in OS No.60 of 2014 by the Hon'ble Senior Civil Judge at Shadnagar, RR Dist., TS and the same is posted to 31-07-2024 for appearance of the respondent No. 1,4,6,7 & 8 either in person or through yours counsel **at 10.30 AM** before the Hon'ble High Court at Hyderabad. If you failed to appear on the above mentioned date and time, the Hon'ble court will pass orders exparte

(By order of the Hon'ble High Court for the state of Telangana at lyderabad.TS)
BETHI VENKATESHWARLU
Smt.K.Swathi & B.Shiva Prasad
ADVOCATES
Off: & Res.3-2-274/1, Moti Market. Nimboliadda, Hyderabad-500 027
Cell: 9440025424

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | జూలై 06, 2024 | www.navatelangana.com

ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారేపల్లి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆర్కేపురం డివిజన్‌కు చెందిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే మహమ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేయించి.. పుష్ప గుచ్ఛం అందజేశారు. తర్వాత శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో పురుషోత్తం, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామానికి చెందిన కొమ్ము రాములు భార్య కొమ్ము అనిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి శుక్రవారం మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ ఎల్లల మమత సుదర్శన్ రెడ్డి రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రభుత్వాలు మారుతున్నా

ప్రయివేటు విద్యాసంస్థల తీరు మారట్లేదు

- బీఎస్పీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి జక్క యాదగిరి



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రభుత్వాలు మారుతున్నా ప్రైవేట్ విద్యాసంస్థల తీరు మారట్లేదు అని ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీఎస్పీ ఎల్బీనగర్ ఇంచార్జి జక్క యాదగిరి మండిపడ్డారు. కామినేని వద్ద ఉన్న అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాల నుండి ప్రైవేట్ స్కూల్స్ విచ్చల విడిగా ఫీజులను వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి కుటుంబీకులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన ప్రభుత్వాలు ఆ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. విద్యార్థి సంఘాలు కూడా మొక్కుబడిగా ప్రతి సంవత్సరం ప్రైవేటు స్కూల్స్‌ను సంవత్సరానికి ఒకటి రెండు రోజులు బంద్ చేస్తూ వాళ్ళ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కానీ శాశ్వత పరిష్కారం దిశగా మాత్రం ప్రయత్నించట్లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1994లో జీవో 1 ప్రకారం 2008లో జీవో నెంబర్ 90,91, 92 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలు పాటించాల్సిన నియమాలు ప్రత్యేకంగా పేర్కొన్నాయన్నారు. కానీ ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ జీవో నెంబర్ల ప్రకారం నడుచుకోవట్లేదని అన్నారు. ఎంత పెద్ద ప్రైవేట్ విద్యాలయమైన అడ్మిషన్ ఫీజు రూ.500కు మించి తీసుకోకూడదు,కానీ అడ్మిషన్ ఫీజు రూ.500 నుండి 50 వేల రూపాయల దాకా వసూలు చేస్తున్నారని తెలిపారు. సంవత్సరానికి 30 వేల నుండి మూడు లక్షల దాకా ఫీజులు వసూలు చేస్తున్నా కానీ పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. ఏ ప్రైవేట్ విద్యాలయాల్లో బుక్స్, యూనిఫామ్, టైలు, బెల్టులు అమ్మకూడదు, కానీ విచ్చలవిడిగా అమ్ముతున్న మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు చోద్యం చూస్తున్నారే గాని తమకు పట్టనట్టు ప్రవర్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తే పేదరికం అనేది ఉండదని అన్నారు.ఈ నిరసనలో బీఎఫ్ కన్వీనర్ వినయ్, స్వామి అనగల్ల, అనిల్ యాదవ్, ఎర్ర అశోక్, సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-నాగోల్

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్ పరిధిలోని సాయి భవాని నగర్‌కు చెందిన శివకుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కు మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం ఆ చెక్కును ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బాధితుని తండ్రి యాదయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరి రక్షణకు సీఎం సహాయ నిధి దోహదపడుతుందన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, కాటపాకా రవి, ఇటికల యాదగిరి, నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫతుల్లాగూడ చెరువును కాపాడాలని వినతి



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్‌లోని ఫతుల్లాగూడ చెరువును కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫతుల్లాగూడ గ్రామస్తులు మాట్లాడుతూ చెరువును మట్టితో పూడ్చి, నకిలీ ధ్రువ పత్రాలను సృష్టించి ప్లాట్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. అడిగిన వారిని ఏదో ఒకరకంగా లో బర్చుకొని కబ్జా చేస్తున్నారని అన్నారు. అడ్డుకున్న వారిపై దాడులకు దిగుతున్నా అటు వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు ఎగువ ప్రాంతం నుండి వచ్చే కాలువను కూడా పూర్తిగా మట్టితో పూడ్చి, చెరువుకు సమీపంలో 125 సర్వే నంబర్‌కు ఆనుకొని ఉండడంతో 125 /ఇ, 125/ఈ సర్వే నెంబర్లను సృష్టిస్తూ నకిలీ ధ్రువ పత్రాలను తయారు చేసి కబ్జా చేస్తున్నారని వాపోయారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని, కబ్జాదారుల నుండి ఫతుల్లాగూడ చెరువును కాపాడాలని గ్రామస్తులు తహసీల్దార్‌ను కోరారు.

డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్‌కు సన్మానం



నవతెలంగాణ - సంతోష్ నగర్

హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ వారు డీసీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ కిషన్ శర్మ, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా ఫజిఉద్దీన్, జాయింట్ సెక్రెటరీ, నారాయణరెడ్డి, దిలీప్ కుమార్, డాక్టర్ మజారుద్దీన్, నిషిత్ ఫాతిమా, మాలేక ఫాతిమా, అన్వర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని బాలాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఎం.చంద్ర శేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఏఐటీయూసీ మండల కార్యదర్శి నరేందర్, మహిళా సంఘం అధ్యక్షురాలు యాదమ్మతో కలిసి చంద్రశేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాగునీటి, మరుగు దొడ్ల ఇతర అనేక సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కోరారు. ఉన్నత పాఠశాలను సందర్శించి, సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 9 కేసులు నమోదు



నవతెలంగాణ సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీసులు సంతోష్ నగర్ భారత్ గార్డెన్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ లక్ష్మణ్ ఆదేశం మేరకు ఈ తనిఖీల్లో సుమారు 9 కేసులను నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మూర్తి పిసి మోహిన్, ఓమర్, శివ, రఘు, సాయి కృష్ణ, రహిమాన్, పోలీసుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడు దశాబ్దాలుగా అద్దె భవనంలోనే..!



- ఇరుకైన గదుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- డాక్యుమెంట్ రైటర్స్ అద్దె చెల్లిస్తున్నరంటూ గుసగుస
- సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- కార్యాలయంలో ఆయన చెప్పిందే వేదం అని పలువురి ఆరోపణ

నవతెలంగాణ -పెద్దఅంబర్‌పేట్

పెద్దఅంబర్‌పేట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం 1995లో ఏర్పడింది. ఐదారు గ్రామాలకు సబ్ రిజిస్ట్రార్ ఈ ఆఫీస్ సేవలందిస్తుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 30 ఏండ్లుగా ఈ ఆఫీస్ ఓ అద్దె భవనంలోనే కొనసాగుతుంది. ఇరుకైన చిన్నపాటి గదులతో కూడిన భవనంలో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. కార్యాలయ సిబ్బందికి సైతం కనీస సదుపాయాలేవు. తాగునీరు, మరుగుదొడ్ల వసతుల్లేవ్. అలాగే వచ్చినవారికి సరిపడ ఫర్నీచర్ లేదు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి భూముల క్రయవిక్రయాల నిమిత్తం నిత్యం ప్రజలు అధికంగా వస్తుంటారు. కొందరు పిల్లలతో రావాల్సి వస్తుంది. కొందరు వృద్ధులు సైతం భూముల రిజిస్ట్రేషన్ కోసం వస్తుంటారు. కూర్చోవడానికి సరిపడ కుర్చీలు లేవు. దీంతో ఇక్కడికి వచ్చే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

అద్దె చెల్లిస్తున్న డాక్యుమెంట్ రైటర్స్..!

పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అద్దె చెల్లింపుల్లోనూ తిరకాసు నడుస్తోంది. డాక్యుమెంట్ రైటర్లు తలా ఇంత వేసుకుని కార్యాలయం అద్దెను చెల్లిస్తున్నారని గుసగులు వినబడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు ఆయా శాఖల పద్దుల నుంచి అద్దె భవనల్లో కొనసాగితే ఆ పద్దుల వారు అద్దె చెల్లిస్తారు. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి మాత్రం డాక్యుమెంట్ రైటర్లు అద్దె చెల్లిస్తున్నారు. భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో డాక్యుమెంట్ రైటర్లకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఏదోరకంగా సహాయం అందుతుందని.. కార్యాలయం నుంచి కట్టాల్సిన ఆఫీస్ అద్దెను డాక్యుమెంట్ రైటర్ల చేత కట్టిస్తున్నారని సమాచారం. నిత్యం డాక్యుమెంట్స్ తయారు చేసే రైటర్లు కాదనలేక చందాలేసుకుని మరీ అద్దె చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కొత్త భవనం కావాల్సినప్పటికీ ఇటీవల ఆఫీస్‌లో నోటీసులు అంటించారు. కొత్తగా సంఘీ రోడ్డులో భవనాన్ని కూడా చూసినట్లు సమాచారం. అయితే అక్కడ ముందే డాక్యుమెంట్ రైటర్స్ ఎవరికివారు అనుకున్న ప్రాంతంలో అప్పటికప్పుడు కొన్ని షెటర్లను ఏర్పాటు చేసుకున్నట్లు, ఆఫీస్ సిఫ్ట్ కాగానే అక్కడ సైతం ఇక్కడి డాక్యుమెంట్ రైటర్స్ మాత్రమే తమ దందా చేసుకునేందుకు రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.

ఆయనదే పెత్తనమంతా..



కార్యాలయంలో నిత్యం జరిగే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అంతా ఓ వ్యక్తి చెప్పు చేతుల్లోనే నడుస్తున్నట్లు తెలుస్తుంది. పెద్దఅంబర్‌పేట ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కనుసన్నల్లోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పనులన్నీ చక్కబెట్ట బడుతున్నాయి. ఎటువంటి లిటిగేషన్స్ ఉన్నా.. రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆయన కను సైగ చేస్తే చాలు సబ్ రిజిస్ట్రార్ సైతం ఇట్టే ఫైల్‌పై సంతకం పెట్టేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ లో మంచి చెడులను ఆలోచించి, ఆధారాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. కానీ..ఆఫీస్ లో ఓ వ్యక్తి చెబితే అంత కరెక్ట్ గా భావించి రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చాలా ఏండ్లుగా కార్యాలయంలో పనిచేస్తుండడం, స్థానికుడు కావడం వల్ల ఆయన పెత్తనం నడుస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఒక వ్యక్తి చెబితే తప్ప పనులు జరగని పరిస్థితి ఉండడంతో స్థానికులు ఏవో తప్పులు జరుగుతున్నట్లుగా అనుమానిస్తున్నారు.

లంచం లేనిదే ఆఫీసులో ఏ పని జరగదు..



రిజిస్ట్రేషన్ల పనుల మీద నిత్యం వచ్చే ప్రజలకు కనీస సదుపాయాలు కూడా లేవు. డాక్యుమెంట్లు అన్నీ సరిగ్గా ఉన్నా లంచం లేనిదే పని జరగదు. 1995లో ఏర్పడిన సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఇప్పటి వరకూ సొంత భవనం లేకపోవడం సిగ్గుచేటు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ

'అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అక్రమ అరెస్టులతో నిరుద్యోగుల ఉద్యమాన్ని ఆపలేరని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, నిరుద్యోగుల గోసను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలపడానికి వెళ్తున్న బీఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు.



అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రవీణ్ గౌడ్‌లను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూపు-1 పోస్టులను 1100కు పెంచాలని,2.నిరుద్యోగ భృతి చెల్లించాలని, గ్రూప్-2 పోస్టులను పెంచాలి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని అన్నారు. టీజీపీఎస్సీ పైన ఉన్న సీబీఎస్ కేసును తక్షణమే పరిష్కరించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. 5లక్షల విద్య భరోసా కార్డును ఇవ్వాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన రంగారెడ్డి డీఈఓని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కలెక్టరేట్ ముట్టడి చేయడానికి బయలుదేరుతున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజా స్వామికమన్నారు. ఇలా అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని వారు మండిపడ్డారు. ఇలా చేస్తే బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

నాగోల్ సీఐని

కలసిన సురేంద్రనాథ్ యాదవ్

నవతెలంగాణ- నాగోల్

ఇటీవల నాగోల్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా నూతన బాధ్యతలు చేపట్టిన సుధీర్ కృష్ణను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ చైన్ స్నాచర్ల బెడదను అరికట్టాలని కోరారు. ప్రతి కాలనీలో గస్తీని పెంచి ప్రజలకు తగిన రక్షణ కల్పించాలన్నారు. సీఐని కలిసిన వారిలో నాయకులు వస్పరి మల్లేష్, రావుల శ్రీనివాస్, నవీన్, శివ తదితరులు ఉన్నారు.



కష్టపడి చదివి సమాజానికి పేరు తీసుకురావాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ-నాగోల్

చిరు ప్రాయం నుండే లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి పాఠశాలకు, తల్లీదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త విద్యార్థులకు సూచించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రామంతాపూర్ బాల భారతి హై స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస గుప్త మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని విద్యార్థులకు 3సూచించారు. పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని నిధులు కేటాయించి విద్యార్థుల చదువులకు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బా శేఖర్, కటకం శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు సంభు పాండయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేశ్ గుప్త, కోశాధికారి శ్రవణ్ కుమార్ గుప్త, ఉప కోశాధికారి నాగేష్ గుప్త, ఇంటర్నేషల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు విశ్వనాథ సుజాత, ప్రధాన కార్యదర్శి జయమ్మ, కోశాధికారి లావణ్య, ఉప కోశాధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా మరియు శ్రీ కలర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రామంత పూర్ నల్ల పోచమ్మ దేవాలయం విశాల్ మార్ట్ ఎదురుగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వైద్య ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందని, 6 గ్యారెంటీలను తప్పక కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రూ.10 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీని రూ.15 లక్షలకు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని కొనియాడారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బా శేఖర్, కటకం శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాసుల గుప్త, అధ్యక్షులు సంభు పాండయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేశ్ గుప్త, కోశాధికారి శ్రవణ్ కుమార్ గుప్త, ఉప కోశాధికారి నాగేష్ గుప్త, ఇంటర్నేషల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు విశ్వనాథ సుజాత, ప్రధాన కార్యదర్శి జయమ్మ, కోశాధికారి లావణ్య, ఉప కోశాధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

'విదేశీ విద్యా రుణాలను విడుదల చేయాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

పెండింగ్‌లో ఉన్న విదేశీ విద్యా రుణాలను వెంటనే విడుదల చేయాలని టీబీఎస్ఎస్ఎస్ ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, స్త్రీ శక్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు తాడికొండ అనురాధ డిమాండ్ చేశారు. ఆర్కేపురం డివిజన్ అల్కాపురిలో తెలంగాణ బ్రాహ్మణ స్త్రీ శక్తి సభ్యులు శుక్రవా రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజ సంక్షేమంపై, ప్రధానంగా చాలా కాలంగా పెండి ంగ్‌లో ఉన్న విదేశీ విద్యా రుణాలపై చర్చించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం వెళ్లిన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ కార్డుల ఆందోళనతో ముందుకు తీసుకువెళ్తున్నాము అని అన్నారు. పోస్ట్ కార్డ్‌ల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులకు పరిషత్‌కు నిధులు కేటాయించాలని పోస్ట్ కార్డ్స్ ద్వారా కోరినట్లు తెలిపారు. ఈ కార్యకమంలో స్త్రీ శక్తి సభ్యులు వి.రాజేశ్వరి, ప్రత్యూష హరి, జె.శ్రీలక్ష్మి, కె.సీతా కుమారి, డి.అరుణ, ఎం.సత్యవతి, జె.కళ్యాణి ఎస్.రాధిక, కె.రాజలక్ష్మి, సి.శిరీష, ఎ.మాధవాయి, వి.శ్రీలత, ఎ.సారిక, శ్రావణి, రుక్మిణి పాల్గొన్నారు.

పరగడుపున కాఫీ తాగితే...

చాలామందికి ఉదయాన్నే కాఫీ సిప్ చేయందే రోజు మొదలు కాదు. అది ఓకే కానీ హెల్త్‌కి మంచిదేనా అనే డౌట్ ఎప్పుడో ఒకప్పుడు వచ్చే ఉంటుంది. పరగడుపున కాఫీ తాగితే శరీరంలో సహజంగా విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ మీద ప్రభావం పడుతుంది. దానివల్ల రోజంతా ఎనర్జీ లేనట్టు ఉంటుంది. పరగడుపున కాఫీ తాగొద్దు అనేందుకు మరో రీజన్... రాత్రిళ్లు నిద్రపోయినప్పుడు శరీరం నుంచి లిక్విడ్స్ పోతాయి. ఉదయం లేచేసరికి శరీరం డీ హైడ్రేట్ మోడ్‌లో ఉంటుంది. కాఫీ ఏమో డైయూరెటిక్. దాంతో పరగడుపున తాగే కాఫీ వంట్లో ఉన్న మరికొన్ని లిక్విడ్స్‌ను బయటకు పంపిస్తుంది. దాంతో శరీరం మరింత డీహైడ్రేట్ అవుతుంది. అయితే.. పరగడుపున కాఫీ తాగందే కొందరికి ఇంజిన్ నడవదు కదా...! అన్నిటికీ ఉపాయాలు ఉన్నట్టే హెల్దీగా కాఫీ తాగేందుకు కూడా మార్గాలు చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. వాళ్లు చెప్పినట్టు తాగితే కాఫీ మీ శరీరానికి మేలు చేస్తుందట!



- ఉదయం నిద్ర లేవగానే పరగడుపున కాఫీ తాగడానికి ముందు కొన్ని నట్స్ తినాలి. దానివల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి.
- కాఫీలో పాలకు బదులుగా ప్రొటీన్ కలుపుకుని తాగాలి. ఇది రుచిగా ఉంటుంది. పాలలా కాకుండా తేలికగా అరిగిపోతుంది. అంతేకాదు జీవక్రియలకు హెల్దీ బూస్ట్ ఇస్తుంది.
- అన్ ఫ్లేవర్డ్, కొల్లాజెన్‌ను కలుపుకుంటే కాఫీలో పోషక విలువలు పెరుగుతాయి.

నాకూ ఆత్మాభిమానం వుంది



రిజ్వానాకు 24 ఏండ్లు ఉంటాయి. 2021లో హుసెన్‌తో పెండ్లి జరిగింది. కొన్ని రోజులు అంటే ఆరు నెలలు ఇద్దరూ బాగానే ఉన్నారు. ఆ తర్వాత నుండి సమస్యలు మొదలయ్యాయి. అంతకు ముందు అత్తమామలతోనే ఆమెకు సమస్య ఉండేది. తర్వాత భర్త నుండి కూడా ప్రారంభమయ్యాయి. 'నీకు ఏం చేయడం రాదు, ఇంకా చిన్నపిల్లవనుకుంటున్నావా?' అంటుంటారు. ఇంట్లో కొద్ది సేపు కూడా ఖాళీగా కూర్చోనియ్యరు. ఎప్పుడూ ఏదో ఒక పని చేస్తూ ఉండాలి. ఆడపడుచు వచ్చినపుడు కూడా ఆమెతో మాట్లాడనివ్వరు. వాళ్ళ పిల్లలకు మాత్రం అన్ని పనులు చేసి పెట్టాలి. వాళ్ళు తనకు సాయం చేస్తామన్నా తల్లి ఒప్పుకునేది కాదు.

'ఆమెను ఎందుకు పెండ్లి చేసుకొని తెచ్చుకుంది' అని తిట్టేది. అత్త వేరే ఆవిడనా అంటే అది కూడా కాదు. సొంత మేనత్త అయినా కోడలిని ఎప్పుడూ పరాయి అమ్మాయిలాగానే చూసేది. ఇంటికి ఎవరైనా బంధువులు వస్తే వాళ్ళ రూం ఇవ్వమని చెప్పేది. వాళ్ళు 'ఎందుకు వేరే రూం వుంది కదా, అక్కడ వుంటాము' అన్నా వినేది కాదు. రాత్రి పని మొత్తం అయిపోయినా తర్వాత కూడా రిజ్వానాను రూంకి వెళ్ళనిచ్చేది కాదు. ఇంకా ఏదో ఒక పని చెప్తూనే ఉండేది. ఆమె వంట చేసినా అత్తకు నచ్చేది కాదు. తిండి కూడా సరిగ్గా తిననివ్వదు. 'ఎంత తింటావు, మీ అమ్మ ఇంటి నుండి ఏమైనా తెచ్చావా' అంటూ సూటి పోటి మాటలు అంటూ తిట్టేది.

అత్త ప్రవర్తనతో విసిగిపోయి భర్తకు చెప్పినా అతను పట్టించుకునేవాడు కాదు. పైగా 'మా అమ్మ ఎందుకు అంటుంది, నువ్వే కావాలని చెప్తున్నావు' అంటూ ఆమెనే తిట్టేవాడు. అత్తమామలు అనే మాటలు భరించలేక వాటి గురించే ఆలోచిస్తూ దిగులుపడుతూ ఆరోగ్యం పాడుచేసుకుంది.

పెండ్లి ఎంత గొప్పగా చేసుకుంటారో, సంసార జీవితం కూడా అంతే గొప్పగా ఉండాలనే ఆశతో కొత్త జీవితం మొదలుపెడతారు వధూవరులు. సంతోషంగా ఉండాలని ఈ ఇద్దరే అనుకుంటే సరిపోదు. ఆ కుటుంబ సభ్యులు కూడా భావించాలి. కానీ అలా అందరూ అనుకుంటున్నారా? లేదా అనేదే పెద్ద ప్రశ్న. అందరూ అలా అనుకుంటే పెండ్లి బంధం ఎందుకు విచ్ఛిన్నం అవుతుంది. చాలా మంది విడాకుల వరకు వెళ్ళిపోతున్నారు. భార్యా భర్తలు సర్దుకుపోవడం, పెద్దల అతి జోక్యం లేకుంటే ఆ ఇద్దరి బంధం పదికాలాల పాటు పదిలంగా ఉంటుంది. అలా లేనప్పుడు వచ్చే సమస్యలు ఎలా ఉంటాయో ఈ వారం ఐద్వా అదాలత్‌లో చదువుదాం...

ఆస్పత్రికి తీసుకెళ్ళి ఎన్ని మందులు వాడినా పని చేయలేదు. దాంతో అత్త 'రోగిష్టి దాన్ని ఇచ్చి పెండ్లి చేశారు' అనడం మొదలుపెట్టింది. అయినా భర్త ఏమీ మాట్లాడడు. పైగా ఆమెకు ఆరోగ్యం బాగోలేదని వాళ్ళ అమ్మ వాళ్ళకు ఫోన్ చేసి వచ్చి తీసుకెళ్ళమని చెప్పాడు. అక్కడకు వెళ్ళిన తర్వాత ఆమె ఆరోగ్యం కాస్త కుదుటపడింది. దాంతో ఆమెను తీసుకొచ్చి మళ్ళీ అత్తగారింట్లో వదిలిపెట్టి వెళ్లారు.

ఇలా మూడు నాలుగు సార్లు జరిగింది. చిన్న అనారోగ్యం, జలుబు చేసినా వాళ్ళ ఇంటికి పంపించేవారు. 'నేను వెళ్లనూ' అన్నా వినేవారు కాదు. బలవంతంగా పంపించే వారు. పుట్టింటికి వెళితే కనీసం భర్త కూడా వెళ్ళి చూసేవాడు కాదు. 'నీకెందుకు మాటిమాటికి ఏదో ఒక రోగం వస్తుంది. నిన్ను పెండ్లి చేసుకున్న నాటి నుండి నాకు ఎలాంటి సుఖం లేదు' అంటూ తిట్టేవాడు. కనీసం వాళ్ళ రూంలో ఉన్నప్పుడు కూడా ఆమెతో ప్రేమగా ఉండడు. ఇలా ఆ ఇంట్లో ఆమెకు మనశ్శాంతి కరువైపోయింది. కనీసం టీవీ కూడా చూడనివ్వరు. వాళ్ళ అమ్మ వాళ్లతో ఫోన్ కూడా మాట్లాడనివ్వరు. ఈ మధ్యలో బంధువుల పెండ్లి అంటూ అమ్మ వాళ్ళ ఇంటికి వచ్చింది. పెండ్లి తర్వాత రెండు రోజులు బాగానే ఉంది. ఆ తర్వాత తీవ్ర అనారోగ్యం వచ్చింది.

ఆరు నెలలు అయినా భర్త, అత్త, మామ ఎవరూ చూడటానికి రాలేదు. అప్పుడప్పుడు వాళ్ళ ఆడపడుచు ఫోన్ చేసి మాట్లాడేది. టీబీ పూర్తిగా తగ్గిపోయింది అని డాక్టర్లు చెప్పిన తర్వాత తల్లిదండ్రులు ఆమెను తీసుకొని అత్తింటికి వెళ్ళారు. కానీ ఇంట్లోకి రానివ్వలేదు.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

హాస్పిటల్‌కి వెళితే డాక్టర్లు అన్ని పరీక్షలు చేసి ఆమెకు టీబీ ఉందని చెప్పారు. కొన్ని రోజులు రెగ్యులర్‌గా మందులు వాడితే తగ్గిపోతుందన్నారు. అదే విషయం అత్త వాళ్ళకు చెబితే 'సరే తగ్గే వరకు మీ దగ్గరే వుంచుకోండి. ఆ తర్వాత పంపించండి' అన్నారు. ఆరు నెలలు అయినా భర్త, అత్త, మామ ఎవరూ చూడటానికి రాలేదు. అప్పుడప్పుడు వాళ్ళ ఆడపడుచు ఫోన్ చేసి మాట్లాడేది. టీబీ పూర్తిగా తగ్గిపోయింది అని డాక్టర్లు చెప్పిన తర్వాత తల్లిదండ్రులు ఆమెను తీసుకొని అత్తింటికి వెళ్ళారు. కానీ ఇంట్లోకి రానివ్వలేదు. 'నీవు వస్తే మా అందరికీ నీ రోగం అంటుకుంటది' అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక వారి కమ్యూనిటీలో ఫిర్యాదు చేస్తే వాళ్లు కూడా ఏమీ చేయలేకపోయారు. చివరకు తెలిసిన వారు చెబితే ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చారు.

రిజ్వానా అత్తింటి వారిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించాము. ఇలా నాలుగైదు సార్లు చేశాము. కానీ వాళ్లలో ఎలాంటి మార్పు రాలేదు. పైగా గతం కంటే ఆమెపై వాళ్ళకు కోపం మరింత పెరిగింది. మరింతగా ఇబ్బందులు పెట్టడం మొదలుపెట్టారు. భర్తను దగ్గరకు రానిచ్చేవారు కాదు. 'మీ ఇంట్లో నీకే కాదు మీ అమ్మకు కూడా ఈ రోగం వుంది. మీ కుటుంబంలో చాలా మందికి టీబీ ఉంది. రేపు నీకు పుట్టబోయే పిల్లలకు కూడా ఈ రోగం వస్తుంది' అనేవారు.

రిజ్వానాకు పూర్తిగా నయం అయ్యిందని ఎంత చెప్పినా వాళ్లు వినిపించుకోలేదు. ఎలాంటి భయం లేకుండా పిల్లల్ని కనొచ్చు అన్నా వాళ్ళ ధోరణిలో మార్పు లేదు. భర్త కూడా అర్థం చేసుకోవడం లేదు. 'ఆమెకు రోగం వుంది, అది నాకూ వస్తుంది, ఆమె నాకు వద్దు' అని కచ్చితంగా చెప్పేశాడు. అతని మాటలను రిజ్వానా 'మరి నీకు కూడా 'బొల్లి' (తెల్లమచ్చల) జబ్బు ఉంది. నేను దాని గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. ఇప్పుడంటే కొద్దిగా ఉంది. తర్వాత ఒళ్లంతా పాకుతుంది. నీ లోపం గురించి నేను ఎప్పుడూ ఎత్తి చూపించలేదు. టీబీ తగ్గిపోయే జబ్బు. ఇప్పుడు నేను ఆరోగ్యంగా ఉన్నానని డాక్టర్లే చెబుతున్నారు. అయినా దీన్ని నువ్వు ఇంత పెద్దది చేసి చూపిస్తున్నావు' అంది.

రిజ్వానాకు పూర్తిగా నయం అయ్యిందని ఎంత చెప్పినా వాళ్ళు వినిపించుకోలేదు. ఎలాంటి భయం లేకుండా పిల్లల్ని కనొచ్చు అన్నా వాళ్ళ ధోరణిలో మార్పు లేదు. భర్త కూడా అర్థం చేసుకోవడం లేదు.

రిజ్వానా చెప్పినా, మేము ఎంతగా సర్ది చెప్పినా వాళ్లు మాత్రం వినడం లేదు. దాంతో ఆమె కూడా అతనితో కలిసి ఉండటానికి ఇష్టపడలేదు. 'నాకు మాత్రం ఆత్మాభిమానం లేదా మేడమ్, ఇంతగా చెబుతున్నా ఆయన మాట వినడం లేదు. సమస్యను అర్థం చేసుకోలేని ఇలాంటి వ్యక్తితో నేను జీవితాంతం ఎలా కలిసుండాలి. ఇక నేను కూడా అతనితో బతకలేను' అంది. దాంతో మేము ఇద్దరికీ మూడు నెలలు సమయం ఇచ్చాము. ఇద్దరినీ బాగా ఆలోచించుకొని రమ్మని చెప్పి పంపించాము. కానీ మూడు నెలల తర్వాత కూడా వాళ్లలో ఎలాంటి మార్పూ రాలేదు. హుసెన్, రిజ్వానాకు నాలుగు లక్షల రూపాయాలతో పాటు పెండ్లికి ఇచ్చిన సామాన్లు మొత్తం ఇచ్చి విడిపోయాలని నిర్ణయించుకున్నారు.

- వై వరలక్ష్మి
9948794051

గ్రేటర్ గులాబీకి గండం..

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వీరు పోగా మిగిలిన వారు కూడా వీలైనంత త్వరగా అధికార పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్టు ఇటు తెలంగాణ భవన్, అటు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. వీరిలో కొద్ది మందికి కాంగ్రెస్ అధిష్టానం ఇంకా పచ్చజెండా ఊపలేదు. ఈ క్రమంలో వారు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూస్తున్నట్టు వినికిడి. ఇలాంటి పరిస్థితుల్లో అసలు బీఆర్ఎస్‌లో ఉండేదెవరో..? పోయేదెవరో..? అర్థంగాని పరిస్థితి నెలకొంది. మొత్తం మీద కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆ నలుగురే పార్టీలో మిగులుతారా..? అనే సందేహాలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

తలసాని కూడా...?

విశ్వసనీయ సమాచారం ప్రకారం కీలక సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కూడా త్వరలో 'కారు' దిగనున్నారు. అధికార పార్టీలో చేరేందుకు వీలుగా ఆయన రెండు మూడు నెలల నుంచే మంతనాలు జరుపుతున్నారు. తనతోపాటు మరో ఐదారుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తీసుకు వస్తాననీ, అందుకు ప్రతిఫలంగా మంత్రి పదవినివ్వాలంటూ ఆయన షరతు విధించారు. దీంతో తలసాని చేరికను సీఎం రేవంత్ తిరస్కరించినట్టు అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పట్టు వీడని ఆయన... ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ద్వారా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. అక్కడి నుంచి రేవంత్‌ను ఒప్పించి, తద్వారా కాంగ్రెస్‌లో చేరేందుకు తలసాని పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది.

బాబు - రేవంత్‌ల భేటీ

(మొదటిపేజీ తరువాయి)

వరకూ విభజన వివాదాలపై ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరగ్గా... షెడ్యూల్ తొమ్మిదిలో ఉన్న మొత్తం 91 సంస్థలు, వాటి ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబీడే కమిటీని నియమించింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఇక పదో షెడ్యూల్‌లో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలు కొనసాగుతున్నాయి.

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు సామ రామ్మోహన్‌రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాలలక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

నిరుద్యోగులకు మరింత నష్టం

నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని సీఎం గుర్తు చేశారు. ఏండ్లకు ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటినీ అధిగమించామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలను నిర్వహించి, ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనేలో చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామని తెలిపారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోతుందనీ, నిరుద్యోగులు మరింత నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ లెక్కే చేస్తే..
నోటిఫికేషన్లు రద్దయ్యే ప్రమాదం

గ్రూప్-1 నోటిఫికేషన్ నిబంధనలు మారిస్తే సమస్యలు

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి 1:50 నిష్పత్తి చొప్పున కాకుండా 1:100 ప్రకారం మెయిన్స్‌కు ఎంపిక చేయాలనే డిమాండ్‌పై సుదీర్ఘంగా చర్చించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్-1 ప్రశ్నాపత్రం లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసిందని తెలిపారు. 12 ఏండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్-1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారని వివరించారు. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్సీ పకడ్బందీగా నిర్వహించిందని పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్‌లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేస్తామని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని అధికారులు సీఎంకు తెలిపారు. అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని పేర్కొన్నారు. నోటిఫికేషన్‌లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. గ్రూప్-1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్‌లో ఉన్న బయోమెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించలేదనే ఏకైక కారణంతో హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న దానికంటే ఎక్కువ మందికి అవకాశమిస్తే, ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్టేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని సీఎంకు వివరించారు.

గ్రూప్-2, 3 పోస్టులు పెంచితే నోటిఫికేషన్‌ను ఉల్లంఘించినట్టే

గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల పెంపుపైనా చర్చించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులను పెంచటం కూడా నోటిఫికేషన్‌ను ఉల్లంఘించినట్టే అవుతుందనీ, అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని సీఎం దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. గ్రూప్-1 కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైందనీ, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదని వివరించారు. గ్రూప్-2, డీఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘం నాయకులు సీఎం దృష్టికి తెచ్చారు. ఈనెల 18 నుంచి వచ్చేనెల ఐదు వరకు డీఎస్సీ పరీక్షలున్నాయనీ, ఆ వెంటనే వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో గ్రూప్-2 పరీక్షలుండటంతో సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పరీక్షల తేదీల విషయంలో టీజీపీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు.

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా సుదర్శన్‌రెడ్డి : సీఈసీ ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం ఆదేశాలు వెలువడ్డాయి. ప్రస్తుత సీఈవో వికాస్‌రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. ఆయన రాష్ట్ర జీఏడీలో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి రెండు వారాల క్రితం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అంతలోనే మళ్లీ తాజా నియామకం చేయడం గమనార్హం. సుదర్శన్‌రెడ్డి 2002 ఐఏఎస్ అధికారి. ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణలోనూ పలు కీలక హోదాల్లో పనిచేశారు. పాడేరు, రంగారెడ్డి, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. రంగారెడ్డి జాయింట్ కలెక్టర్‌గా, కర్నూల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ పరిపాలనా పట్టణ విభాగం సంయుక్త కార్యదర్శిగా, జలమండలి ఎండీగా పనిచేశారు.

బ్రిటన్‌లో 'లేబర్' ఘన విజయం

(మొదటిపేజీ తరువాయి)

కావడానికి ఇంకా కొంత వ్యవధి పట్టవచ్చు. అయితే, ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలు, ఆధిక్యతలను బట్టి చూస్తే, లేబర్ పార్టీ 412 సీట్లు గెలుచుకుంది. కన్సర్వేటివ్స్‌కు 121 స్థానాలు దక్కాయి. మొత్తం మీద కన్సర్వేటివ్స్ పద్నాలుగేండ్ల పాలనకు బ్రిటన్ ప్రజలు చరమగీతం పాడారు.

హథ్రాస్‌కు రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

చీఫ్ అజయ్ రాయ్, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అవినాష్ పాండే, పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథేలు ఆయన వెంట ఉన్నారు. హథ్రాస్ దుర్ఘటనపై విచారణ జరిపేందుకు యూపీ ప్రభుత్వం బుధవారం రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. తొక్కిసలాట ఘటన అనంతరం యూపీలోని యోగి సర్కారుపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి.

ఐదెకరాలకే కటాఫ్!

(మొదటిపేజీ తరువాయి)

చర్చించడంతోపాటు రైతుభరోసా విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఇదే అంశంపై చర్చించేందుకు ఈనెల 16న మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది. రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించాలని ఉపసంఘం నిర్ణయించింది. ఈనెల 11 నుంచి 16 వరకు అన్ని జిల్లాలో రైతుల అభిప్రాయాలు తీసుకోనుంది. రోజుకు మూడు సమావేశాల చొప్పున జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో రైతులతో భేటీ కానుంది. ఐదెకరాలకే రైతుభరోసా కటాఫ్ పెట్టాలనే అంశంపై అధికారులతో చర్చించినట్టు తెలిసింది. 92శాతంగా ఉన్న సన్న, చిన్నకారు రైతులకు ఎక్కువగా ఐదెకరాల లోపు భూమే ఉందని ఉపసంఘం భావిస్తోంది. గత ప్రభుత్వంలో రైతు బంధు నిధులను చేయడంలో రూ. 26వేల కోట్లు దుర్వినియోగానికి గురి అయినట్టు ఉపసంఘానికి వ్యవసాయ అధికారులు నివేదకనిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను సబ్ కమిటీకి అందజేశారు. రాష్ట్రంలో సాగు భూమి లెక్కలను అధికారులు మంత్రివర్గానికి అందించినట్టు తెలిసింది.

హైదరాబాద్‌కు ఏపీ సీఎం చంద్రబాబు

నవతెలంగాణ-బంజారా హిల్స్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి జూబ్లీహిల్స్‌లోని తన నివాసం వరకు టీడీపీ శ్రేణులు చంద్రబాబు ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు శ్రేణులు ఘన స్వాగతం పలికారు. టపాకాయలు పేల్చారు. రోడ్డు మార్గంలో ప్రజలకు అభివాదం చేస్తూ చంద్రబాబు ముందుకు సాగారు. జోరు వర్షంలోనూ సైతం తనకోసం వచ్చిన అభిమానులు, కార్యకర్తలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సుమారు రెండు నుంచి మూడు గంటల పాటు ర్యాలీ వర్షంలోనే కొనసాగింది. బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ వరకు టీడీపీ ఫ్లెక్సీలు, తోరణాలతో ఆ రహదారి పసుపు మయంగా మారింది. చంద్రబాబు తెలంగాణ పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్

(మొదటిపేజీ తరువాయి)

నిలిపివేసినా, బిల్లు చెల్లింపులపై ఆ ప్రభావం ఏమీ పడలేదని టీజీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈనెలలో ఇప్పటివరకు 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లు చెల్లింపులు చేశారని వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో బిల్లు చెల్లింపుల్లో జాప్యాన్ని నివారిస్తూ, వినియోగదారులకు మరింత సులభమైన, సౌకర్యవంతమైన పద్ధతిలో కరెంటు బిల్లుపైనే క్యూఆర్ కోడ్ ముద్రించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, సులభంగా బిల్లులు చెల్లించవచ్చని అధికారులు చెప్తున్నారు. ఈ తరహా బిల్లులు ఆగస్టు ఒకటి నుంచి జారీచేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అయితే డిస్కంలు ఈ తరహా క్యూఆర్ కోడ్ పేమెంట్స్‌ను ఇంటిగ్రేటెడ్ కస్టమర్ సర్వీస్ సెంటర్లలో ఎస్టిమేషన్ పేమెంట్స్‌తో పాటు కొన్ని రకాల బిల్లు చెల్లింపులను స్వీకరిస్తున్నాయి.

భోలే బాబాకు రూ.100 కోట్ల ఆస్తులు

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. వీటిలో అత్యధికంగా యూపీలోనే ఉన్నాయి. ఆయన ఆస్తుల విలువ కూడా శ్రీ నారాయణ్ హరి సాకార్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట వీటిని నిర్వహిస్తున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండే వారే వీటి నిర్వహణ కార్యకలాపాలు చూస్తున్నారు. నిత్యం తెలుపు రంగు దుస్తులు, టై, కళ్లద్దాల్లో కనిపించే ఆయన అనుచరులకు దర్శనమిచ్చే సమయంలో భారీ పరేడ్‌తో వస్తారు. దాదాపు 16 మంది వ్యక్తిగత కమాండోలు ఆయన కారుకు ముందు 350 సీసీ బైక్‌లపై ప్రయాణిస్తూ దారిని క్లియర్ చేస్తారు. వెనక 15-30 కార్లతో ఆయన కాన్వాయ్ ఉంటుంది. దీంట్లో తెల్లటి టయోటా ఫార్చునర్ కారులో ఆయన ప్రయాణిస్తారు. కారు సీట్లతో సహా ఇంటీరియర్ సైతం పూర్తిగా తెలుపు రంగులోనే ఉంటుందని ఆయన అనుచరుల్లో కొంతమంది తెలిపారు. సూరజ్‌పాల్ మెయిన్‌పురిలోని ఆశ్రమంలో నివాసముంటారు. హరి నగర్‌గా పిలిచే ఈ ఆశ్రమం 13 ఎకరాల్లో విస్తరించి ఉంది. భోలే బాబా , ఆయన భార్య కోసం ఇక్కడ దాదాపు ఆరు విలాసవంతమైన గదులు నిర్మించినట్టు సమాచారం. అలాగే ఆశ్రమంలోకి ప్రవేశిస్తుండగానే దానికి రూ.10 వేల నుంచి రూ.2.5 లక్షల వరకు ఇచ్చిన 200 మంది దాతల వివరాలు ఉంటాయని తెలుస్తోంది. ఇటావాలో మరో కొత్త ఆశ్రమం నిర్మాణంలో ఉంది. జెన్ పేపర్ లీక్ నిందితుడితో బాబాతో లింకులు బోలేబాబా అలియాస్ సూరజ్ పాల్‌కి జెన్ రిక్రూట్‌మెంట్ పరీక్ష పేపర్ లీక్ కేసు నిందితుడితో సంబంధాలు ఉన్నట్టు విచారణలో వెల్లడైంది. రాజస్థాన్‌కి చెందిన హర్షవర్ధన్ మీనాతో సంబంధాలు ఉన్నట్టు ఏడీజీపీ (స్పెషల్ ఆపరేషన్ గ్రూప్) వి.కె.సింగ్ తెలిపారు. 2020 జూనియర్ ఇంజనీర్ ఎగ్జామ్ (జెఇఎన్) రిక్రూట్ మెంట్ పరీక్ష పేపర్ లీక్ కేసులో హర్షవర్ధన్ ప్రధాన నిందితుడు. రాజస్థాన్ వచ్చినప్పుడల్లా బోలే బాబా దౌసాలోని హర్షవర్ధన్ నివాసంలో ఉండేవాడని చెప్పారు.

ఈ ఏడాది జనవరిలో పేపర్ లీక్ కేసులో దౌసాలోని హర్షవర్ధన్ నివాసంలో సోదా చేశామని, ఆ సమయంలో అక్కడే ఉన్న బోలేబాబా పారిపోయారని అన్నారు. అయితే అతనికి ఈ కేసుతో సంబంధం ఉందా లేదా అన్నది తెలియాల్సి వుందని అన్నారు. హర్షవర్ధన్ నివాసంలో కూడా సత్సంగ్ కార్యక్రమాన్ని నిర్వహించే వాడని చెప్పారు. అతనికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు నివాసంలో అంటించి ఉన్నాయని అన్నారు. హథ్రాస్ తొక్కిసలాట వీడియోలను చూసినపుడు బోలేబాబాను కొందరు ఎస్‌టీజీ అధికారులు గుర్తించారని చెప్పారు. ఘటన అనంతరం పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్ సరెండర్ అయ్యాడు. అతని ఆచూకీ తెలిపితే లక్ష రూపాయల బహుమతి ఇస్తామని యోగి సర్కార్ ప్రకటించింది. అయితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయా..కేసును మమ అనిపిస్తారా..అన్న చర్చ యూపీలో నడుస్తోంది.

బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టయి తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు శుక్రవారం ములాఖాత్ అయ్యారు.. ఆమెతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని కోరారు.న్యాయవ్యవస్థపైన పూర్తి నమ్మకం ఉందనీ, త్వరలోనే బెయిల్ లభిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. ఆమె బెయిల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

నవచిత్రం


కళ్యాణ్ రామ్

పక్కా యాక్షన్ సినిమా

నందమూరి కళ్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న 21వ చిత్రానికి సంబంధించి బ్రాండ్ న్యూ పోస్టర్‌ను లాంచ్ చేసి, ఆయనకు మేకర్స్ స్పెషల్ ట్రీట్ అందించారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. స్టైలిష్ మేకోవర్‌తో ఆయన వైలెంట్‌గా కనిపిస్తున్నారు.
ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ కొన్ని డేర్ డెవిల్ స్టంట్స్ చేయనున్నారు. వీటిల్లో ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్ పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా డైనమిక్ క్యారెక్టర్‌ని పోషిస్తోన్నారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

ప్రీ ప్రొడక్షన్‌లో బింబిసార 2

వశిష్ట దర్శకత్వంలో రూపొందిన 'బింబిసార' అఖండ విజయాన్ని సాధించింది. దీనికి సీక్వెల్‌గా 'రొమాంటిక్' సినిమాను తెరకెక్కించిన అనిల్ పాదూరి 'బింబిసార2'కి దర్శకత్వం వహించనున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ దీన్ని నిర్మించనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాని అతి త్వరలోనే ప్రారంభించబోతున్నారు.

కల్కి విజయాన్ని పరిశ్రమ సక్సెస్‌గా భావిస్తున్నా


నాగ్ అశ్విన్

అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొనె లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'కల్కి 2898 ఎడి'. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై సి. అశ్వనీదత్ నిర్మించారు. మైథాలజీ -ఇన్‌స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్‌గా ఈనె 27న విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి, ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకుంది. రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో శంకరపల్లిలోని 'కల్కి' సెట్స్‌లో గ్రాండ్‌గా జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, 'అందరూ మూవీ చూస్తునందుకు, ఎంకరేజ్ చేస్తున్నందుకు, ఇంత గొప్ప సక్సెస్‌ని ఇచ్చినందుకు మా టీం, వైజయంతీ మూవీస్ తరపున థ్యాంక్స్. ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెస్‌గా భావిస్తున్నాను. ఎన్నో ప్రొడక్షన్స్, యాక్టర్స్, రైటర్స్, అప్ కమింగ్ డైరెక్టర్స్‌కి ఒక డోర్ ఓపెన్ అయ్యింది. ఇలాంటి సైన్స్ ఫిక్షన్ కథలు రాసుకునే వారికి 'కల్కి' రిఫరెన్స్ పాయింట్‌లా ఉంటుంది. తెలుగు సినిమా అంటే మనకి గుర్తుకొచ్చేది 'మాయాబజార్'. మాయాబజార్ మహా భారతానికి ఒక అడాప్టేషన్. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్స్ మహాభారతంలో ఎక్కడా లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. అక్కడి నుంచే ఈ కల్కి కథకు ఇన్స్పిరేషన్ వచ్చింది. పార్ట్ 2కి సంబంధించి 20 రోజులు షూట్ చేశాం. ఇంకా చాలా చేయాలి. చాలా యాక్షన్, బ్యాక్ స్టోరీస్, న్యూ వరల్డ్స్ ఇలా చూడటానికి చాలా ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు క్రియేట్ చేయాలి (నవ్వుతూ). వైజయంతీ మూవీస్ 50 ఏళ్ల జర్నీలోనే కాదు. తెలుగు సినిమా హిస్టరీలోనే ఇది వన్ ఆఫ్ ది మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ఫిల్మ్. ఈ సినిమా గొప్ప సక్సెస్ సాధించి మా ఇన్వెస్ట్‌మెంట్ ఫుల్‌గా రావడం అనేది చాలా థ్యాంక్ ఫుల్‌గా భావిస్తున్నాను. ప్రభాస్‌కి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్‌మెంట్ అయ్యారు. ప్రాజెక్ట్‌ని బిలీవ్ చేసి, బాగా ప్రోత్సహించారు' అని అన్నారు.

హాస్యభరిత వ్యంగ్య చిత్రం


పావని కరణం, సాయి తేజ కల్వకోట

టైటిల్‌తోనే అందరినీ ఆకర్షిస్తోన్న సెటైరికల్ ఫన్నీ ఎంటర్టైనర్ 'పైలం పిలగా'.
వ్యవసాయం చేస్తే కడుపు నిండుతుంది కానీ కోట్లు కూడబెట్టలేమని బలంగా నమ్మిన ఓ యువకుడికి అనుకోకుండా సొంతూళ్లోనే కోట్ల రూపాయల బిజినెస్ చేసుకునే అవకాశం దొరుకుతుంది. కానీ పద్మవ్యూహం లాంటి బ్యూరోక్రసీ వలలో చిక్కుకుని ఎలాంటి అవస్థలు పడ్డాడు?, చివరకు ఏం చేసాడు? తెలంగాణ నేపథ్యంలో సాగే హాస్యభరిత వ్యంగ్య చిత్రమిది.
'పిల్లా పిలగాడు' వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ కల్వకోట, పుష్ప సినిమా ఫేమ్ పావని కరణం జంటగా నటించారు.
అగ్రతారలతో 100కి పైగా యాడ్ ఫిల్మ్ చేసిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలోని 'సోడు సోడు నొక్కమే నీ సోకు' అనే పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఎన్నో సెన్సేషనల్ సాంగ్స్ అందించిన యశ్వంత్ నాగ్, రామ్ మిర్యాల, ఆనంద్ గుర్రం కాంబినేషన్‌లో వస్తోన్న ఈ పాట గురించి డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లాడుతూ,'మంచి సాహిత్యానికి మంచి ట్యూన్ తోడైతే ఆ పాటలు ఎవర్ గ్రీన్‌గా నిలిచిపోతాయి. అలాంటి మంచి పాటల్లో ఈ పాట కచ్చితంగా ఉంటుందని ఆశిస్తున్నాను. పాటతో పాటు సినిమా కూడా విజయవంతం కావాలని కోరుకుకుంటున్నా' అని అన్నారు. 'కంటెంట్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్‌తో వస్తున్న మమ్మల్ని ప్రోత్సహిస్తున్న శేఖర్ కమ్ములకి ధన్యవాదాలు' అని ప్రొడ్యూసర్ రామకృష్ణ బొదుల చెప్పారు. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై రామకృష్ణబొద్దుల, ఎస్.కే.శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మించారు.

గల్లీ గ్యాంగ్ స్టార్స్


సంజయ్ శ్రీ రాజ్, ప్రియ శ్రీనివాస్

'క్లూ', 'మంచి కాఫీ లాంటి కథ' వంటి షార్ట్ ఫిలిమ్స్‌లో నటించిన సంజయ్ శ్రీ రాజ్‌ను హీరోగా, ప్రియ శ్రీనివాస్‌ని హీరోయిన్‌గా పరిచయం చేస్తున్న సినిమా 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'. 'మే 16' అనే ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మించిన సంస్థ ఏ బి డి ప్రొడక్షన్స్ మరో అడుగు ముందుకు వేస్తూ ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని పాటలు ఆపిల్ మ్యూజిక్, స్పోటిఫై, అమెజాన్ మ్యూజిక్, రిసో ప్లేయర్, హంగమ, జియో సావన్, గాన యుట్యూబ్ మ్యూజిక్ తదితర మాధ్యమాలల్లో అందరినీ అలరిస్తున్నాయి. ఈ చిత్రంలోని 'భోలో శంకరా' పాటకి విశేష ఆదరణ లభించింది. దర్శకుడు ధర్మ మాట్లాడుతూ, 'ఈ సినిమాని నెల్లూరులో షూట్ చేశాం. ఒక గల్లీలో నివసించే అనాథలు, వాళ్ళు ఎదుర్కొనే సంఘటనల సమాహారం ఈ సినిమా' అని చెప్పారు. 'ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ- ఎడిటింగ్- డి ఐ- దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలుతో పాటు కథలో కూడా ధర్మ పాత్ర ఎంతో ఉంది' అని డైరెక్టర్ వెంకటేష్ కొండిపోగు అన్నారు. ప్రొడ్యూసర్ డా. ఆరవేటి యశోవర్ధన్ మాట్లాడుతూ, 'క్రైమ్ డ్రామా చుట్టూ జరుగుతుంది. అని ఇందులో నాలుగు ముఖ్య పాత్రలైన అనాథలు, వాళ్ళ జీవితాల చుట్టూ కథ తిరుగుతుంది. ఈనెల 26న సినిమాని రిలీజ్ చేస్తున్నాం' అని తెలిపారు.

సారంగదరియా రిలీజ్‌కి రెడీ


రాజా రవీంద్ర, యశస్విని

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం చేస్తూ ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మించిన చిత్రం 'సారంగదరియా'.
ఈనెల 12న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీ ట్రైలర్‌ను హీరో నిఖిల్ లాంచ్ చేశారు. 'కులం అంటే రక్తం కాదు.. పుట్టుకతో రావడానికి.. మనం చేసే పనే కులం', 'మందు, సిగరెట్, పేకాట, బెట్టింగ్‌లకంటే పెద్ద వ్యసనం ఫెయిల్యూర్.. అది మనకు తెలియకుండానే మనం రాజీ పడి బతికేలా చేస్తుంది.. నువ్వింతే.. ఇంతకు మించి ఏం చేయలేవని చెప్పి బాస్ అయి కూర్చుంటుంది'. అనే డైలాగ్స్ కథ, పాత్రల లోతుని చూపిస్తున్నాయి. ఈ ట్రైలర్‌లో రాజా రవీంద్ర ఓ మిడిల్ క్లాస్ ఫాదర్, గొప్ప ఉపాధ్యాయుడిగా కనిపిస్తున్నారు. ఈ ట్రైలర్‌లో బ్యాక్ గ్రౌండ్‌లో వినిపించే పాటలు, ఆర్ఆర్ చక్కగా ఉన్నాయి. వినయ్ కొట్టి రాసిన డైలాగ్స్ ఆలోచింపజేసేలా ఉన్నాయి.

ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో..

షెరాజ్ మెహ్ది దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా 'పౌరుషం - ది మ్యాన్‌హుడ్'. యువిటీ హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి ఈ చిత్రాన్ని నిర్మించారు.
ఓ వైపు షూటింగ్ చేస్తూనే, మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా చిత్ర ట్రైలర్‌ని రిలీజ్ చేశారు.
లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈ ట్రైలర్ రిలీజ్ వేడుకలో డాక్టర్ ఒలంపియా ఏ.జెలినీ, హాలీవుడ్ హీరోయిన్, సింగర్ ల్యూబా పామ్, అంబర్ మార్టినేజ్, సాగే, హాలీవుడ్ లక్స్ ఏంజెల్స్ స్టూడియోస్ కో- ప్రొడ్యూసర్ లెన్నీ విటుల్లి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.
ఉమ్మడి కుటుంబంలో ఎదురయ్యే సవాళ్లు, పాత సంప్రదాయాలను ప్రశ్నించేలా ఉంది?, యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ రెండూ ఉంటాయని ట్రైలర్ ద్వారా స్పష్టం చేశారు మేకర్స్. నేటి సమాజాన్ని ఆకర్షించే సన్నివేశాలతో కట్ చేసిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేసింది.



సౌండ్‌ట్రాక్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్న ఈ చిత్రంలో సుమన్ తల్వార్, మేకా రామ కృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, ఆమని, గీతా రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: షెరాజ్ మెహ్ది, డిఓపీ: కావేటి ప్రవీణ్.

ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్

సాయికుమార్ మరో ఫెరోషియస్ పాత్రతో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చెయ్యబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ప్రణయగోదారి'. ఇందులో పెదకాపు అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు.
పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో హాస్యనటుడు అలీ కుటుంబానికి చెందిన సదన్ హీరోగా నటిస్తున్నారు. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ రావినూతల ముఖ్య పాత్రలో నటిసున్నారు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాయికుమార్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం తెలంగాణ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా మునుగోడు ప్రాంతానికి చెందిన పారుమళ్ళ లింగయ్య ఇలాంటి మంచి సినిమాను నిర్మించినందుకు అభినందనలు. ఆయనకు నా సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణతో మంచి విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని అన్నారు.



దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, 'ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల వారిని అలరిస్తుంది. టైటిల్‌కి తగ్గట్టుగా నేచురల్ లొకేషన్స్‌లో చిత్రీకరణ చేస్తున్నాం. గోదారి అందాలు, అక్కడి ప్రజల జీవన విధానాలు చిత్రంలో కనిపిస్తాయి. అతి త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చెప్పారు.

చాంపియన్‌కు స్వాగతం

సిరాజ్‌కు జన నీరాజనం హైదరాబాద్‌లో భారీ ర్యాలీ



నవతెలంగాణ-హైదరాబాద్
ప్రపంచ చాంపియన్, హైదరాబాదీ మియా భాయ్ మహ్మద్ సిరాజ్‌కు తెలుగు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ సాధించిన తొలిసారి హైదరాబాద్‌కు చేరుకున్న మహ్మద్ సిరాజ్‌కు నగరంలో అభిమానులు భారీ స్థాయిలో స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయంలోనే మొదలైన సందడి.. మెహిదిపట్నంలో భారీ ర్యాలీతో ముగిసింది. సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌కు చేరుకున్న మహ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) తరఫున సీఈవో సునీల్, రవి కుమార్‌లు పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. మెహిదిపట్నంలోని సరోజిని కంటి ఆసుపత్రి నుంచి ఈద్గా గ్రౌండ్ వరకు మహ్మద్ సిరాజ్ విజయోత్సవ ర్యాలీ సాగింది. 'బడే మియాన, హైదరాబాద్ పేస్ గన' అంటూ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీ20 ప్రపంచకప్ మెడల్, జాతీయ పతాకం పట్టుకుని సిరాజ్ భావోద్వేగానికి లోనయ్యాడు. డీజే, బ్యాండ్, బాణాసంచా, అభిమానుల సందడితో మెహిదిపట్నం ప్రాంతం జన జాతరను తలపించింది. చాంపియన్ స్టార్‌కు స్వాగతం పలికిందుకు అభిమానులు, ప్రజలు రోడ్డుకు ఇరు వైపులా బారులుతీరారు. నగరం నలుమూలల నుంచి అభిమానులు రావటంతో ముందస్తు ఏర్పాట్లు చేయటంలో పోలీసుల విఫలం అయ్యారు!.

ఆటలు

ఇక కుర్రాళ్ల వేట!

- నేడు జింబాబ్వేతో తొలి టీ20 పోరు
- సిరీస్ క్లీన్‌స్వీప్‌పై గిల్ సేన గురి

సాయంత్రం 4.30 నుంచి సోనీస్పోర్ట్స్‌లో..

ఓ పక్క 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయోత్సవ క్షణాల నుంచి అభిమానులు ఇప్పటికీ బయటపడలేదు. సుదీర్ఘ విరామం అనంతరం వరల్డ్‌కప్ సాధించిన టీమ్ ఇండియాకు స్వదేశంలో కనీవినీ ఎరుగని ఘన స్వాగతం లభించింది. క్రికెటర్లు, అభిమానులు పొట్టి కప్పు మత్తులోనే ఉన్నారు!.


మరోవైపు, స్వదేశంలో జరుగబోయే 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్ సమర సన్నాహకం పూరించేందుకు కుర్రాళ్లు జింబాబ్వే పర్యటనలో సిద్ధమవుతున్నారు. కోహ్లి, రోహిత్, జడేజా వీడ్కోలుతో జట్టులో కనీసం మూడు బెర్తులు ఖాళీ అయ్యాయి. పొట్టి ఫార్మాట్ జట్టులో స్థానం సుస్థిరం చేసుకునేందుకు జింబాబ్వేతో సిరీస్‌లో సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నారు. భారత్, జింబాబ్వే ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో నేడు తొలి సమరం.

నవతెలంగాణ-హరారే

ఐసీసీ టీ20 ప్రపంచకప్ నయా చాంపియన్‌కు స్వదేశంలో అఖండ స్వాగతం. స్వదేశంలో సంబురాల్లో మునిగినా.. భవిష్యత్ ప్రణాళికలను అప్పుడే పట్టాలు ఎక్కించింది బీసీసీఐ. 15 మందితో కూడిన యువ జట్టుతో శుభ్‌మన్ గిల్ జింబాబ్వే పర్యటనకు వెళ్లాడు. దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా స్థానాలు సొంతం చేసుకునేందుకు కుర్రాళ్లు కన్నేశారు. మరోవైపు జింబాబ్వే టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించకపోయినా.. చాంపియన్ టీమ్‌కు గట్టి పోటీ ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించేందుకు ఎదురుచూస్తుంది. హరారేలో నేడు భారత్, జింబాబ్వే తొలి టీ20 పోరు.

కుర్రాళ్లపైనే ఫోకస్

అభిషేక్ శర్మ.. ఐపీఎల్ 2024లో ట్రావిశ్ హెడ్‌తో కలిసి టీ20 బ్యాటింగ్ గతిని మార్చివేసిన విధ్వంసకారుడు. పవర్‌ప్లేలోనే కాదు మిడిల్ ఓవర్లలోనూ నిలకడగా బౌండరీలు బాదగల సత్తా ఉన్నోడు. ఐపీఎల్ 2024లో అత్యధిక సిక్సర్లు కొట్టిన అభిషేక్ శర్మ నేడు భారత్ తరఫున తొలి మ్యాచ్



ఆడనున్నాడు. స్వదేశంలో విజయోత్సవంలో మునిగితేలుతున్న యశస్వి జైస్వాల్ తొలి రెండు మ్యాచులకు అందుబాటులో ఉండటం లేదు. దీంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఇన్నింగ్స్ ఓపెన్ చేయనున్నాడు. అభిషేక్ శర్మ పవర్ హిట్టింగ్ స్కిల్స్‌పై ఎక్కువగా ఫోకస్ ఉండనుంది. టీ20 ప్రపంచకప్ జట్టుకు అనూహ్యంగా దూరమైన రింకూ సింగ్.. ఈ ఏడాది ఐపీఎల్‌లో మెరిసేందుకు పెద్దగా అవకాశం చిక్కలేదు. మే 26 తర్వాత ఆటకు దూరంగా ఉన్న రింకూ సింగ్ నేడు మైదానంలో ఏం మ్యాజిక్ చేస్తాడో చూడాలి. సంజు శాంసన్ జింబాబ్వేకు చేరేందుకు సమయం పట్టనుండటంతో.. ధ్రువ్ జురెల్ పొట్టి ఫార్మాట్‌లో అరంగ్రేటం చేసేందుకు అవకాశం కనిపిస్తుంది. స్పిన్‌కు సహకరించే పిచ్‌పై రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్‌లు మాయ చేసేందుకు ఎదురు చేస్తున్నారు. అవేశ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, ఖలీల్ అహ్మద్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. బ్యాటింగ్ లైనప్‌లో రియాన్ పరాగ్, రుతురాజ్ గైక్వాడ్ కీలకం కానున్నారు.

పోటీ ఇవ్వగలరా?

ఆతిథ్య జింబాబ్వే టీ20 సిరీస్‌లో ఒక్క విజయమైనా సాధించాలనే సంకల్పంతో బరిలోకి దిగుతోంది. భారత్‌తో మ్యాచ్ కావటంతో జింబాబ్వే బోర్డుకు కాసుల కొరత తీరనుండగా.. మెరుగైన ప్రదర్శనతో గ్లోబల్ టీ20 ఫ్రాంచైజీలను ఆకర్షించవచ్చని క్రికెటర్లు ఆశిస్తున్నారు. కెప్టెన్ సికందర్ రజా ప్రపంచ శ్రేణి ఆటగాడు. కానీ అతడికి సహచరుల నుంచి ఏ మేరకు మద్దతు లభించేది అనుమానమే. భారత జట్టు కుర్రాళ్లతో కూడినా.. అందరూ ఐపీఎల్‌లో వీరోచిత ప్రదర్శన చేసిన వారే. జింబాబ్వే జట్టులో చాలా మంది క్రికెటర్లు ఈ సిరీస్‌తో అంతర్జాతీయంగా తమను తాము పరిచయం చేసుకోవాలని తపన పడుతున్నారు.

పిచ్, వాతావరణం

హరారేలో ఈ ఏడాది జరగనున్న తొలి టీ20 మ్యాచ్ ఇదే. ఇక్కడ జరిగిన మ్యాచుల్లో ఓ మోస్తరు స్కోర్లే నమోదయ్యాయి. గత 12 మ్యాచుల్లో తొలి ఇన్నింగ్స్‌ల్లో నాలుగు సార్లు మాత్రమే 150 ప్లస్ పరుగులు వచ్చాయి. ఈ పిచ్‌పై స్పిన్నర్లు మెరుగ్గా రాణించారు. పేసర్లకు ఆశించిన సహకారం లభించకపోవచ్చు. నేడు భారత్, జింబాబ్వే తొలి టీ20కి ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ సమాచారం.

తుది జట్లు (అంచనా)

భారత్ : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, రియాన్ పరాగ్, రింకూ సింగ్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, ఖలీల్ అహ్మద్.

జింబాబ్వే : బ్రియాన్ బెనెట్, మరుమణి, సికిందర్ రజా (కెప్టెన్), కాంప్‌బెల్, నక్వీ, క్లైవ్ మాదాండే, వెస్లీ, లూక్ జాంగ్వే, ఫరాజ్ అక్రమ్, వెల్లింగ్టన్ మసకద్జ, బ్లెస్సింగ్ ముజరబాని.



పావోలిని జోరు

- ప్రీ క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశం
- వింబుల్డన్

లండన్ (ఇంగ్లాండ్) : వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లో ఇటలీ భామ జాస్మిన్ పావోలిని ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లో ఏడో సీడ్ జాస్మిన్ శుక్రవారం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో అలవోక విజయం సాధించింది. కెనడా క్రీడాకారిణి బియాంకపై 7-6(7-4), 6-1తో వరుస సెట్లలో విజయం సాధించింది. ఓ ఏస్ కొట్టిన జాస్మిన్.. నాలుగు బ్రేక్ పాయింట్లతో సత్తా చాటింది. పాయింట్ల పరంగా 69-52తో బియాంకపై పైచేయి సాధించింది. 12 సీడ్, అమెరికా స్టార్ మడిసన్ కీస్‌కు మూడో రౌండ్లో మెరిసింది. ఉక్రెయిన్ అమ్మాయి మార్టాపై 6-4, 6-3తో వరుస సెట్లలో గెలుపొందింది. రెండు ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో మడిసన్ మెప్పించింది. మార్టా ఏడు గేమ్ పాయింట్లకే పరిమితం కాగా.. మడిసన్ కీస్ 12 గేమ్ పాయింట్లతో ముందంజ వేసింది. అమెరికా అమ్మాయి ఎమ్మా నవారో మూడు సెట్ల మ్యాచ్‌లో డయానపై పైచేయి సాధించింది. రష్యా అమ్మాయి తొలి సెట్లో 6-2తో గెలుపొంది ముందంజ వేసినా.. వరుస సెట్లలో 6-3, 6-4తో పుంజుకున్న ఎమ్మా ప్రీ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. 14వ సీడ్, రష్యా అమ్మాయి దరియా కసట్కియ 6-7(6-8), 6-4, 4-6తో పౌలా బడోసాతో మ్యాచ్‌లో పోరాడి ఓడింది. పురుషుల సింగిల్స్‌లో బల్గేరియా ఆటగాడు, పదో సీడ్ గ్రిగర్ దిమిత్రోవ్ 6-3, 6-4, 6-3తో మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్)పై వరుస సెట్లలో విజయం సాధించాడు. 12వ సీడ్ టామీ పాల్ 6-3, 6-4, 6-2తో అలెగ్జాండర్ బబ్లిక్‌పై గెలుపొందాడు. ఆలస్యంగా ముగిసిన రెండో రౌండ్ మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) 6-2, 6-1, 6-4తో ఏకపక్ష విజయం సాధించాడు.

పొట్టి పోరులో భంగపాటు

తొలి టీ20లో అమ్మాయిల పరాజయం



చెన్నై : భారత్, దక్షిణాఫ్రికా మహిళల తొలి టీ20లో ఆతిథ్య టీమ్ ఇండియా పరాజయం పాలైంది. వన్డే, టెస్టు సిరీస్ విజయంతో ఫేవరేట్‌గా బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ సేనకు సఫారీ అమ్మాయిలు ఝలక్ ఇచ్చారు. 190 పరుగుల ఛేదనలో భారత్ 177/4 పరుగులే చేసింది. 12 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఛేదనలో స్మృతీ మంధాన (46, 30 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), షెఫాలీ వర్మ (18) తొలి వికెట్‌కు 56 పరుగులతో అదిరే ఆరంభం అందించారు. హేమలత (14), హర్మన్‌ప్రీత్ కౌర్ (35) అంచనాలను అందుకోలేదు. జెమీమా రోడ్రిగస్ (53 నాటౌట్, 30 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) పోరాటం చేసినా.. భారత్‌కు భంగపాటు తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 189/4 పరుగులు చేసింది. బ్రిట్స్ (81), కాప్ (57) అర్ధ సెంచరీలతో కదం తొక్కటంతో సఫారీలు భారీ స్కోరు సాధించారు. భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 ఆదివారం జరుగనుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

జపాన్‌లో ఒంటరి జీవితంపైనే మక్కువ !

- రికార్డు స్థాయిలో పెరిగిన సంఖ్య
- ఆర్థిక ఇబ్బందులతోనే వివాహాలకు దూరం
- జాతీయ సర్వేలో వెల్లడి



టోక్యో : జపాన్‌లో రికార్డు స్థాయిలో ప్రజలు ఒంటరిగానే జీవిస్తున్నారని ప్రభుత్వ సర్వేలో వెల్లడైంది. 18ఏళ్ళలోపు పిల్లలు వున్న కుటుంబాల సంఖ్య కూడా గతంలో ఎన్నడూ లేని రీతిలో పడిపోయిందని పేర్కొంది. గతేడాది జూన్ నాటికి ఒకే వ్యక్తి వున్న కుటుంబాల సంఖ్య 1.85కోట్లకు చేరుకుంది. మొత్తంగా అన్ని కుటుంబాలతో పోలిస్తే ఈ కుటుంబాలు 34శాతంగా వున్నాయి. 1986లో ఈ అంశాలకు సంబంధించి రికార్డులు నమోదు చేయడం ఆరంభమైనప్పటి నుండి ఇదే అత్యధిక శాతమని ఆరోగ్య, కార్మిక సంక్షేమ శాఖ నిర్వహించిన జాతీయ సర్వే పేర్కొంది. ఒంటరిగా జీవించేవారు, ఒంటరిగా వుండే వృద్ధులు 80.55 లక్షలుగా వుంది. ఇది రెండవ అత్యధికంగా వుంది. దీనికి విరుద్ధంగా, 18ఏళ్ళలోపు పెళ్ళికాని పిల్లలు వున్న కుటుంబాల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో 90.83లక్షలకు పడిపోయింది. వృద్ధ జనాభా పెరిగిపోవడం, జననాల సంఖ్య తగ్గిపోవడం వంటి సవాళ్ళను ప్రస్తుతం జపాన్ ఎదుర్కొంటోంది. అవివాహితులుగా వుండిపోతున్న వారి సంఖ్య పెరిగిపోవడం ఇందుకు ప్రధాన కారణంగా వుందని ఆరోగ్య, కార్మిక సంక్షేమ శాఖ వర్గాలు వ్యాఖ్యానించాయి. పెళ్ళి చేసుకోకుండా జీవితాన్ని గడుపుతున్నవారిలో చాలామంది రెగ్యులర్ ఉద్యోగులు కాదు, దీంతో వీరు ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని, పెళ్ళిళ్ళకు దూరంగా వుంటున్నారని జపాన్ ఆర్థికవేత్త తకషి కదొకురు వ్యాఖ్యానించారు.

అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై కూడా సర్వే దృష్టి సారించింది. జీవితం చాలా కష్టంగా సాగుతోందని 59.6శాతం కుటుంబాలు వ్యాఖ్యానించాయి. ఇది గతేడాదితో పోలిస్తే 8శాతం పాయింట్లు ఎక్కువ. ముఖ్యంగా పిల్లలు వున్న 65శాతం కుటుంబాలు తమ ఆర్థిక పరిస్థితులు సవాళ్ళను విసురుతున్నాయని చెప్పారు. 2022తో పోలిస్తే గణనీయంగా వీరి సంఖ్య పెరిగింది. జీవన వ్యయం బాగా పెరిగిపోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. సగటు కుటుంబ ఆదాయం బాగా తగ్గిపోయింది. గత సర్వేలో సగటున 50.46లక్షల యెన్‌లు ఆదాయం వుండగా, ప్రస్తుత సర్వేలో ఈ ఆదాయం 50.24 లక్షల యెన్‌లకు పడిపోయింది.

కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్‌తో పాల్గొనండి



పౌరులకు సిజెఐ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్న పౌరులు తమ వివాదాలను సామరస్యంగా, సత్వరంగా పరిష్కరించుకోవడానికి ప్రత్యేక లోక్ అదాలత్‌లో పాల్గొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించుకోవడానికి, సుప్రీంకోర్టు ఏర్పాటై 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జులై 29 నుంచి ఆగస్టు 3 వరకూ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని సుప్రీంకోర్టు అధికారిక వైబ్‌సైట్‌లో పొందుపర్చారు. భారీ సంఖ్యలో పెండింగ్ కేసులు కోర్టులో పేరుకుపోవడం న్యాయమూర్తుల్లో ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. తన సహోద్యోగులందరి తరపున, సుప్రీంకోర్టు సిబ్బంది తరపున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేసులు పెండింగ్‌లో ఉన్న పౌరులందరికీ, న్యాయవాదులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు సిజెఐ తెలిపారు.

జనరల్ కోచ్‌ల పెంపుదలకు ప్రత్యేక డ్రైవ్ : అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ : రైళ్లలో జనరల్ కోచ్‌ల సంఖ్యను భారీగా పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే 2,500 జనరల్ కోచ్‌ల తయారీ చేపట్టామని, మరో 10 వేల కోచ్‌ల తయారీకి కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించిందని ఆయన తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మరో 50 అమృత్ భారత్ రైళ్ల తయారీని ప్రారంభించామన్నారు. గతేడాది డిసెంబర్‌లో మాల్దా, దర్భాంగా నుంచి ప్రధాని మోడీ రెండు అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఇవేకాక మరో 150 అమృత్‌భారత్ రైళ్ల తయారీ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. గతేడాది 5,300 కొత్త రైల్వే ట్రాక్‌లను జోడిస్తామని, ఈ ఏడాది కూడా 800 కిలోమీటర్ల పైగా ట్రాక్‌లను జోడిస్తామని రైల్వే మంత్రి తెలిపారు. కవాచ్ సిస్టమ్ అమలు చేసే ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు.

వెనక్కి తగ్గిన ఉక్రెయిన్

కైవ్ : ఉక్రెయిన్ సైన్యం తూర్పు నగరం చాసివ్ యార్ నుండి వెనక్కి తగ్గింది. ఆ ప్రాంతాన్ని తమ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయని రష్యా ప్రకటించింది. తూర్పు డొనెట్స్క్ ప్రాంతంలోని చాసివ్ యార్‌లో కొంత భాగం నుండి తమ దళాలు వైదొలిగాయని ఉక్రెయిన్ సైన్యం గురువారం తెలిపింది. చాసివ్ యార్ ఎత్తైన ప్రదేశంలో ఉంది. రష్యన్ దళాలు పట్టణంపై పూర్తి నియంత్రణను ఏర్పరుచుకుంటే, ఉక్రెయిన్ నగరాలైన క్రామాటోర్స్క్, స్లోవియన్స్క్ వైపు పశ్చిమ దిశగా ముందుకు సాగడానికి వారు దానిని స్టేజింగ్ పోస్ట్‌గా ఉపయోగించుకోవచ్చు.

జలదిగ్బంధంలో అసోం

- నీటిలో నానుతున్న దిబ్రూగఢ్
- 62కి పెరిగిన మృతులు
- 22లక్షలమంది ప్రభావితం



గౌహతి : అస్సాంలో వరదల పరిస్థితి దారుణంగా వుంది. అన్ని ప్రధాన నదులు ప్రమాద స్థాయిని దాటి పొంగి పొర్లుతున్నాయి. దాదాపుగా 22లక్షల మంది ప్రజలు వరద బాధితులుగా మారారు. గత ఎనిమిది రోజులుగా నీటిలో నానుతున్న దిబ్రూగఢ్ పట్టణంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ వరద పరిస్థితులను సమీక్షించారు. తక్షణమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుద్ఘాతం వల్ల ఎవరూ ప్రమాదం బారిన పడకుండా వుండేందుకే విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు అధికారులు చెబుతున్నారు. కాలినడకన కొన్ని వరద బాధిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు. వారితో మాట్లాడారు.

దిబ్రూగఢ్ పట్టణం ఇలా మునిగిపోవడానికి గల కారణాలు, వాటికి పరిష్కారం కనుగొనేందుకు నిపుణులతో, స్థానికులతో చర్చలు జరుపుతున్నామన్నారు. మూసుకుపోయిన డ్రెయిన్లు కారణంగా పట్టణంలో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. పైగా మరోవైపు బ్రహ్మపుత్ర నది కూడా ప్రమాదకరస్థాయిని దాటి ప్రవహిస్తోంది. నీటినిబయటకు పంపడం మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. 29 జిల్లాల్లో దాదాపు 22లక్షలమంది వరద బారిన పడ్డారు. వరదలు, కొండచరియలు విరిగిపడడం, తుపానుల్లో మృతి చెందిన వారి సంఖ్య 62కి పెరిగింది. మరో ముగ్గురి ఆచూకీ తెలియరాలేదు. బాధిత ప్రాంతాల్లో 698 సహాయక శిబిరాలను ఏర్పాటు చేశారు. వీటిలో 39,338మంది తల దాచుకున్నారు.

అంబేద్కర్ ఫ్లెక్సీ చించిన దుండగులు

- దళిత యువకుడి ఇంటిపై దాడి
- గొల్లప్రోలు మండలం దుర్గాడలో ఉద్రిక్తత



పిఠాపురం : కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో అంబేద్కర్ ఫ్లెక్సీని దుండగులు చించివేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా గ్రామంలో పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా గ్రామంలోని రాజు మిల్లు సమీపంలో ఎస్‌సి కాలనీ వద్ద దళితులు భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి వంగవీటి మోహన్‌రంగ జయంతి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ ఎస్‌సి కాలనీ సమీపానికి చేరుకుంది. ఈ సమయంలో కొంతమంది దుండగులు అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేశారు. అనంతరం అదే కాలనీలో నివాసం ఉంటున్న దళితుడు ఎస్.శ్రీనివాస్ ఇంటిపై ర్యాలీలో పాల్గొన్న ఎం.సాయి మరికొంత మంది యువకులు మద్యం, కూల్ డ్రింక్ సీసాలతో దాడి చేశారు. కులం పేరుతో దూషిస్తూ అవమానకరంగా మాట్లాడారని గొల్లప్రోలు పోలీసులకు శ్రీను ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా ప్రాంతాన్ని మాలమహానాడు నాయకులు సందర్శించారు.



పోరాటాలకు స్ఫూర్తి పర్స

- సీఐటీయు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

అనంతపురం : కార్మికులు, శ్రామికులు, కర్షకుల కోసం నిరంతరం పోరు సాగించిన పర్స సత్యనారాయణ పోరాటాలు స్ఫూర్తిదాయకమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. కార్మికోద్యమ నిర్మాత, మార్క్సిస్టు యోధుడు పర్స సత్యనారాయణ శత జయంతి సభను అనంతపురంలోని గణేనాయక్ భవన్‌లో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ఆహ్వానితులుగా, జిల్లా అధ్యక్షులు ఎం.నాగమణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సింగరావుతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పర్స సత్యనారాయణ జీవిత విశేషాలు, పోరాటాలు, సాధించిన విజయాలపై రూపొందించిన పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు.

అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ.. తెలంగాణా సాయుధ పోరాటం, సింగరేణి బొగ్గు గనుల కార్మికుల హక్కుల సాధన, కనీస వేతనాల పెంపుదల కోసం పర్స సత్యనారాయణ చేసిన పోరాటాలు చారిత్రకంగా నిలిచిపోయాయని తెలిపారు. ఆంధ్ర మహాసభ పేరుతో పటేల్, పత్వారీ వ్యవస్థను పర్స సత్యనారాయణ, సిఐటియు ప్రధాన కార్యదర్శి నండూరు ప్రసాదరావు నిర్మూలించగలిగారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన పోరాటాల్లో తనదైన పాత్ర పోషించారని వివరించారు. కార్యకర్తలు నాయకులు కావాలని, వారందరూ రాజ్యాధికారం చేపట్టాలనే సంకల్పంతో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌టిఆర్ శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా, జిల్లా నాయకులు గోపాల్, రమాదేవి, శంకుంతల, కె.నాగభూషణ, ఎటిఎం.నాగరాజు, ఎజి.రాజమోహన్, జమున పాల్గొన్నారు.

6వ తరగతి పాఠ్య పుస్తకాల జాప్యం

- కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ : 6వ తరగతి పాఠ్య పుస్తకాల ప్రచురణ, పంపిణీల్లో జాప్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శించింది. పిల్లల చదువును విద్యాశాఖ నాశనం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వ అసమర్థత ప్రతీరోజూ కొత్త స్థాయిలకు చేరుకుంటుందని తెలిపింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'నేషనల్ టెస్టింగ్ అథారిటీ ద్వారా పరీక్షల ప్రక్రియను నాశనం చేసిన తరువాత నరేంద్ర మోడీకి చెందిన విద్యా మంత్రిత్వ శాఖ మా పిల్లల చదువును నాశనం చేస్తోంది' అని జైరాం రమేష్ విమర్శించారు. 'విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) 6వ తరగతి విద్యార్థులకు సైన్స్, గణితం, సామాజిక శాస్త్రాల పాఠ్యపుస్తకాలను ప్రచురించడంలో విఫలమైంది' అని విమర్శించారు. నేషనల్ సిలబస్ అండ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కమిటీ (ఎన్ఎస్‌టిసి) ఇంకా పాఠ్యపుస్తకాలను ఖరారు చేయలేదని చెప్పారు. ముద్రణకు మరో 10 నుంచి 15 రోజులు పడుతుందని అన్నారు. కొత్త పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి రెండు నెలలు పడుతుందని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత ప్రతీ రోజూ కొత్త స్థాయిలకు చేరుకుంటుందని విమర్శించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి 3వ, 6వ తరగతులకు కొత్త పాఠ్యపుస్తకాలు ప్రవేశపెడతామని ఎన్‌సిఇఆర్‌టి గతంలోనే ప్రకటించింది. అయితే 6వ తరగతి పాఠ్య పుస్తకాలు ఆలస్యమవుతున్నాయి. ఏప్రిల్ నుంచే వీటిని బోధించాల్సి ఉంది.

ఆగస్టు 11న నీట్ పరీక్ష

న్యూఢిల్లీ : నీట్ పరీక్షను ఆగస్టు 11న నిర్వహిస్తున్నట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బిఇఎంఎస్) శుక్రవారం ప్రకటించింది. రెండు షిఫ్ట్‌ల్లో ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఇతర వివరాలు ఎన్‌బిఇఎంఎస్ వెబ్‌సైట్‌లో వుంచుతారు. నిర్దిష్ట పోటీ పరీక్షల సమగ్రతపై సందేహాలు, అనుమానాలు తలెత్తడంతో ముందస్తు జాగ్రత్తగా నీట్ పిజి ప్రవేశ పరీక్షను వాయిదా వేసినట్లు ఆరోగ్య శాఖ ప్రకటించింది. జూన్ 23న ఉదయం పరీక్ష జరగానికి కేవలం కొద్ది గంటల ముందు ఈ ప్రకటన వెలువడింది. జులై 2న కేంద్ర హోం శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ, ఎన్‌బిఇఎంఎస్ దాని సాంకేతిక భాగస్వామి టిసిఎస్, సైబర్ సెల్ అధికారులు పాల్గొని నీట్ పిజి సన్నద్ధతపై చర్చించారు. రాబోయే రోజుల్లో పరీక్ష నిర్వహణకు వ్యవస్థ యొక్క ధృఢత్వాన్ని ఈ సమావేశంలో సమీక్షించారు.

నిజాయితీ అభ్యర్థుల ప్రయోజనాలు దెబ్బతింటాయి

కోర్టుకు కేంద్రం అఫిడవిట్

వివాదాస్పదంగా మారిన నీట్ పరీక్షను రద్దు చేయడం సహేతుకమైన చర్య కాదని కేంద్రం సుప్రీం కోర్టుకు తెలియచేసింది. దీనివల్ల నిజాయితీగా పరీక్ష రాసిన లక్షలాదిమంది అభ్యర్థుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటాయని పేర్కొంది. అభ్యర్థులు, కోచింగ్ సంస్థలు, తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్లపై ప్రతిస్పందిస్తూ కేంద్రం కోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. మొత్తంగా ఈ అవకతవకలు, అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు జరపాలని సిబిఐని కోరినట్లు కేంద్ర విద్యాశాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన పరీక్ష విశ్వసనీయతను దెబ్బతీసేలా పెద్ద స్థాయిలో ఎలాంటి రుజువులు లేనందున, ఇప్పటికే ఫలితాలు వెల్లడించిన పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదని కేంద్రం పేర్కొంది. ఈ నెల 8న కోర్టు ఈ పిటిషన్లపై విచారణ జరపనుంది.

ఎంపీలుగా అమృత్‌పాల్ సింగ్, ఇంజనీర్ రషీద్ ప్రమాణస్వీకారం





న్యూఢిల్లీ : ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన అమృతపాల్ సింగ్, ఇంజనీర్ రషీద్‌లు శుక్రవారం ఎంపీలుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రస్తుతం జైలులో ఉన్న వీరికి ప్రమాణస్వీకారం కోసం కోర్టులు ప్రత్యేకంగా పెరోల్‌ను మంజూరు చేశాయి. దీంతో ప్రత్యేక భద్రత మధ్య వీరిని పార్లమెంట్‌కు శుక్రవారం ఉదయం తీసుకొని వచ్చారు. లాంఛనాలు పూర్తి చేసిన తరువాత లోక్‌సభ స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణీస్వీకారం చేశారు. పంజాబ్‌లోని ఖదూర్ సాహిబ్ నియోజకవర్గం నుంచి అమృత్‌పాల్ సింగ్, జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి ఇంజనీర్ రషీద్‌గా ప్రసిద్ధి చెందిన షేక్ అబ్దుల్ రషీద్‌లు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఉగ్రవాదులకు నిధుల కేసులో ఉపా చట్టం కింద అరెస్టయిన రషీద్ తీహార్ జైల్లో ఉండగా, జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టయిన అమృత్‌పాల్ సింగ్ అస్సాంలోని దిబ్రూఘర్ జిల్లాలోని జైల్లో ఉన్నారు. ప్రమాణస్వీకారం కోసం ప్రయాణ సమయాన్ని దృష్టిలో పెట్టుకుని ఢిల్లీలోని ఉన్న రషీద్‌కు రెండు గంటల పెరోల్, అస్సాంలో ఉన్న సింగ్‌కు నాలుగు రోజుల కస్టడీ పెరోల్ మంజూరు చేశారు. జైల్లో ఉన్న కారణంగా జూన్ 24, 25 తేదీల్లో ఇతర విజేత ఎంపీలతో కలిసి వీరు ప్రమాణస్వీకారం చేయలేకపోయారు.

ఎమ్మెల్యే కృష్ణమెహన్‌రెడ్డిని చేర్చుకోవద్దు

- గాంధీభవన్ వద్ద గద్వాల కాంగ్రెస్ కార్యకర్తల ధర్నా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని చేర్చుకోవద్దంటూ ఆ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ మెట్లపై ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించిన ఆయన్ను పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బండ్ల కుటుంబం, బంగ్లా కుటుంబం (డీకే అరుణ)తో సనిహిత్నంగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మను ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. మోహన్‌రావు, ఎస్పీ.ఏ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల దగా

- అప్పజెప్పింది కొండంత.. తిరిగొచ్చింది గోరంత
- బయట మార్కెట్‌లో బియ్యం అమ్మకాలు
- కొంతమంది అధికారులు, రాజకీయ నేతల అండదండలు
- ఆర్ఆర్ యాక్టు వినియోగానికి వెనుకంజ
- కేసులు పెట్టి చర్యలు తీసుకున్నా ఆగని దందా..
- ప్రభుత్వానికి రూ. వేల కోట్ల ఎగనామం
- కస్టమ్ మిల్లింగ్ కథ కంచికి..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రైస్ మిల్లుల వ్యాపారులు రూ.వేల కోట్ల ప్రభుత్వ ధనాన్ని దారి మళ్లించి సర్కారుకు ఎగనామం పెడుతున్నారు. కొంతమంది అధికారులు, రాజకీయ నేతల అండదండలతో వారి అక్రమదందాకు అడ్డు లేకుండా పోయింది. ప్రభుత్వం మిల్లర్లకు ధాన్యం ఇచ్చి వారి నుంచి బియ్యాన్ని స్వీకరించే పని గత కొన్ని ఏండ్లుగా సాగుతోంది. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండగా, ఆ బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటూ, ప్రభుత్వానికి మాత్రం సరఫరా చేయడం లేదు. ఇచ్చిన ధాన్యానికి కొంతమాత్రమే బియ్యాన్ని అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్ తదితర చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నా, పట్టుకోవాల్సిన అధికారులే చేష్టలుడిగి నిర్లక్ష్యం వహిస్తున్నారంటే దందా ఏ స్థాయిలో జరుగుతుందో తెలుస్తోంది. సదరు మిల్లులపై కేసులు పెట్టినా మిల్లర్లు బెయిల్ తెచ్చుకొని యథేచ్ఛగా వ్యాపారం చేసుకోవడం గమనార్హం. అటువంటి మిల్లులపై ఆర్ఆర్ యాక్టు పెట్టడంలో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలొస్తున్నాయి. మిల్లర్లకు రాజకీయ నేతల అండదండలుండటంతో అధికారులపై ఒత్తిళ్లు ఉంటున్నట్టు సమాచారం. దీంతో ధాన్యం కస్టమ్ మిల్లింగ్ కథ కంచికి చేరుతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మిల్లర్ల బాగోతాలపై కొత్తగా వచ్చిన ప్రభుత్వం తీవ్రంగానే దృష్టి సారించింది. గతంలో రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం ఇవ్వకుండా ఎగవేసిన జాబితాలో 1532 మంది మిల్లర్లు ఉన్నారని, వారిలో 116 మందిపై సివిల్ సప్లయిస్ విభాగం రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించిందని సంబంధిత అధికారులు తెలిపారు. 2023 డిసెంబర్ నుంచి 2024 మే నెలాఖరు వరకు 28 వేల మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను ప్రభుత్వం తిరిగి



స్వాధీనం చేసుకుంది. ఇదిపోనూ 2024 యాసంగి సీఎంఆర్ నేటికీ పెండింగ్‌లోనే వుండటం గమనార్హం.

గతంలో ఉన్న ఎమ్మెల్యేల ఒత్తిడితో లొంగిన అధికారులు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2023-24 వానాకాలం సీజన్‌లో మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ ద్వారా లక్షా 15 వేలా 948 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంది. కాగా సుమారు రూ.100 కోట్ల బియ్యాన్ని ఇవ్వలేదు. ఈ బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా మిల్లర్లు మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్టు పెద్దఎత్తున ఆరోపణలున్నాయి. ఆయా సీజన్‌లలో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న మిల్లర్లు బియ్యాన్ని మాత్రం సీఎంఆర్ కింద ఇవ్వడం లేదు. 2017 నుంచి 2022 వరకు సీఎంఆర్ బకాయిలున్నాయి. వరంగల్ జిల్లాలోనే రూ.78 కోట్ల సీఎంఆర్ బకాయిలున్నాయి. జిల్లాలో కోట్లలో బకాయిపడిన 13 మంది మిల్లర్లున్నారు. రూ. కోటిలోపు బకాయిలున్న మిల్లర్లు 21 మంది వున్నారు. వీరిపై రెవెన్యూ రికవరీ యాక్టు (ఆర్ఆర్ యాక్టు) పెట్టి రికవరీ చేయడంలో సివిల్ సప్లయిస్ అధికారులు విఫలమయ్యారు. గత ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు మిల్లర్లకు మద్దతుగా నిలవడంతో అధికారులు చర్యలు తీసుకోలేకపోయారని సమాచారం. డిఫాల్టర్లుగా ప్రకటించిన మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు చేయాలని గత ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకురావడంతో అధికారులు ఏమీ చేయలేకపోయారని తెలిసింది. వరంగల్ జిల్లాలో సీఎంఆర్ బియ్యం ఇవ్వని 29 మిల్లులపై అధికారులు కేసులు పెట్టారు. హన్మకొండ జిల్లాలో 2, మహబూబాబాద్‌లో 4, ములుగులో 2, జనగామలో 1 మిల్లుపై కేసులు నమోదయ్యాయి.

ఆర్ఆర్ యాక్టు అమలులో మీనమేషాలు

మిల్లర్లు ధాన్యాన్ని తీసుకొని మిల్లింగ్ చేసి సీఎంఆర్ కింద ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నా సివిల్ సప్లయ్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వం మిల్లర్లకు వెన్నుదన్నుగా నిలిచింది. ఈ కొత్త ప్రభుత్వంలోనైనా సీఎంఆర్ బియ్యం సరఫరాపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సక్రమంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటేనే దందాకు అడ్డుకట్ట..

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో 2022-23 రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం ఆశించిన స్థాయిలో సేకరించారు. అయితే సీఎంఆర్ ద్వారా రంగారెడ్డికి 70 శాతం, వికారాబాద్‌కు పదిశాతం చొప్పున మాత్రమే ఎఫ్‌సీఐ, సీఎస్సీకి బియ్యాన్ని అప్పగించారు.

ఆదిలాబాద్ జిల్లాలో కేటాయించిన ధాన్యాన్ని మిల్లర్లు మహారాష్ట్రకు అమ్ముకుంటూ కోట్ల రూపాయలు గడించారు. నిజామాబాద్ జిల్లాలో సీఎంఆర్ కుంభకోణం జరిగి 200 కోట్ల రూపాయల బియ్యం లెక్కలు తేలలేదని ఇటీవల వెలుగులోకి వచ్చింది. ధాన్యం తీసుకుని బియ్యం ఇవ్వకుండా ఎగనామం పెట్టినా అలాంటి మిల్లర్లకే మళ్లీ మళ్లీ అప్పగిస్తున్నారంటే.. అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో తెలుసుకోవచ్చు. ఇప్పటికైనా అటువంటి వారిపై చర్యలు తీసుకుని బ్లాక్ లిస్టులో పెట్టాలని పలువురు కోరుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు కరెక్టుగా ఉంటేనే దందా అడ్డుకట్టకు ఆస్కారం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

సీఎంల మీటింగ్‌లో ఆర్టీసీ సమస్యలు చర్చించండి

- సీఎమ్‌ఓలో టీఎమ్‌యూ నేతల వినతిపత్రం సమర్పణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు, ఆస్తులు, అప్పుల పంపకాలపై చర్చించి, తుది నిర్ణయానికి రావాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎమ్‌యూ) ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం వారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించింది. దశాబ్దకాలంగా ఆర్టీసీ విభజన సమస్యలు పరిష్కారం కాలేదని ఆ లేఖలో పేర్కొన్నారు. నిజాం స్టేట్ రోడ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ (ఎన్ఎస్ఆర్‌టీడీ) ద్వారా పొందిన తెలంగాణ ప్రాంత ఆస్తులను కూడా వాటాగా పొందాలని ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం భావిస్తున్నదనీ, దీన్ని తమ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. బస్‌భవన్, ముషీరాబాద్ డిపో, గౌలిగుడ బస్టాండు, తార్నాక ఆస్పత్రి స్థలాలన్నీ తెలంగాణ ఆస్తులేననీ, విభజన చట్టంలోని ఆర్టికల్ 9 ప్రకారం ఎక్కడి ఆస్తులు అక్కడే ప్రాతిపదికన ఏపీఎస్ఆర్టీసీకి వాటా ఇవ్వరాదని పేర్కొన్నారు. ఇక్కడి ఆస్తుల్ని తనఖా పెట్టి ఏపీలో ఆర్టీసీని అభివృద్ధి చేశారని గుర్తుచేశారు.

ప్రజావాణికి 594 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 594 దరఖాస్తులు అందాయని ప్రత్యేక అధికారి దివ్య తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. రెవెన్యూ శాఖకు 141, పౌరసరఫరాల శాఖకు 86, విద్యుత్ శాఖకు 58, హౌసింగ్‌కు 56, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 54, ఇతర శాఖలకు 199 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

హామీలు అమలు చేయకుండా అరెస్టులు చేయడమేంటి?

- మాజీ మంత్రి టి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హామీలు అమలు చేయకుండా నిరుద్యోగులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి టి హరీశ్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అని తెలిపారు. సోకాల్డ్ ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా?అని ప్రశ్నించారు. ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ, నిరుద్యోగుల గొంతులను, హక్కులను అణగదొక్కే కుట్రలకు రేవంత్ సర్కార్ పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదు. "అప్రజాస్వామ్యపాలన." అని విమర్శించారు. ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసే దుస్థితి తీసుకు వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం తిప్పుకుంటే విద్యార్థులకు, నిరుద్యోగులకు తోడు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగుల అరెస్టులను తక్షణం నిలిపివేయాలనీ, నిర్బంధించిన వారిని, అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేజ్రీవాల్ బెయిల్‌పై సిబిఐ స్పందన కోరిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై సిబిఐ స్పందన తెలపాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణ సిబిఐకి నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను జులై 17కి వాయిదా వేశారు. అయితే కేజ్రీవాల్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారని జడ్జి పేర్కొన్నారు. సిఆర్‌పిసి సెక్షన్ 439 ప్రకారం హైకోర్టు, ట్రయల్ కోర్టు రెండింటికీ బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు ఉమ్మడి అధికారాలు ఉన్నాయని కేజ్రీవాల్ తరపు న్యాయవాది ఎ.ఎం. సింఘ్వీ పేర్కొన్నారు. లిక్కర్ పాలసీకి సంబంధించిన ఇడి మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను జూన్ 25న తీహార్‌జైలులో సిబిఐ ప్రశ్నించింది. మరుసటి రోజు సిబిఐ అదుపులోకి తీసుకుంది. ఐదురోజుల కస్టడీ కోరుతూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరించింది. మూడు రోజుల కస్టడీ విధిస్తున్నట్లు ప్రత్యేక జడ్జి అమితాబ్ రావత్ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 29తో కస్టడీ ముగియడంతో ఈ నెల 12 వరకు కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తున్నట్లు ట్రయల్ కోర్టు ఆదేశించింది.

ఏడాదిలో రూ.1.16 లక్షల కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తులు

- కేంద్ర రక్షణ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ : 2023-24 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తిలో రికార్డు స్థాయి వృద్ధి నమోదైందని రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. 2023-24లో ప్రభుత్వ అనుబంధ రక్షణ సంస్థలు (డిపిఎస్‌యుఎస్), పిఎస్‌యుఎస్, ప్రైవేట్ రంగ రక్షణ సంస్థల్లో మొత్తంగా రూ.1,26,887 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తులు నమోదైనట్లు తెలిపింది. గతంతో పోలిస్తే ఇది 16.7 శాతం అధికమని పేర్కొంది. ఇందులో ప్రైవేట్ సెక్టార్‌లో 20.8 శాతం ఉత్పత్తి జరిగినట్లు తెలిపింది. రక్షణ ఉత్పత్తి వృద్ధికి ఎగుమతులు కూడా దోహదపడ్డాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.21,083 కోట్లకు చేరుకున్నాయని తెలిపింది. గతేడాది పోలిస్తే 32.5 శాతం వృద్ధి నమోదయిందని తెలిపింది.

విషవాయువు పీల్చి 9 మంది మృతి




రాయ్‌పూర్ : బావిలో ఉన్న విషవాయువు పీల్చి 9మంది మృతి చెందిన సంఘటన ఛత్తీస్‌గఢ్‌లోని జాంజ్‌గిర్-చంపా జిల్లాలో శుక్రవారం జరిగింది. బిర్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని కికిర్దా గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగిన ఈ సంఘటనలో మృతులను రామచంద్ర జైస్వాల్, రమేష్ పటేల్, రాజేంద్ర పటేల్, జితేంద్ర పటేల్, టికేశ్వర్ చంద్రగా గుర్తించినట్లు బిలాస్‌పూర్ రేంజ్ ఐజిపి సంజీవ్ శుక్లా తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ముందుగా బావిలో పడిన ఒక దుంగను బయటకు తీయడానికి జైస్వాల్ బావిలోకి దిగి స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అతని కుటుంబ సభ్యులు సహాయం కోసం కేకలు వేయడంతో రమేష్ పటేల్, రాజేంద్ర పటేల్, జితేంద్ర పటేల్ బావిలోకి దిగి వారు కూడా స్పృహ తప్పి పడిపోయారు. ఈ తరువాత టికేశ్వర్ చంద్ర బావిలోకి దిగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాలను ఎస్‌డిఆర్ఎఫ్ బృందం బయటకు తీసినట్లు శుక్లా తెలిపారు.

భౌ... భౌ...

వీధుల్లో గుంపులుగా సంచారం

- పిల్లల్ని, పెద్దల్ని కరుస్తున్న వైనం
- చివరికి జంతువులను సైతం..
  బండిపై వెళ్తున్నా ఎగబడి వెంటాడుతున్న శునకాలు
- అందుబాటులో యాంటీ రాబీస్ ఇంజక్షన్స్ డీఎంహెచ్ఓ





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కుక్కలు భయపెడుతున్నాయి. వీధుల్లో గుంపులు గుంపులుగా సంచారం చేస్తూ జనాలను హడలెత్తిస్తున్నాయి. చిన్నా పెద్దా అందరినీ కరుస్తుండడంతో వారు గాయాల పాలవుతున్నారు. చివరికి జంతువులనూ సైతం వదలడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. కుక్కల నివారణ గురించి అధికార యంత్రాంగం అంతగా పట్టించుకోవడంలేదు. కుక్కల స్వైర విహారంపై హైకోర్టు కూడా సీరియస్ అయింది. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గతంలోనే ఆదేశించింది. ఆ సమయంలో కొన్ని చోట్ల మున్సిపల్ యంత్రాంగం కొన్ని కుక్కలను పట్టుకొని ఊరిచివరన విడిచిపెట్టేశారు. అయినా మార్పు రావడం లేదు. అయితే కుక్కకాటుకు సంబంధించిన యాంటీ రాబీస్ ఇంజక్షన్స్ అందుబాటులో ఉన్నాయని డీఎంహెచ్ఓ పేర్కొంటున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో కుక్క కాటు

పగలే కాదు రాత్రి పూట సైతం కుక్కలు దాడి చేస్తున్నాయి. వీధుల్లో నడిచే వాళ్లపైకి ఎగబడి ముకుమ్మడిగా కాటు వేస్తున్నాయి. మరో పక్క రాత్రి పూట నిద్రిస్తున్న వాళ్లను సైతం వదలకుండా దాడి చేసి కరుస్తున్నాయి. ఉద్యోగాలు, వృత్తులు, ఊరి ప్రయాణాలకు పోయి చీకట్లో ఇంటికి వచ్చే వాళ్లను కాపుకాచి దాడి చేస్తున్నాయి. ఇటీవల మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని నాగసాన్‌పల్లి గ్రామానికి చెందిన చెర్ల శంకరయ్య వేసవికాలం ఉక్కపోత కారణంగా తన ఇంటి వాకిట్లో నిద్రపోయాడు. రాత్రి 11 గంటల సమయంలో ఊర కుక్క అతనిపై దాడి చేసి కరిచింది. ముక్కు భాగం ఎముకతో పాటు కంటిరెప్పల మాంసం ఊడిపోయింది. దాంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స, సర్జరీ కోసం రూ.2 లక్షలు ఖర్చవుతాయని వైద్యులు చెప్పడంతో బాధితుడి కుటుంబానికి ఏడుపే మిగిలింది. ఇదే గ్రామంలో ఐదేండ్ల కుమ్మరి అర్జున్ అనే చిన్నారిపై ఊర కుక్కలు దాడి చేసి గాయపరచడంతో కాలు, ముఖంపై తీవ్రంగా గాయాలయ్యాయి. నర్సాపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కుక్కల దాడికి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒక్క రోజులోనే సుమారు 18 మందిని కరిచాయి. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోనూ వీధి కుక్కలు విరుచుకుపడుతున్నాయి. ముఖ్యంగా పట్టణాల్లో చెత్త వేసే ప్రాంతాలు, చికెన్, మటన్, హోటల్స్ వ్యర్థ పదార్థాలు పడేసే ప్రాంతాల్లో కుక్కలు గుంపులుగా ఉంటున్నాయి. మున్సిపాలిటీల్లో కుక్కల్ని పట్టి ఇతర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్లు చూస్తాం చేస్తాం అంటూ దాటవేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

కుక్కల దాడిలో చిన్నారుల మృతి

జూన్ 28వ తేదీన ఒకే రోజు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేశాయి. కుక్కల దాడిలో ఒక బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో పసికందు తీవ్ర గాయాలపాలైంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌లో విశాల్ అనే ఎనిమిదేండ్ల బాలునిపై కుక్కలు దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు.

గొర్రెమేకలపైనా దాడి..

ఈ నెల 2న సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గుర్రాల యాదయ్యకు చెందిన మేకలు, గొర్రెలపై కుక్కలు దాడి చేయగా.. 15 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరికొన్ని తీవ్ర గాయాలపాలయ్యాయి. ఇటీవల సంగారెడ్డి, మెదక్ జిల్లాలో కూడా గొర్రెమేకలపై కుక్కలు దాడి చేయడంతో పది గొర్రెల వరకు చనిపోయాయి.

కుక్కల్ని చంపొద్దంటూ సీపీకి ఫిర్యాదు

ఇటీవల వీధి కుక్కలు మనుషులు, మేకలు, కోళ్లపై దాడి చేసి కరుస్తున్నాయి. సమస్య తీవ్రమవ్వడంతో కుక్కల్ని నివారించాలని ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధుల్ని కోరారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రాంతంలో కుక్క కాటుకు గురై చాలా మంది ఇబ్బంది పడటంతో అక్కడ 70 వరకు కుక్కల్ని చంపేసినట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. దాంతో వీధి జంతువుల సంరక్షణ సంస్థ హైదరాబాద్‌కు చెందిన ఏదులాపురం గౌతం అనే వ్యక్తి సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధకు బుధవారం ఫిర్యాదు చేశారు.

సామాన్యులపై భారం లేకుండా భూముల ధరల సవరణ

- స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ప్రక్షాళన
- పారదర్శకంగా ఉద్యోగుల బదిలీలు
- ఆధునిక వసతులతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం : సమీక్షా సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. బహిరంగ మార్కెట్ విలువలకు, మార్కెట్ ధరలకు భారీగా వ్యత్యాసం ఉన్న నేపథ్యంలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. వ్యత్యాసం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, లోతైన అధ్యయనం చేసి, హేతుబద్ధంగా ధరల నిర్ణయం చేయాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కంటే, ప్రభుత్వ ధర అధికంగా ఉందనీ, అలాంటి ప్రాంతాల్లో తగ్గించాలని సూచించారు. మరోవైపు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలనీ, దానికోసం కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా, రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తామని తెలిపారు. దానికోసం అవసరమైన భూములను గుర్తించాలని చెప్పారు. రిజిస్ట్రేషన్లకు టైమ్ స్లాట్ అంశాన్ని పరిశీలించాలనీ, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ప్రత్యామ్నాయం సూచించాలని అన్నారు. పనితీరు ఆధారంగా పారదర్శకంగా ఉద్యోగుల బదిలీలను చేపడుతామన్నారు.

మోడీ ప్రభుత్వం ఆగస్టులో కూలిపోవచ్చు : లాలూ



పాట్నా : బీహార్‌లోని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) పార్టీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ మోడీ ప్రభుత్వం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఆగస్టులో ప్రభుత్వం కూలిపోయే అవకాశం ఉందని ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం ఆర్‌జెడి పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లాలూ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. 'నరేంద్ర మోడీ ప్రభుత్వం చాలా బలహీనంగా ఉంది. ఆ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు. వచ్చే ఆగస్టు నెలలో ప్రభుత్వం కూలిపోయే అవకాశం ఉంది. ఎన్నికలు ఎప్పుడైనా జరగవచ్చు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బిజినెస్

ఈవీ బస్సుల డెలివరీలో మేఘా సంస్థ విఫలం..!

ఒప్పందంలో 10 శాతమే అందజేత

- గడువు ముగిసి ఏడాదైనా.. బీఎంసీకి వాహనాలు అందించని ఇవీట్రాన్స్



ముంబయి : మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్)కు చెందిన అనుబంధ సంస్థ ఇవీట్రాన్స్ ప్రయివేటు లిమిటెడ్ గడువు సమయంలో విద్యుత్ బస్సుల డెలివరీలో విఫలం అయ్యింది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)కు చెందిన స్వయంప్రతి సంస్థ బృహన్ ముంబయి ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ (బీఈఎస్‌టీ)కి ఒప్పందం ప్రకారం 2100 విద్యుత్ బస్సులను అందించాల్సి ఉండగా.. కేవలం 185 యూనిట్లను మాత్రమే డెలివరీ చేసింది.

సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా పొందిన వివరాలతో ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనం వెలువరించింది. విద్యుత్ బస్సుల కోసం బీఎంసీ రూ.493 కోట్లను బెస్ట్‌కు బదిలీ చేసింది. ఇందులో రూ.205.8 కోట్లను ఇవీట్రాన్స్‌కు అడ్వాన్స్‌గా చెల్లింపులు చేసింది. మే 2022లో ఇవీట్రాన్స్ వర్క్ ఆర్డర్‌ను సాధించింది. 2023 ఆగస్టు కల్లా 2100 బస్సులను అందజేయాల్సి ఉండగా.. ఏడాది గడిచిన ఇప్పటికీ 10శాతం లోపే డెలివరీ చేయడం గమనార్హం. బీఎంసీ, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, బీఈఎస్‌టీ అందించిన సమాచారం ప్రకారం.. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు కోసం బీఈఎస్‌టీకు బీఎంసీ రూ.493 కోట్లను బదిలీ చేసింది. ఇందులో ఎవీట్రాన్స్‌కు రూ. 205.8 కోట్లు అడ్వాన్స్ కింద చెల్లించింది.

బస్సుల డెలివరీ జాప్యం గురించి బిఇఎస్‌టి జనరల్ మేనేజర్ అనిల్ డిగ్గికర్ మాట్లాడుతూ.. "బస్సులకు సంబంధించిన విడిభాగాల సరఫరాలో కొన్ని సమస్యలు నెలకొన్నాయని సరఫరాదారు పేర్కొన్నారు. తద్వారా వాటి సరఫరాలో జాప్యం జరిగింది. ఈ విషయమై మేము గతేడాది ఇవిట్రాన్స్‌కు నోటీసు పంపాము. ఆ తర్వాత కూడా నోటీసులను అందించాము." అని అన్నారు.

"బ్యాటరీ తయారీకి అవసరమైన భాగాలను కొనుగోలు చేయడం ప్రధాన సమస్య. మా ఈవీ బస్సులలో బ్యాటరీని ఛాసిస్‌లో ఉంచారు. దీంతో తయారీ వ్యయంలో 60 శాతం దానికే వెళ్తోంది. ఇండో-చైనా ఉద్రిక్తతల కారణంగా మేము చైనా నుంచి అవసరమైన ముడిసరుకును పొందలేక పోయాము. ఇది ఉత్పత్తిలో జాప్యానికి కారణమయ్యింది." అని ఇవీట్రాన్స్ ప్రతినిధి పేర్కొన్నారు.

ఎలక్టోరల్ బాండ్‌ల కొనుగోలుదారుల్లో మేఘా ఇంజనీరింగ్ రెండవ స్థానంలో ఉంది. రూ.966 కోట్ల బాండ్లు కొనుగోలు చేయగా.. అందులో రూ.584 కోట్లు బిజెపికి కేటాయించిన విషయం తెలిసిందే. ఆర్‌టీఐ ప్రకారం.. 2022లో 20 బస్సులు, 2023లో 72 యూనిట్లు, ఈ ఏడాదిలో ఇప్పటివరకు 93బస్సుల చొప్పున డెలివరీ అయ్యాయి. "బస్సులు దశలవారీగా వస్తున్నందున చెల్లింపులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇవీట్రాన్స్ ఏవైనా తీవ్ర నిబంధనలను ఉల్లంఘిస్తే.. ఆ సంస్థ తమ వద్ద డిపాజిట్ చేసిన బ్యాంక్ గ్యారంటీ ఉంది. ఒప్పందంలో ఆలస్యమైన డెలివరీకి జరిమానా విధించే నిబంధన ఉంది. అయితే.. 2,100 బస్సులు మొత్తం మాకు అందిన తర్వాత మాత్రమే ఇది విధించబడుతుంది."అని బీఈఎస్‌టీ అధికారి ఒక్కరు తెలిపారు.

స్టీల్ డిమాండ్‌లో 7.3 శాతం వృద్ధి

- 2033-34 నాటికి 275 మిలియన్ టన్నులు
- ఐఎస్ఎ స్టీల్ ఇన్‌ఫ్రాబిల్డ్ సమ్మిట్ ప్రారంభం



హైదరాబాద్ : వచ్చే దశాబ్దకాలంలో స్టీల్ డిమాండ్ ప్రతీ ఏడాది సగటున 5-7.3 శాతం పెరగొచ్చని అంచనా. శుక్రవారం హైదరాబాద్‌లో ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్ ఇన్‌ఫ్రాబిల్డ్ రెండో ఎడిషన్ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డెలాయిట్ ఓ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టింది. 2033-34 నాటికి దేశంలో 221-275 మిలియన్ టన్నుల స్టీల్ అవసరం అవుతుందని అంచనా. 2022-23లో ఉక్కు వినియోగంలో 41 శాతం వాటాతో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్నాటక, తమిళనాడు టాప్‌లో ఉన్నాయి. 2013-14 నుంచి 2023-24 కాలంలో ప్రతీ ఏడాది స్టీల్ వినియోగంలో 5.67 శాతం చొప్పున పెరుగుదల చోటు చేసుకుంది. 2022-23లో తెలంగాణలో స్టీల్ వినియోగం ఏకంగా 15.75 శాతం పెరిగి 5,475 మిలియన్ టన్నులుగా చోటు చేసుకుందని ఈ రిపోర్ట్ వెల్లడించింది.

సెయిల్ రూ.6500 కోట్ల పెట్టుబడులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రభుత్వ రంగంలోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) సిఎండి అమరెండు ప్రకాష్ తెలిపారు. 2030 నాటికి విస్తరణ కోసం రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నామన్నారు. ఈ సదస్సుకు ఉక్కు మంత్రిత్వ శాఖ, వరల్డ్ స్టీల్ అసోసియేషన్ మద్దతు అందిస్తున్నాయి. కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా, ఐఎస్ఏ ప్రెసిడెంట్ నవీన్ జిందాల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ సీఈఓ జయంత్ ఆచార్య సహా వివిధ ఇన్‌ఫ్రా కంపెనీల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

వేడుకగా బిబిజి అవార్డుల ప్రధానోత్సవం

హైదరాబాద్ : మహిళా అభ్యున్నతితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని మిస్ ఇండియా మానస వారణాసి తెలిపారు. బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ ఆధ్వర్యంలో 'జయహో వనిత' పేరుతో బిబిజి 449వ టాలెంట్ ఫ్యాక్టరీ అవార్డుల ప్రదానోత్సవం నార్సింగిలో వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. మానస వారణాసి చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ఈ ఈవెంట్‌లో లక్కీ డ్రా ఏర్పాటు చేశారు. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

టాప్ నాణ్యత డెనిమ్ ఫాబ్రిక్స్ సరఫరా

- విశాల్ ఫ్యాబ్రిక్స్ వెల్లడి

న్యూఢిల్లీ : తమ సంస్థ అత్యున్నత నాణ్యత కలిగిన డెనిమ్ ఫ్యాబ్రిక్స్‌ను సరఫరా చేస్తోందని విశాల్ ఫ్యాబ్రిక్స్ (చిరిపాల్ టెక్స్‌టైల్ మిల్స్) తెలిపింది. ఈ రంగంలో తాము విప్లవానికి నాయకత్వం వహిస్తున్నామని పేర్కొంది. అన్ని వయసుల వారికి ప్రీమియం స్ట్రెచ్ డెనిమ్ ఫాబ్రిక్‌ను అందిస్తుందని తెలిపింది. 2024 మార్చి 30 నాటికి చిరిపాల్ టెక్స్‌టైల్ మిల్స్‌లో మొత్తం రూ.158.02 కోట్లతో 37.72 శాతం వాటాను కొనుగోలు చేయడంతో తమకు అనుబంధ సంస్థగా మారిందని విశాల్ ఫ్యాబ్రిక్స్ పేర్కొంది.

బజాజ్ నుంచి సీఎన్‌జీ బైకు విడుదల



న్యూఢిల్లీ: ప్రముఖ ఆటో దిగ్గజం బజాజ్ ఆటో ప్రపంచంలోనే తొలి సీఎన్‌జీ బైకును ఆవిష్కరించింది. శుక్రవారం దీన్ని కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ విడుదల చేశారు. ఫ్రీడమ్ 125 పేరుతో అందుబాటులోకి తెచ్చింది. సీఎన్‌జీతో పాటు పెట్రోల్‌తో కూడా నడిచే విధంగా ట్విన్ ట్యాంక్‌ను డిజైన్ చేసింది. 125సీసీ ఇంజిన్‌తో లభిస్తుంది. ఫ్రీడమ్ డిస్క్ ఎల్ఈడీ, ఫ్రీడమ్ డ్రమ్ ఎల్ఈడీ, ఫ్రీడమ్ డ్రమ్ వేరియంట్లలో లభించనున్న వీటి ధరలను వరుసగా రూ.1.10 లక్షలుగా, రూ.1.05 లక్షలు, రూ.95,000గా నిర్ణయించినట్లు ఆ కంపెనీ తెలిపింది. సాధారణ పెట్రోల్ బైక్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో ఈ బైక్ నడుస్తుందని ఆ కంపెనీ తెలిపింది. మహారాష్ట్ర, గుజరాత్‌లో మాత్రమే ప్రస్తుతం లభిస్తుందని.. తెలుగు రాష్ట్రాల్లో ఎప్పుడు అందుబాటులోకి తెచ్చేది స్పష్టం చేయలేదు.

ఇక ఓఆర్ఆర్ వెలుపల ఫార్మా క్లస్టర్లు

- ఔషధ ఎగుమతులకు హైదరాబాద్ కేంద్రం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్ : ఫార్మా రంగానికి సంబంధించిన క్లస్టర్లను ఇకపై ఒఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఔషధాల ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. రోగ్య సంరక్షణకు ఫార్మా పరిశ్రమ వెన్నుముక లాంటిదన్నారు. రోగుల భద్రత, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో ఫార్మ రంగానిది కీలకపాత్ర అన్నారు. అత్యధిక నాణ్యతతో జనరిక్ మెడిసిన్ ఉత్పత్తి చేసి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తూ తెలంగాణ గుర్తింపు సాధించిందన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఒఆర్ఆర్ నిర్మించడంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటి పరిశ్రమలు వచ్చాయని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు.